Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kakinada, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 10+4 వెల: 6.50

Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

ANDHRA PRADESH
India's Sunrise State

30th CII PARTNERSHIP SUMMIT 2025
TECHNOLOGY, TRUST AND TRADE: NAVIGATING THE NEW GEOECONOMIC ORDER
14th–15th Nov, 2025 | Visakhapatnam




Issued by : Director, Information & Public Relations Dept., Andhra Pradesh.


## Companies driven by speed *Choose AP.*

ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES

Summit of Ideas, Impact, and International Partnerships.

India's biggest global business summit is back!
And it is bolder than ever.

Scan for More Details



For Registration, Visit www.partnershipsummit.com | For Queries, Contact partnership.summit@cii.in




గురువారం విశాఖలో సిఐఐ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు చేసిన దృశ్యం

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే

>> సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపద్యంలో భాగంగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

**ముందే ప్రకటించిన మంత్రి లోకేష్**

మంత్రి లోకేష్ బుదవారం ఎక్స్‌లో ప్రకటించినట్లుగానే ఇంధన రంగంలో గత ప్రభుత్వ హాయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూపవర్ సంస్థ తిరిగి కూటమీ ప్రభుత్వ హాయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయులు కుదుర్యుకుంది. గతంలోనే రూ.22వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూపవర్ మొత్తంగా రూ.82000కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6గిగావాట్ల ఇంగాట్-వేషర్ ప్లాంట్, 2గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300కెటిపిఎస్ గ్రీన్ అమ్మోనియా సామర్ద్యం, 5గిగావాట్ల విండ్ సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఒయుల ద్వారా 10వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి. రెన్యూపవర్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజక్టుల్లో ఒకటైన 2.8గిగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో 1.8గిగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్ ఉంది. అలాగే 2గిగావాట్ల బ్యాటర్ ఎనర్జీ స్టోరేజి సిస్టమ్ ఏర్పాటు చేస్తుంది.

# మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

>> ఆవరణలోనే లభించింది. వీటిలో ఎకోస్పోర్ట్ వాహనం డిఎల్10 సికె 0458 రిజిస్ట్రేషన్‌తో ఉంది. హార్యానాలోనే ఈ కారుకూడా లభించింది. వీటిని పేలుడు సామగ్రి రవాణాకోసం వినియోగించారని అంచనా. ఇప్పటికే డిజైర్‌ను రికవరీచేసారు. అలాగే కారులో ఉన్న అస్సాల్ట్ రైఫిల్; పేలుడు సామగ్రినికూడా స్వాధీనంచేసుకున్నారు. ఈ పేలుడులో ఇప్పటివరకూ 13 మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఐ20ని ఉపయోగించి కారును పేల్చేసారు. ఆత్మాహుతిబాంబు ఉమర్ మహ్మద్ ఘాతుకమేనని ఆతడి డిఎన్ఎ శాంపిల్స్ సరిపోయినట్లు పోలీసులుతెలిపారు. బదార్‌పూర్ సరిహద్దునుంచి ఐ20 ఢిల్లీలోకి ప్రవేశించి కొన్ని గంటలపాటు చక్కర్లు కొట్టింది. లాల్‌ఖిలా పార్కింగ్‌ప్రాంతంలో పేల్చాలని నిర్ణయించారు. అయితే ముందు దీపావళి రోజు అనుకున్నారు. కానీ శెలవు కావడంతో వాయిదావేసారు. మొత్తంగా మూడు వేల కిలోల పేలుడు సామగ్రితో వీరంతా కార్లను సిద్ధంచేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. వీటన్నింటినీ అల్‌ఫలా ఆసుపత్రిలోను, జమ్ము కాశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలోను భద్రపరిచినట్లు నిందితులు అంగీకరించారు. ఈ ఉగ్రసెల్ మొత్తం పాకిస్తాన్‌కేంద్రంగా ఉన్న జైషే మహ్మద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. మరో సంచలన విషయం ఏంటంటే ఈసారి ఉన్నత విద్యావంతులు ఉగ్రవాదులుగా మారారు. వీరంతా వృత్తినిపుణులు, వైద్యులుకావడం గమనార్హం. జమ్ముకాశ్మీర్‌లోని నౌగామ్‌లో జైష్ సంస్థను ప్రశంసిస్తూ పోస్టర్లు కూడా అతికించిన వాటితో వీరి ప్రమేయం ఉంది.

# సమ్మిట్‌కు అంతా రెడీ

>> రెండు రోజుల సిఐఐ సమ్మిట్లో భాగంగా 14వ తేది శుక్రవారం ఉ.8.30 గం.ల నుండి ఉ.10.30 గం.ల వరకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమంలో భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొనుండగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొనున్నారు. అదే విధంగా కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకోపాన్యాసం చేయనున్నారు. ఇంకా ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టిజి భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జి, పలువురు పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొనున్నారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.45 గం.ల వరకు ఓపెనింగ్ ప్లీనరీ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ అతిథులుగా కేంద్ర మంత్రి పియుష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే పలువురు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు. అదే సమయంలో వివిధ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. సా.8 గం.ల వరకు జరగనున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా 15వతేది ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం వరకూ వివిధ ప్లీనరీ హాల్లో పలు ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 5 గం.ల నుండి 5.45.గంల వరకు ఈ రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుక ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ అతిథులుగా పాల్గొనున్నారు. అదే విధంగా సిఐఐ ఉపాధ్యక్షులు సుచిత్రా కె.యల్ల, సిఐఐ ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఛైర్మన్ ఆర్.దినేష్ తదితరులు పాల్గొనున్నారు. అనంతరం సా.5.45 గం.లకు ఈరెండు రోజుల సదస్సు ముగియనుంది.

**పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు విస్తృత ఏర్పాట్లు**

కాగా రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో సభావేదికతో పాటు ముఖ్య అతిథులు, ఇతర అతిథులు, మీడియా తదితరులు కూర్చుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే మిగతా ప్లినరీ హాల్స్ వద్ద కూడా తగిన ఏర్పాట్లు చేశారు. అదే విధంగా సభావేదికకు వెలుపల ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో వివిధ వాహనాల పార్కింగ్ కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటి చెప్పే ప్రక్రియలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ సహా ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లోని ప్రధాన కూడళ్లు, విమానాశ్రయాల్లో పలు హోర్డింగులు, డిజిటల్ డిస్‌ప్లే చేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలోని ఇతర ముఖ్య నగరాలు, పట్టణాల్లో కూడా పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నగరమంతా సిఐఐ సదస్సుకు సంబంధించి పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునే రీతిలో ఎపి బ్రాండింగ్ జరిగింది. అంతేగాక వివిధ ప్రసార మాధ్యమాలు ద్వారా సిఐఐ సమ్మిట్ పై విస్తృతమైన ప్రచారం చేయడం జరిగింది. సిఐఐ సమ్మిట్లో పెద్ద ఎత్తున అవగాహనా ఒప్పందాలు (ఎంఓయు).. విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమ్మిట్లో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. ఇప్పటికే 13వ తేదీన పరిశ్రమల శాఖ 9 ఎంఓయులు, ఐఅండ్ఐ 3, ఆహారశుద్ధి శాఖ 4, ఇంధన శాఖ 6, సిఆర్డిఎ 8 ఎంఒయులు కుదుర్చుకోవడం జరిగింది.

# రైతును హతమార్చిన ఒంటరి ఏనుగు

**కుప్పం, నవంబరు13 ప్రభాతవార్త :** పంట పొలాల వద్ద నిద్రిస్తున్న ఓ రైతును ఒంటరి ఏనుగు హతమార్చిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలం కూర్మానిపల్లి పంచాయతీ మల్లకుంట ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా..గ్రామానికి చెందిన కిట్టప్ప బుధవారం రాత్రి గ్రామ సమీప ంలో ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి అక్కడే నిద్రించాడు. అయితే తమిళనాడు నుంచి వచ్చిన ఓ ఒంటరి ఏనుగు పొలాల వద్ద నిద్రిస్తున్న కిట్టప్పపై ఒక్కసారిగా దాడి చేయడంతో కిట్టప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఒ శ్రీనివాసులు, పలమనేరు సబ్ డిఎఫ్ఒ వేణుగోపాల్, కుప్పం ఎఫ్ఆర్వో జయశంకర్ అందజేశారు. మరోమారు ఇంకో ఐదు లక్షల సాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల పేర్కొన్నారు. కాగా ఒంటరి ఏనుగు సరిహద్దు అటవీ ప్రాంతంలో తిష్ట వేసినట్లు గుర్తించామని ఎఫ్ఆర్వో జయశ ంకర్ తెలిపారు. ట్రాకర్లతో ఏనుగు జాడ కనుగొంటున్నామని శుక్రవారం డ్రోన్ సాయంతో అటవీ ప్రాంతాన్ని పరిశీలించి ఏనుగును తమిళనాడు అటవీ ప్రాంతంలో తరిమేలా చర్యలు చేపడతామని చెప్పారు.



గురువారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ఈస్టన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

# ఉత్తమ టూరిజం కేంద్రంగా విశాఖ అభివృద్ధి

## నౌకాదళం వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లాతో సిఎం చంద్రబాబు

**విశాఖ, నవంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈస్ట్రన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రికి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సిఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీడ్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని.. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని.. ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సిఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సిఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికాదళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# కన్ను పడితే ఖబడ్దార్

>> ఆక్రమణ విషయాన్ని వెల్లడిస్తామన్నారు. ఈనెల 9న ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా మంగళంపేట అటవీ ఆక్రమణలను పవన్ పరిశీలించారు. ఈ క్రమంలో అటవీ భూములు, ఆస్తుల పరిరక్షణ అంశంపై ఆ శాఖ ఉన్నతాధి కారులతో తాజాగా సమీక్షి ంచారు. అటవీ భూముల్లో భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించిన వాళ్ల ఎంతటి వారినైనా ఉపేక్షించ కుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. అటవీ భూములను రక్షించి రాబోయే తరాలకు అందజేసేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో పని చేయాలని సూచిం చారు. ఎవరికీ భయపడాల్సిన పని లేదని మనో ధైర్యంతో ముందుకు వెళ్దామని భరోసా ఇచ్చారు. మంగళంపేట అటవీ భూముల అంశాన్ని అధికారులకు పవన్ వివరించారు. అటవీ చట్టం ప్రకారం ప్రిలిమి నరీ అఫెన్స్ రిపోర్ట్ పీఓఆర్, ఛార్జ్ షీట్ దాఖలు చేశామని తెలిపారు.

# గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

>> ప్రతినిధులు తొలిసారి విశాఖకు వచ్చాక వారితో వరుస చర్చలు జరిపి 13నెలల్లో రాష్ట్రానికి రప్పించాం, ఈనెలాఖరుకు గూగుల్ ఎఐ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను కేవలం జూమ్‌కాల్‌తో రాష్ట్రానికి రప్పించాం. వారితో చర్చలు జరిపినపుడు 3 సమస్యలు చెప్పారు, ఎన్ ఎండిసి నుంచి స్లరీ పైప్ లైన్ కోరగా, ముఖ్యమంత్రి గారు వెంటనే ప్రధానితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాం. విశాఖకు మరికొన్ని ఐటి జెయింట్స్ రాబోతున్నాయి. టిసిఎస్, కాగ్నిజెంట్ త్వరలో విశాఖకు వస్తున్నాయి. మరికొందరు ఐటి జెయింట్స్ రాష్ట్రానికి రాబోతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడిఉన్నాం. క్లస్టరైజేషన్ ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. కర్నూలు, అనంతపురంలో రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సిబిజి, కృష్ణా, గుంటూరులో రాజధానిని అభివృద్ధి చేస్తున్నాం. ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ త్వరలో అమరావతికి రాబోతోంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాంధ్ర ఫార్మా హబ్, కెమికల్ హబ్, డేటా సిటీ, స్టీల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 20 క్లస్టర్ల ద్వారా వర్టికల్, హారిజంటల్ విధానంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. మా మనసులో ఎల్లప్పుడూ విశాఖకు స్థానం. విశాఖపట్నం మా మనసుకు దగ్గరగానే ఉంటుంది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా మాకు ఎదురుగాలి వీచినా విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. గతఎన్నికల్లో నాకు 91వేలమెజారిటీ వచ్చినా సంతృప్తి లేదు. పల్లా శ్రీనివాసరావు మొదటిస్థానం, గంటా శ్రీనివాస రావు రెండోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలో విశాఖ ఎంపి భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారు. విశాపట్నం భవిష్యత్తు నగరంగా అభివృద్ధి చెందబోతోంది. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుత ఎమ్మెల్యేలలో 50శాతం మంది తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలో 75శాతం మంత్రులు కొత్తవారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చేయాలనే లక్ష్యంతో మేమంతా పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1 స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, 2. నిరూపితమైన నాయకత్వం, చంద్రబాబుగారు గతంలో సైబరాబాద్ నిర్మించారు. ఇప్పుడు సైబరాబాద్ కంటే బెటర్ సిటీని నిర్మించబోతున్నారు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఎపిలోఉంది. నరేంద్రమోడీ ఆలోచనలకు అనుగుణంగా సంస్కరణల అమలులో ఎపి ముందువరసలోఉంది. 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి మోడీజీతో అభినందనలు పొందాం. నేడు నమోఅంటే నరేంద్రమోడీ కాదు... నాయుడు, మోడీ. భారత్‌కు ఇప్పుడు అత్యుత్తమనాయకత్వంఉంది. ఇండియా ప్రపంచంలో నెం.1 ఎకానమీగా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం**

విశాఖపట్నంలో ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. ఐటి పరిశ్రమలో ఎన్నో మార్పులు వచ్చాయి. రాబోయే మూడేళ్లలో ఐటి సెక్టార్‌లో 5లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు పైప్ లైన్‌లో ఉన్నాయి. 2026 జూన్ నాటకి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయి... అంతర్జాతీయ కనెక్టివిటీతో ప్రారంభం కాబోతోంది. ఉత్తరాంధ్ర పెట్టుబడులకు గేట్ వేగా మారబోతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. ఇది గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడుల కంటే అధికం. ఎపికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే మాలక్ష్యం. ఈరోజు మన ప్రభుత్వ ప్రయాణంలో ఐటి, ఎలక్ట్రా నిక్స్, కమ్యూనికేషన్స్ మంత్రిగా అత్యంత మధురమైన క్షణాలు ఆస్వాదిస్తున్నాను. విశాఖపట్నంలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో గర్వంగా, సంతృప్తిగా ఉంది ఇవి ఆంధ్రప్రదేశ్ డిజిటల్, ఆర్థిక మార్పును సూచిస్తున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్, కే రహేజా కార్ప్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ (కపిల్ గ్రూప్) సంస్థల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మీద ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ కలిపి రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నాయి. వీటిద్వారా విశాఖపట్నంలో 30వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను లభిస్తాయి. ఈ సంస్థల ద్వారా మన యువతకు కొత్త అవకాశాలను కల్పించడమేగాక, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ అభివృద్ధిలో వేగం పుంజుకుంటుంది. 20లక్షల ఉద్యోగాలు కేవలం సంఖ్య కాదుమన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఇది కేవలం సంఖ్య కాదు, మనం పూర్తిగా అంకితభావంతో, వేగంగా కొనసాగిస్తున్న లక్ష్యం. అందుకే నేను పరిశ్రమదారులకు ఒక మాట చెప్పాను. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న తర్వాత, అది మీ ప్రాజెక్ట్ కాదు, మన ప్రాజెక్ట్ అని. ప్రపంచ ప్రఖ్యాత ఐటి, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్ పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ను అత్యంత అనువైన ప్రాంతంగా తయారు చేయడానికి మేము అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఈరోజు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మార్చింది మన భాగస్వామ్య సంస్థల తత్వం. మేం భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాంప్రస్తుతం మనది సరికొత్త ఆంధ్రప్రదేశ్ - చురుకైన, అద్భుతమైన, వేగంగా ముందుకెళ్తున్న రాష్ట్రం. విశాఖపట్నాన్ని ఎఐ క్యాపిటల్, డేటా సెంటర్ క్యాపిటల్, ఐటి హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మేము కేవలం టెక్నాలజీ పార్కులు, ఆఫీస్ స్పేస్ నిర్మించడమే కాదు, భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, క్రమశిక్షణ, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపై ఆయనకున్న పట్టు మనందరికి ప్రేరణగా నిలుస్తున్నాయి. రేపు, ఎల్లుండి విశాఖపట్నంలో 30వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు పాల్గొనే అంతర్జాతీయ వేదిక. మాపై నమ్మకంతో వచ్చిన ప్రతి కంపెనీకి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసంతో ఈ చారిత్రాత్మక మార్పులో భాగస్వాములు అవుతున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. మనం కలిసికట్టుగా అవకాశాలు, ఆవిష్కరణలు, లక్షలాది యువతకి నమ్మకాన్ని కల్పిస్తున్నాం. ఇది ఇంతటితో ఆగకుండా దినదిన ప్రవర్ధమానమై మరింత ముందుకు సాగాలి. మనందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వేగవంతమైన, విజ్ఞానవంతమైన, బలమైన శక్తిగా తయారు చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఐఐ ఎపి ఛైర్మన్ మురళీకృష్ణ, ఎపి ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు శ్రీధర్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమిటీయే కీలకం

>> గిన ప్రశ్నలకు మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి విచారణలో తెలిపినట్లు తెలుస్తోంది. తన పాలనలో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని మరింతగా చాటిచెప్పడానికి అన్ని నిర్ణయాలు బాధ్యతాయుతంగా తీసుకున్నామని, అన్ని రికార్డులు చట్టబద్ధమేనని, అవన్నీ భద్రంగానే ఉంటాయని ధర్మారెడ్డి వెల్లడించినట్లు తెలిసింది. టెండర్ నియమాల్లో అన్నీ నియమాలను పాటించానని తెలిపారు. అయితే కల్తీనెయ్యి కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సిట్ ఎదుట హాజరై నోరువిప్పితే ఎలాంటి పరిణామాలు జరగబోతాయో అనేది కూడా ప్రస్తుతం ఉత్కంఠగా మారింది. కల్తీనెయ్యి విషయంలో 2020-24వరకు ఏం జరిగిందనేది మాజీ ఇఒ సమగ్రంగా ఆధారాలతో సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారనేదిసమాచారం. అప్పటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒత్తిడి, ప్రోద్బలం వల్లే ఇవన్నీ జరిగినట్లు సిట్‌ముందు వెల్లడించడం హాట్‌టాఫిక్‌గా మారింది. ఇంకా అవసరమైన సమాచారం కూడా అందించినట్లు తెలుస్తోంది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా బాగోతం పూర్తిగా తేల్చేపనిలో సిట్ వేగవంతమైన విచారణ చేస్తున్నారు. అదేగాక ఇదేకేసులో కల్తీనెయ్యి సరఫరాలో కీలక నిందితుడు, బోలే బాబాడెయిరీ మేనేజర్ కరీముల్ల కోసం సిట్ బృందాలు వేట మొదలుపెట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా శ్రీకాళహస్తి, చెన్నైలో సిట్ అధికారులుదర్యాప్తు వేగంగా చేస్తున్నారు. ఈ కేసులో అపూర్వచావడ అల్లుడు ఏ5గా ఉన్నాడు. తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా అయిన, వినియోగించిన కల్తీనెయ్యి కుట్రలో కీలకం ఎవరనేది ఇప్పుడు సిట్ అధికారుల విచారణలో వెల్లడికావాల్సిన సమాచారం. ఇదిలా ఉండగా టిటిడిలో జరిగిన తప్పిదాలు, అక్రమాలపై ఓ వైపు సిబిఐ సిట్ అధికారులు మరోవైపు సిఐడి అధికారులు పలుకోణాల్లో రాజకీయాలకతీతంగా దర్యాప్తు చేస్తున్న ఈ సమయంలో రాజకీయ హడావిడి తిరుపతిలోనేగాక రాష్ట్రరాజధానిలో కూడా ఎక్కువైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం తిరుపతిలో టిడిని నేతలు విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళి పలువురి పేర్లను సూచిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం ఎంతవరకు సమంజసమనేది విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చిన్న అప్పన్న బెయిల్ పిటిషన్ వాయిదా:**

కల్తీనెయ్యి సరఫరా కేసులో అత్యంత కీలకమైన సూత్రదారిలో భాగస్వామిగా సిట్ గుర్తించిన మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్న బెయిల్ పిటిషన్ ఈనెల 17వతేదీకి వాయిదా పడింది. నెల్లూరు ఏసిబి కోర్టులో విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఎదుట అసిస్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయశేఖర్ వాదనలు వినిపించారు. నిందితుడికి బెయిల్‌ఇస్తే సాక్ష్యాలు తారుమారయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నఅప్పన్నను తమ కస్టడీకి ఇవ్వాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే 17వతేదీకి వాయిదా వేయడంతో కస్టడీకి ఇస్తారా లేక బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం వెలువడిస్తారా అనేది చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

14-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి రా.12.52
పూర్వఫల్గుణి రా.9.23, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.15-7.00
దు.ఉ.8.28-9.14, 2) మ.12.16-1.01
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీ వ్యూహాలు ఫలిస్తాయి. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. ముఖ్య మైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. టెంపరరీగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది.

**మిథునం:** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి. వివాదాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కర్కాటకం :** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యము పట్ల మెలుకువ అవసరం. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల:** కుటుంబ సమస్యలు తీరి ఊరట కలిగిస్తాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం. జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులతో భవిష్య ప్రణాళికల గురించి చర్చిస్తారు. సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంగారు ఆభరణాల భద్రత పట్ల అప్రమత్తత కలిగి ఉండండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది.

**మకరం:** సెంటిమెంట్ వస్తువుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడం చెప్పదగినది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కుంభం:** ఆర్థిక స్థితిగతులలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు. ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి.

**మీనం :** విలువైన పత్రములు, డాక్యుమెంట్స్ విషయములు జాగ్రత్తలు పాటించండి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గుండెపోటుతో మృతి

>> దుత్తల నరసింహారెడ్డి హత్య గావించబడ్డారు అహత్య కేసులు చిన్నసుంకిరెడ్డి ముద్దాయి కావడముతో 18.10.2021లో ముద్దాయిలకు జీవిత ఖైదీ విధిస్తు కోర్టు తీర్పు చెప్పింది. ఈయనతో పాటు అరికట్ల సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి బాలస్వామి మాదిగ సుబ్బరాయుడుకు శిక్షపడగా కడప సెంట్రల్‌జైలుకు తరలించారు. అక్కడ శిక్ష పొందుతూ గురువారము ఉదయం చిన్నసుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందారు.

రైల్వేల యొక్క మంత్రిత్వశాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
సవరణ
సికింద్రాబాద్, ది 15వ అక్టోబర్ 2025
PUB/1430
S.O. 4773(E)-S.O.4508(E) తేది 22వ సెప్టెంబర్ 2025 ప్రకారం 03వ అక్టోబర్ 2025 తేది సబ్-సెక్షన్ (ii), సెక్షన్ 3, పార్ట్ II, అసాధారణం, ఇండియా యొక్క గెజిట్‌లో ప్రచురితమైన రైల్వేల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ప్రకటనలో "చేబ్రోలు-బాదంపూడి స్టేషన్ల మధ్య కిమీ 522/01-03 వద్ద నం. 365 LC గేట్‌కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి యొక్క నిర్మాణం" యొక్క భూమి సేకరణను గురించి రైల్వేల మంత్రిత్వశాఖ ఇందుమూలముగా క్రింద వివరించబడిన విధంగా క్రింది సవరింపు చేస్తోంది.

| క్ర.సం. | ప్రచురింపబడినది ఈ విధంగా | ఈ విధంగా చదువబడవలెను |
|---|---|---|
| 1 | ది రైల్వేల (ఎమెండ్‌మెంట్) చట్టం 2008 | ది రైల్వేల చట్టం, 1989 |

[ఫైల్ నం.: D.Con./BZA/ROB/365/7A/1]
(సునీల్ కుమార్ వర్మ) చీఫ్ ఇంజనీర్/Con-IV
A1822

రైల్వేల యొక్క మంత్రిత్వశాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
సవరణ
సికింద్రాబాద్, ది 15వ అక్టోబర్ 2025
PUB/1431
S.O. 4774(E)-S.O.4509(E) తేది 22వ సెప్టెంబర్ 2025 ప్రకారం 03వ అక్టోబర్ 2025 తేది సబ్-సెక్షన్ (ii), సెక్షన్ 3, పార్ట్ II, అసాధారణం, ఇండియా యొక్క గెజిట్‌లో ప్రచురితమైన రైల్వేల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ప్రకటనలో "బాదంపూడి స్టేషన్ వద్ద కిమీ 529/36-530/02 వద్ద నం. 369 LC గేట్‌కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి యొక్క నిర్మాణం" యొక్క భూమి సేకరణను గురించి రైల్వేల మంత్రిత్వశాఖ ఇందుమూలముగా క్రింద వివరించబడిన విధంగా క్రింది సవరింపు చేస్తోంది.

| క్ర.సం. | ప్రచురింపబడినది ఈ విధంగా | ఈ విధంగా చదువబడవలెను |
|---|---|---|
| 1 | ది రైల్వేల (ఎమెండ్‌మెంట్) చట్టం 2008 | ది రైల్వేల చట్టం, 1989 |

[ఫైల్ నం.: D.Con./BZA/ROB/369/7A/1]
(సునీల్ కుమార్ వర్మ) చీఫ్ ఇంజనీర్/Con-IV
A1823

రైల్వేల యొక్క మంత్రిత్వశాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, ది 22వ సెప్టెంబర్ 2025
PUB/1433
S.O. 4508(E)- 2008, రైల్వేల (సవరణ) చట్టం యొక్క సెక్షన్ 2 యొక్క క్లాజ్ (7A) ...

| క్ర.సం. (1) | ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్ (2) | రాష్ట్రం (3) | జిల్లా (4) | సమర్థ ప్రాధికార (5) |
|---|---|---|---|---|
| 1. | చేబ్రోలు-బాదంపూడి స్టేషన్ల మధ్య కిమీ. 522/01-03 వద్ద నం. 365 LC గేట్‌కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం | ఆంధ్ర ప్రదేశ్ | ఏలూరు | రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, ఏలూరు డివిజన్ |

[ఫైల్ నం.: D.Con./BZA/ROB/365/7A]
(సునీల్ కుమార్ వర్మ) చీఫ్ ఇంజనీర్/Con-IV
A1825

రైల్వేల యొక్క మంత్రిత్వశాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, ది 22వ సెప్టెంబర్ 2025
PUB/1434
S.O. 4509(E)-2008 రైల్వేల (సవరణ) చట్టం యొక్క సెక్షన్ 2 యొక్క క్లాజ్ (7A) ...

| క్ర.సం. (1) | ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్ (2) | రాష్ట్రం (3) | జిల్లా (4) | సమర్థ ప్రాధికార (5) |
|---|---|---|---|---|
| 1. | బాదంపూడి స్టేషన్ వద్ద కిమీ. 529/36-530/02 వద్ద నం. 369 LC గేట్‌కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి యొక్క నిర్మాణం | ఆంధ్ర ప్రదేశ్ | ఏలూరు | రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, ఏలూరు డివిజన్ |

[ఫైల్ నం.: D.Con./BZA/ROB/369/7A]
(సునీల్ కుమార్ వర్మ) చీఫ్ ఇంజనీర్/Con-IV
A1826

రైల్వేల యొక్క మంత్రిత్వశాఖ
(దక్షిణ మధ్య రైల్వే)
ప్రకటన
సికింద్రాబాద్, ది 06వ అక్టోబర్ 2025
PUB/1436
S.O. 4544(E)- 1989, రైల్వేల చట్టం యొక్క సెక్షన్ 2 యొక్క క్లాజ్ (7A) ...

| క్ర.సం. (1) | ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్ (2) | రాష్ట్రం (3) | జిల్లా (4) | సమర్థ ప్రాధికార (5) |
|---|---|---|---|---|
| 1. | తాడేపల్లిగూడెం-నవాబ్‌పాలెం స్టేషన్ల మధ్య కిమీ. 541/12-14 వద్ద నం. 376 LC గేట్‌కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం | ఆంధ్ర ప్రదేశ్ | పశ్చిమ గోదావరి | రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ |

[ఫైల్ నం.: D.Con./BZA/ROB/376/7A]
(సునీల్ కుమార్ వర్మ) చీఫ్ ఇంజనీర్/Con-IV
A1828

వాచిక నారంభోజులపై విశ్లేష
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 10+4 వెల: 6.50

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే

## రూ. 82 వేల కోట్లతో రాష్ట్రంలో రెన్యూ పవర్ ప్రాజెక్టులు



గురువారం విశాఖలో రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్ ఉన్నారు

### సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హాతో సిఎం చంద్రబాబు భేటీ

### మంత్రి లోకేష్ సమక్షంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు

**విశాఖపట్నం, నవంబరు 13,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14,15తేదీల్లో జరిగే 30వ సిఐఐ పార్టనర్‌షిఫ్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఒయులు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూపవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విశాఖలో సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూపవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.గురువారం రెన్యూ పవర్ చైర్మన్, సిఇఒ సుమంత్ సిన్హాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎపి ముందుంజలో ఉందని,పర్యావరణ పరిరక్షణతోపాటు వినియోగదారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరిస్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని ఈ >>2



సిఐఐ సమ్మిట్‌కు ఏర్పాట్లు పూర్తయిన దృశ్యం

## సమ్మిట్‌కు అంతా రెడీ

### ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

### హాజరుకానున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, పలువురు రాష్ట్ర మంత్రులు

### 30వ సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు

**విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త:** విశాఖపట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగనున్న 30వ సిఐఐ(భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సు 2025 నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈసదస్సుకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ ప్రధాన వేదికగాఉండగా దానికి అనుబంధంగా వివిధ హాళ్లను ఏర్పాటు చేశారు. అక్కడ వివిధ ప్లినరీ సెషన్లు జరగనున్నాయి. >>2



గురువారం విశాఖలో పలు కంపెనీలకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'వల్లే గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

### ఈ నెలాఖరుకే విశాఖలో ఎఐ హబ్‌కు శంకుస్థాపన

### 30 వేల ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు భూమి పూజ చేసిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 13, ప్రభాతవార్త:** కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ మాత్రమేగాక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తుండటం వల్లే గ్లోబల్ సంస్థలన్నీ ఎపి వైపు చూస్తున్నాయి. ఈ నమ్మకంతోనే ప్రపంచంలో ప్రముఖ సంస్థలను ఆంధ్రప్రదేశ్ ఆకర్షించ గలిగిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో సుమారు 30వేల ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యండాడలో ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ తమ యుఎస్‌డి 15 బిలియన్ పెట్టుబడిని ప్రకటించడం, ఆర్సెలర్ మిట్టల్ రూ. 1.35లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకురావడం మా పాలన పారదర్శకత, విశ్వాసానికి అద్దం పడుతోంది. గూగుల్ >>2

## మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

### బాబ్రి మసీదు కూల్చివేత రోజు డిసెంబరు 6న ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో పేల్చేందుకు 'ఉగ్ర' ప్రణాళిక



గురువారం హైదరాబాద్‌లో తనిఖీలు జరుపుతున్న దృశ్యం

### మారుతి స్విఫ్ట్, ఫోర్డ్ ఐకాన్ వంటి పాత కార్లు వాడకం!

### ఎన్ఐఎ, ఢిల్లీ పోలీసుల విచారణలో నిందితులు వెల్లడి

### మసూద్ అజర్ సోదరి మహిళా వింగ్‌తో షహీన్ నిత్యం సంప్రదింపులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఎర్రకోట వద్ద కారుబాంబు పేలుడు కేసులో మరిన్ని విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత దినం డిసెంబరు ఆరవ తేదీదేశవ్యాప్తంగా 32 ప్రాంతాల్లో కారుబాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు పన్నాగం పన్నారు. ఎన్ఐఎ, ఢిల్లీపోలీసుల విచారణలో అరెస్టు అయిన నిందితులు వివరించిన వివరాలనుచూస్తూంటే దేశంలో భయోత్పాతం సృష్టించాలన్న కుట్రలతోనే ఉన్నట్లు తేలింది. బాబ్రీమసీదును డిసెంబరు ఆరవ తేదీనే కూల్చివేసినందున అందుకు ప్రతీకారంగా ఈ పేలుళ్లు చేయాలని నిర్ణయించినట్లు ఉగ్రవాదులు విచారణలో వెల్లడించారు. దశలవారీగా ఆరుదశల్లో ఈ పేలుళ్లు చేయాలని,ముందుగా ఢిల్లీలో ఆరు ప్రాంతాల్లో ఈపేలుళ్లునిర్వహించేందుకు సిద్ధంచేసారు. ఇందుకోసం హుండై ఐ20, మారుతిసుజుకి బ్రెజ్జా, స్విఫ్ట్ డిజైర్, ఫోర్డ్ ఎకోస్పోర్ట్ వంటి వాహనాలు కూడా సిద్ధంచేసి వాటిని బాంబులు,పేలుడు సామగ్రి రవాణాకు లేదా వాటిని అమర్చి పేల్చేందుకు సిద్ధంచేసారు. వీటిలోభాగంగానే ముందు ఎర్రకోటవద్ద సోమవారం పేల్చాలని భావించారు. అయితే ఆరోజు మూసివేయడంతో మరుసటిరోజు పార్కింగ్ ప్రాంతంలో వీటిని పేల్చారని సమాచారం. ఇందుకోసం పాతకార్లుకొన్ని, అనేకసార్లు విక్రయించిన డబ్బాకార్లనే వీరు ఎంచుకున్నారు. వీటివల్ల పోలీసులు వాటినిగుర్తించడం కూడా కష్టమన్నది వారిభావన. బ్రెజ్జా హెచ్‌ఆర్ 87 యు 9988 కారు ఫరీదాబాద్‌లోని అలఫలా విద్యాసంస్థ >>2

## అటవీ భూములపై కన్ను పడితే ఖబడ్దార్

### ఎంతటి వారినైనా ఉపేక్షించం

### పెద్దిరెడ్డి ఆక్రమిత భూములపై వీడియో విడుదల చేసిన డిసిఎం పవన్

### ఏనుగు దాడిలో మరణించిన కట్టయ్య కుటుంబానికి రూ. 10 లక్షలు



**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** అటవీ భూముల జోలికి వెళ్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణపై న్యాయ నిపుణుల సలహాతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ నివేదికలో ఆక్రమణల విషయం వెల్లడైందన్న పవన్ చర్యలకు వెనకాడవద్దని స్పష్టం చేశారు. వన్య ప్రాణి రక్షిత ప్రాంతాలను కబ్జా చేసిన వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని తేల్చిచెప్పారు. చిత్తూరు జిల్లా మంగళంపేటలో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని కుటుంబ సభ్యులు ఆక్రమించిన అటవీభూముల వివరాలను డిప్యూటీ సిఎం పవన్ తన ఎక్స్ ఖాతాలో అప్‌లోడ్ చేశారు. అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలను ఆ శాఖ వెబ్ సైట్‌లో వెల్లడించాలంటూ ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత ఉంది వారిపై నమోదైన కేసుల వివరాలు ప్రజలకి తెలియాలని సూచించారు. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠినచర్యలకి ఉపక్రమించాలని స్పష్టం చేశారు. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ నివేదికల ప్రాతిపదికగా ముందుకు వెళ్లాలని అధికారులకు తేల్చిచెప్పారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములెలా వచ్చాయని నిలదీశారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అన్న పవన్ వాటిని ఆక్రమించి చట్టాన్ని ఉల్లంఘిస్తే కచ్చితంగా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. అటవీ ఆస్తులు కబ్జా చేసి భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములను కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరం సందర్శించిన సమయంలో హెలికాప్టర్ ద్వారా పవన్‌కల్యాణ్ పరిశీలించి ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

మరోవైపు మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అని వాటిని ఆక్రమించిన వారు కచ్చితంగా శిక్షార్హులని స్పష్టం చేశారు. అటవీ భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు.

మంత్రివర్గ సమావేశంలో పెద్దిరెడ్డి,ఆయన కుటుంబ సభ్యుల ఆక్రమణలపై తన వద్ద ఉన్న నివేదికలు, వీడియోలు, ఇతర సమాచారాన్ని ఇటీవల సీఎంతో పాటు సహచర మంత్రుల వద్ద పవన్ ప్రస్తావించారు. త్వరలోనే అన్నివివరాలతో >>2

## బోర్డు, కొనుగోళ్ల కమిటీయే కీలకం



### ●వారు చెప్పిందే చేశానన్న ధర్మారెడ్డి ● కల్తీనెయ్యి కేసులో రెండు రోజులు జరిగిన విచారణ● భక్తితోనే విధులు నిర్వహించానన్న మాజీ ఇఒ

**తిరుపతి,నవంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా, దాన్ని వినియోగించారనే ఆరోపణలపై నమోదైన కేసులో సిబిఐ సిట్ అధికారులు చేపట్టిన దర్యాప్తులో రెండురోజులపాటు మాజీ టిటిడి ఇఒ,అదనపు ఇఒ ఎవి ధర్మారెడ్డిని పలుకోణాల్లో విచారణ చేశారు. సిట్ అధికారుల విచారణలో తనకు తెలిసిందే చెప్పానని, 2020నుండి 2024మేనెల వరకు సరఫరా అయిన నెయ్యి ట్యాంకర్లు విషయంపై ఎలాంటి అంశాలు చోటుచేసుకున్నాయనేది తన సరిధిలోఉన్నదే చెప్పానని ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించిన విషయం విదితమే. తనకు.తన కుటుంబసభ్యులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలున్నాయని, దేవుని చెంత భక్తితో విధులు నిర్వర్తించానని ఆయన తెలిపారు. తన పాలనలో ఎలాంటి తప్పు చేయలేదని, టిటిడి బోర్డు, కొనుగోళ్ల కమిటీ సభ్యులు చేసిన నిర్ణయాలు, ఆమోదించడం చివరగా ఇఒవరకు చేరుతుందన్నారు. అంతేగానీ బోర్డు నిర్ణయాలనుకాదని అధికారులు చేసేదేమీఉండదనేది ఆయన మనసులో మాట సిట్‌కు వివరించినట్లు తెలిసింది. కల్తీనెయ్యి బాగోతంలో విచారణకు రెండురోజులు హాజరైన మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి కీలక విషయాలను సిట్‌కు వెల్లడించారనేది సమాచారం. సిట్ అధికారుల విచారణ ముగించుకున్న ఆయన ఆ తరువాత కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడారు. కల్తీ నెయ్యి విషయంపై సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానం ఇచ్చానని, విచారణకు సహకరించానని తెలిపారు. గతంలో టిటిడిలో బాధ్యతలు నిర్వహించిన అధికారులను ప్రశ్నించడంలో భాగంగానే తనను కూడా విచారణ చేశారన్నారు.

విచారణకు సంబంధించిన కొన్ని అవాస్తవాలతో భక్తులను పక్కదారి పట్టించవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దనికోరారు. 2020నుండి 2024 వరకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, అదేనెయ్యిని పోటులో వినియోగించారనే కేసులో సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో అడిగిన అన్ని విషయాలకు తన వద్దఉన్న సమాధానాలు తెలిపారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి బాగోతంలో తనప్రమేయం ఏమీ లేదని, ఇఒగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని సిట్ డిఐజి మురళీరాంభా, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు అడి >>2

## నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి 5లో



## బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

### నేటి ఉదయం 8 గం. నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం 5లో

### జూబ్లీహిల్స్ సహా 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

## మొంథా తుఫాన్‌తో ఆస్పత్రులకు రూ. 13 కోట్లు నష్టం

### ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2కు రూ. 595 కోట్లు మంజూరు

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావంతో 40 ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు, పైకప్పులు, ప్రహరీలు దెబ్బతిన్నాయని, వీటి తక్షణ మరమ్మత్తులకు రూ.13.13 కోట్లు అవసరమని వైద్యారోగ్య శాఖ తాత్కాలిక ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 14 ఆస్పత్రి భవనాల మరమ్మత్తులకు రూ.9.54 కోట్లు,విశాఖలో 13 భవనాలకు రూ.1.64 కోట్లు,చిత్తూరు జిల్లాలో ఆరు భవనాలకు రూ.88.25 లక్షలు,విజయనగరం జిల్లాలో మూడు భవనాలకు రూ.77 లక్షలు అవసరమని అధికారులు పేర్కొన్నారు.ఇక ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2(8,400 క్యూసెక్కుల సామర్థ్యం)నిర్మాణానికి కూ.595.01 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులనిచ్చింది. ప్యాకేజీ 50 కింద సర్వే విచారణ రూపకల్పన, నిర్మాణం, పరీక్షకు గాను ఈ మొత్తాన్ని వినియోగించనుంది. 15 ఏళ్ళపాటు నిర్వహణ,ఇతర కార్యకలాపాలు చేపట్టేలా టెండర్లు ఆహ్వానించేందుకు అనుమతించింది. ఈ నిధులు ప్రపంచ బ్యాంకు,ఏడీబీ సహకారంతో సీఆర్‌డీఏకు సమకూరుతాయని ప్రభుత్వం తెలిపింది.

## జోగి రమేష్‌కు 25 దాకా రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, నవంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ, సరఫరా విషయంలో నమోదైన కేసులో మాజీమంత్రి జోగి రమేష్ రిమాండ్‌ను ఈ నెల 25 వరకూ పొడిగించారు. ఆయనతో పాటు ఈ కేసులో మరోనిందితుడైన అద్దేపల్లి జనార్దన్ రావుకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఎక్సైజ్ కోర్టు తెలిపింది. ఈ మేరకు గురువారం వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట వీరిరువురినీ అధికారులు హాజరుపరిచారు. అయితే పోలీస్ కస్టడీ పిటిషన్ల విచారణను మాత్రం ఈనెల 17కి వాయిదా వేస్తున్నట్టు ఎక్సైజ్ న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను కూడా ఈ నెల 20కి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. లిక్కర్ స్కామ్‌లో నిందితులు చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడుల బెయిల్ పిటిషన్ మీద ఎసిబి కోర్టులో విచారణ జరిగింది. అయితే.. ఈకేసుపై ఈనెల 17న మరోసారి విచారణ చేపట్టనున్నట్టు న్యాయ స్థానం తీర్పు వెలువరించింది.

## కడప సెంట్రల్ జైల్లో జీవిత ఖైదీ గుండెపోటుతో మృతి



చిన్నసుంకిరెడ్డి(ఫైలు)

**కోవెలకుంట్ల, నవంబరు 13,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కడప సెంట్రల్ జైలులోజీవిత ఖైదిగా శిక్ష అనుభవిస్తున్న అరికట్ల చిన్నసుంకిరెడ్డి(70) గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కుర్చీలో కూర్చొనే మృతి చెందాడని జైలు వర్గాలు అంటున్నాయి. అయితే ఈయనను వెంటనే నిమ్సుకు తీసుకునివెళ్లగా అక్కడ మృతి చెందాడని అసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. అయిన దుత్త నరసింహారెడ్డి హత్య కేసులో ముద్దాయి10.5.2013వ తేదిరేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలో కలుగొట్ల వద్ద >>2

తక్కువ పదాల్లో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే, చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.

-టిమిలే

# కాలుష్య కాసారంలో నగరాలు!

ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లారుస్తున్నట్లు ఉందికాలుష్య నివారణ విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న నీటి, వాయుకాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు తెస్తున్నా, ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది అమాయకులు బలికాక తప్పదని పర్యావరణవేత్త శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న అభాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసర ప్రాంతాలకు విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగర జనాభా అదనంగా మూడువందల కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు మూడు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవైశాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంతో నగరాలకు వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా, పట్టణాల్లో జనాభా యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. మరీ ముఖ్యంగా భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిదిన్నర కోట్లు ఉండగా ఇప్పుడు అది దాదాపు యాభై కోట్లకు చేరుకున్నదని చెప్తున్నారు. అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా కనీస వసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి.

భారత్‌లో ఆరు మెట్రోనగరాల్లో ఒక ప్రైవేట్ సంస్థ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన ప్రభావం చూపుతున్నదనే విషయం వెలుగు చూసింది. ముఖ్యంగా నగరాల్లోవాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందని హెచ్చరించింది. చెన్నై, కోల్‌కతా, ముంబాయిలతోపాటు హైదరాబాద్‌లో కూడా వాయుకాలుష్యం తీవ్రంగా ఉంది. పారిశ్రామిక కాలుష్యంతో బెంగళూరు నగరం అతలాకుతలం అవుతుంది. ఇక వాహనాలు,నీటి కాలుష్యంతో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సర్వేలు వెలువడుతున్నాయి. నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడం ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతుంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండిగాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. మరోకపక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగా ఉండడంతో ఆ నది పరివాహక ప్రాంతమంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య రోజుకు ఇంత పెరిగిపోతున్నది. మూసీతోపాటు ఎన్నోచెరువులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఈ చెరువుల్లో చేపలు జీవించలేని పరిస్థితి ఏర్పడింది. కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఎంతో దూరంలో లేదని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదుఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర నగరాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదు రెట్లు అధికంగా ఉండడంతో శ్వాససమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక రోగాల భారిన పడుతున్నారని డాక్టర్లే చెబుతున్నారు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకులు ఈ వాయు,నీటి కాలుష్యం చిదిమేస్తుండడం ఆందోళన కలిగించే అంశం. వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన చరిత్ర, సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్నా వారసత్వ కట్టడాలకు ముప్పు ముంచుకొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన పరిశీలనలో ముప్పైతొమ్మిది నగరాల్లో 138 వారసత్వ కట్టడాల పరిస్థితి వాయుకాలుష్యం వల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. మొత్తం మీద కాలుష్యనివారణకు చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. త్రికరణశుద్ధిగా అమలుకు కృషి చేయాలి. ఈ యుద్ధంలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలి.



చేజారిన ఓ నిమిషాన్ని భూమిపై ఉన్నసిరిసంపద లేవీ తిరిగి చేకూర్చజాలవు.

ఆది శంకరాచార్యులు



నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.

ఎమర్సన్

# ఆరోగ్య, శ్రామికశక్తిని హరిస్తున్న మధుమేహం!

**మధుమేహం బారిన పడ్డాకే చాలా మందిలో ఆరోగ్యం విలువ తెలుస్తుంది. నిజానికి ఎంతకాలం బతికామన్నది ముఖ్యంకాదు. ఆరోగ్యంగా ఎంతకాలం బతికామన్నదే ముఖ్యం. అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ గురించి తెలుసుకునేందుకు, మధుమేహం వంటి జీవితకాల వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు కొంత సమయం కేటాయించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది ఏమైనా నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజారోగ్య సమస్య అయి కూర్చుంది. దేశ శ్రామిక శక్తిపై అత్యంత ప్రభావం చూపుతోంది. అంతేగాక దేశాన్ని ఆర్థిక పరంగా, బాధితుల కుటుంబాలను ఆరోగ్య, ఆర్థికపరంగా కృంగదీస్తోంది. దేశ ప్రజలందరూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధుమేహ నిరోధక చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన పరిస్థితులు అత్యవసరమయ్యాయి. ఎంత త్వరగా స్పందిస్తే అంత మంచిది.**



డాక్టర్ టి. సేవకుమార్

మధుమేహ బాధితుల పరంగా భారత దేశం ప్రపంచానికే రాజధాని అయితే ,దక్షిణాది రాష్ట్రాలు భారతదేశానికి రాజధానులుగా మారాయని గణాంక వివరాలు తెలుపుతున్నాయి. ఇప్పటికే మన దేశంలో 20 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సుగల వారిలో11.5 మధుమేహ బాధితులే . మధుమేహ బాధితుల సంఖ్య ఇప్పుడు 101 మిలియన్‌లకు చేరింది. ఇంకా గుర్తించకుండా దేశంలో నిద్రాణంగా ఉన్న వారి సంఖ్య 38.6 మిలియన్ లని ఒక అంచనా. అంతేకాక అతి త్వరలో మధుమేహ బాధితులలో చేరబోతున్న 'ప్రీ డయాబెటిక్స్' సంఖ్య ప్రతి వంద మందిలో 16 మంది ఉన్నారంటే మధుమేహ వ్యాప్తి పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చును. పేద,ధనిక, స్త్రీ ,పురుష వయోభేదం లేకుండా నేడు దేశంలో మధుమేహం విజృంభిస్తోందదానికి నిదర్శనం పై సంఖ్యలే. మనదేశంలోనూ దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధిక సంఖ్యలో మధుమేహ బాధితులున్నారు. గోవా, పుదుచ్చేరి రాష్ట్రాలలో ప్రతి వందమందిలో 26మంది ఉంటే, కేరళలో 25మంది ఉన్నారని సర్వేలు తెలుపుతున్నాయి. మనరెండు తెలుగు రాష్ట్రాలలో సరైన గణాంకాలు,సర్వేలు లేవు కానీ, గోవా,కేరళ రాష్ట్రాల్లో కంటే కాస్త ఎక్కువగానే మధుమేహ బాధితులున్నారని, ప్రతిరోజు ఆసుపత్రులను, డయాగ్నొస్టిక్ సెంటర్లను ఆశ్రయిస్తున్న వారిని బట్టి తెలుస్తోంది. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో మధుమేహం క్రమంగా వేగాన్ని పుంజుకొంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలోనే మధుమేహం నియంత్రణ, నిరోధమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం మధుమేహ కారక ఇన్సులిన్‌ను,కనుగొన్న సర్ ఫెడరిక్ బ్యాంటిన్గ్ పుట్టినరోజైన నవంబర్ 14 వ తేదీని "ప్రపంచ మధుమేహ నిరోధక దినం'గా జరుపుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. అంతేకాక ప్రతి సంవత్సరం ఒక నినాదం కూడా ఇవ్వడం జరుగుతోంది .ఈ సంవత్సరం 2025కు మధుమేహం వెల్ బీయింగ్ లక్ష్యంగా వివిధ వయసులలో గల మధుమేహ బాధితులలో వ్యాయామాన్ని ప్రోత్సహించడం ,ఆహార నియమాలను పాటించేలా చేయడం ,పోషకాహారం తీసుకోవడంలో సహకరించడం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం, మానసిక ఒత్తిడి, ఆందోళనలను తొలగించడం వంటి విషయాలలో చేయూత అందించి ,మనలానే మధుమేహ బాధితులకు సైతం మెరుగైన జీవన పరిస్థితులకు సహకరించాలన్నది ఈ నినాదంముఖ్యఉద్దేశం. ఈ నినాద లక్షసాధనలో మనందరం భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు మనిషి జీవన విధానం, ఆహారంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు మధుమేహం వంటి జీవితకాల దీర్ఘవ్యాధులకు ఆజ్యంపోస్తున్నాయి. కారణాలు ఏవైనా అతి చిన్న వయసు నుండే ఏమాత్రం శారీరక శ్రమ లేకపోవడం, ఆహారంలో చోటు చేసుకున్న మార్పులు, కల్తీలు, పంట పొలాల్లో వేసే రసాయనక ఎరువులు, క్రిమిసంహారక మందులు, విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం,పర్యావరణ మార్పులు, కొత్త కొత్త వైరల్ వ్యాధులు ,వృత్తిపర మానసిక ఒత్తిడి, ఆందోళనలు, జన్యువులలో ఉత్పరివర్తనలు ఇలా ఎన్నో కారణాలు, రక్తములో షుగర్‌ను నియంత్రించే ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే ప్యాంక్రియాస్ (క్లోమగ్రంధి)ను అసాధారణ రీతిలో ప్రభావితం చేయడం జరుగుతోంది. శరీర అవసరాలకు సరిపడా ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవటం, ఇన్సులిన్ పనితీరులోని లోపాలు( రెసిస్టెన్స్) శరీర కణాలు ఇన్సులిన్‌ని వినియోగించుకోలేకపోవడం...వెరసి రక్తంలో అసాధారణ స్థాయిలో షుగర్ శాతాన్ని పెంచేస్తున్నాయి. ఈ అధిక స్థాయిలో రక్తంలో గల షుగర్



అన్ని శరీర అవయవాలలో రక్తంతోపాటే చేరి,తీవ్ర ప్రభావం చూపుతోంది. అందుకే షుగర్‌ను 'వైట్ పాయిజన్'గా పేర్కొనడం జరిగింది. నేడు మనం ఆహారం రుచిగా ఉండాలి, కంటికి ఇంపుగా ఉండాలి అనే చూస్తున్నాం కానీ, వాటిలో గల పోషక విలువల గురించి గానీ, ఆ రుచికి వాడుతున్న వివిధ రకాల రసాయనాలను గురించి గానీ,కంటికి ఇంపుగా కనిపించేందుకు వాడుతున్న రంగుల గురించి గానీ ఆలోచించటం లేదు.తగరపు కాగితాలు,ప్లాస్టిక్ కవర్‌లు పాలు,కాఫీ, టి, కర్రీ, బిర్యాని వంటి వాటి ప్యాకింగ్ వాడుతున్నాం .ఆ వేడి పదార్థాలలో ప్లాస్టిక్ కరిగిపోయి ఆహారంలో కలుస్తుందన్న విషయం గుర్తించడం లేదు. కాఫీ కప్పులు, గ్లాసులు కాగితాలతో చేసినా, వాటి లోపల ద్రవపదార్థాలను పీల్చకుండా ఉండేందుకు రసాయనాల పూత ఉంటుందన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఫంక్షన్‌లలో పింగాణీ కప్పులు ,స్టీల్ గ్లాసులు వాడడం ఎప్పుడో పూర్తిగా మానేశాం. అంతేకాక మోదుగు,బాదం చెట్ల ఆకులతో చేసిన ప్లేట్లు లేదా విస్తరాకులు తగ్గిపోయి,పేపర్‌తో రసాయనాల పూతతో తయారుచేసిన అందమైన ప్లేట్లను వాడుతున్నాం. ఈ రసాయనాలన్నీ తేలికగా నీటిలో కరిగి,తినే ద్రవరూప, ఘనరూప పదార్థాలతో కలిసి జీర్ణాశయంలోకి పోతున్నాయి. చివరకు రక్తంలో చేరి ప్రతి అవయవానికి సరఫరా అవుతున్నాయి. ఇవి శరీరంలోని అన్ని హార్మోన్లపై, అవయవాలపై ప్రభావం చూపుతున్నాయి. చివరకు గోళ్లు, వెంట్రుకలను కూడా వదలడం లేదు. శరీరం అంతా విషమయం అవుతుంది. అందులో ముఖ్యంగా అతి సున్నిత అవయవం అయిన ప్యాంక్రియాస్ పై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అది సహజ సిద్ధంగా ఉత్పత్తి చేసే ఇన్సులిన్ ,శరీర అవసరాలకు సరిపడా ఉత్పత్తి చేయకపోవడం, లేదాఉత్పత్తి చేసిన శరీర కణజాలాలలో రెసిస్టెన్స్ వచ్చి వినియోగపడకపోవడం వల్ల చివరికి రక్తంలో షుగర్ స్థాయి అసాధారణ రీతిలో పెరిగిపోవడం జరుగుతోంది. అదే ఇప్పుడు మన వేధిస్తున్న సమస్య మధుమేహం. శరీరంలో శక్తిని జ్వలింపచేసే సహజ ఇన్సులిన్ కు అస్వస్థత చేస్తే ,ఇన్సులిన్‌తోపని చేయించుకోవడం లేదా ఎక్కువగా ఉత్పత్తి చేయడం కోసం ప్రతి రోజు శ్రమ పడక, మందులు వాడక తప్పని పరిస్థితులు వచ్చేసాయి. ఒకసారి మధుమేహం వచ్చిందని నిర్ధారించాక ఇక జీవితాంతం దాని గురించి ఆలోచించక తప్పదు. ప్రతినెల రక్త పరీక్షలు ,వైద్యుని సంప్రదింపులు ,మందుల వాడకం ,ఆహార నియమాలు పాటించటం, క్రమం తప్పక వ్యాయామం చేయడం,మళ్లీ రక్త పరీక్షలు, వైద్యులు,మందులు, ఇలా ఒక విష వలయంలో చిక్కుకుపోతున్నారు. మధుమేహ బాధితులు, వైద్యులు కాగితాలపై ప్రింట్ చేసి ఇచ్చే నియమాలు ప్రాక్టికల్‌గా పాటించటం అంత తేలిక కాదు. అలానే వ్యాయామంకు సమయం దొరకపోవడం, స్థలం దొరకపోవడం కూడా చాలామంది ఎదుర్కొనే సమస్య .ఇక రక్త పరీక్షలు, వైద్యుల సలహా,మందులు నేడు చాలా ఖరీదైపోతున్నాయి. ఇక కాంప్లికేషన్ల గురైన వారికి అయితేఇంకా ఖర్చు ఎక్కువవుతుంది. సంపాదనలో కొంత భాగం తప్పక మధుమేహ నియంత్రణకు ఖర్చు పెట్టక తప్పని పరిస్థితులు వచ్చేసాయి. ఇంట్లో మధుమేహ బాధితులు ఇద్దరు ముగ్గురు ఉంటే ఆ ఖర్చు మరింత పెరుగుతుంది.ఆనందంగా ఏ ఆహారం తీసుకోలేరు. రుచిగా ఉందని ఏ ఆహారం ముట్టుకున్న లోపల ఉన్న మధుమేహం భయపెడుతూనే ఉంటుంది. ప్రశాంతంగా ,స్వేచ్ఛగా ఆహారం తీసుకునే పరిస్థితి లేదు. మధుమేహ బాధితులు తమ శత్రువులకు కూడా ఈ కష్టాలు రాకూడదని అనుకుంటారు. కానీ వీరు షుగర్ రాకముందు జాగ్రత్తలలో ఎంతో అజాగ్రత్తగా ఉంటారు. మధుమేహం బారిన పడ్డాకే చాలామందిలో ఆరోగ్యం విలువ తెలుస్తుంది. నిజానికి ఎంతకాలం బతికామన్నది ముఖ్యంకాదు. ఆరోగ్యంగా ఎంతకాలం బతికామన్నదే ముఖ్యం. అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ గురించి తెలుసుకునేందుకు, మధుమేహం వంటి జీవితకాల వ్యాధుల బారిన పడకుండా ఉండేం దుకు కొంత సమయం కేటాయించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది ఏమైనా నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజా రోగ్యసమస్య అయి కూర్చుంది. దేశ శ్రామిక శక్తిపై అత్యంత ప్రభావం చూపుతోంది. అంతేగాక దేశాన్ని ఆర్థిక పరంగా, బాధితుల కుటుంబాలను ఆరోగ్య, ఆర్థికపరంగా కృంగదీస్తోంది. దేశ ప్రజలందరూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధుమేహ నిరోధక చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన పరిస్థితులు అత్యవసరమయ్యాయి. ఎంత త్వరగా స్పందిస్తే అంత మంచిది. ●

# మన పొదుపే ఆరోగ్యానికి మదుపు


డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

రెక్కాడితేనే డొక్క నిండని అత్యాధునిక అకాలాలు. నిరుద్యోగుల బతుకు బహు వెతలు. నిరుపేదల అనంత ఆకలి పోరాటాలు. నైపుణ్య చేతులకే పరిమితమైన పనులు, ఆదాయాలు. దినసరి కూలీ రేట్ల పతనాలు. ఆదాయం బహు పలుచన, కోరికలు ఆకాశాన. చుట్టూ సమస్యల విష వలయాలు. రేపటికి లేదు భరోసా. నేడు పని దొరుకుతుందన్న ఆశలు కరువు. ఇన్ని సంక్షోభాల నడుమ డిజిటల్ యువత తమ కుటుంబ స్థాయిని మరిచి, విచ్చలవిడిగా, అనాలోచితంగా, విచక్షణారహితంగా ధనాన్ని నీళ్ల వలె ఖర్చు చేయడం చూస్తున్నాం. ఆదాయానికి, ఖర్చుకు సంబంధం లేకుండా పోతున్నది. నేటి ఆదాయం రేపటి విపత్తుల్లో ఆదుకుంటుందన్న ఇంగితం మరిచారు యువజనులు. ఆర్థిక క్రమశిక్షణ లోపించి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతూ, అశాంతి నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. రాబడి కన్న ఖర్చులు అధికం అవుతున్నాయి. ఎంత సంపాదిస్తున్నామనేది ముఖ్యం కాదని, ఎంత ఆదా లేదా పొదుపు చేస్తున్నామనేది ప్రధానమని తెలుసుకోని యువత నేడు ఆర్థిక నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు. రేపటి ఆపదలు చెప్పిరావు. ఆపద వచ్చినపుడు బ్యాంకు బ్యాలెన్స్ ఖాళీగా ఉంటుంది. ఇలాంటి ఆర్థిక సంకట స్థితికి కారణం నేటి ప్రజల్లో, ముఖ్యంగా యువతలో పొదుపు ప్రాధాన్యం తెలియకపోవడమే అని నిర్ధారించాల్సిన సమయం ఆసన్నమైంది. నేటి విద్యా వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు పాఠాలు చెప్పడానికి అవకాశం లేకుండా పోయింది. ఎంత ఖర్చు పెడితే అంత గౌరవం పెరుగుతుందనే దురభిప్రాయంలో యువత కొట్టుమిట్టాడుతోంది. చిన్నప్పటి నుంచేపిల్లల్లో పొదుపు పట్ల అవగాహన కల్పించాలి. పొదుపుకు, పిసినారితనానికి వ్యత్యాసం నేర్పాలి. సంపాదించిన నెలసరి వేతనంతో కొంతమేరకు పొదుపు చేయడం కనీస కర్తవ్యమని నేర్చుకోవాలి. మొక్కై వంగనిదే, మానై వంగదు కదా. లేత మనసుల్లో ఆర్థిక అక్షరాస్యత బీజాలు నాటాలి. చిన్నతనంలో పొదుపు పాఠాలు నేర్పిన పిల్లలు రేపటి కుటుంబానికి సుఖ సంతోషాలను అందించగలదని తెలుసుకోవాలి. కనీస అవసరాలకు, విలాసాలకు వ్యత్యాసం నేర్పాలి. నేటి డిజిటల్ యువత ఉద్యోగాలు చేస్తూ పరిమిత వేతనాలను పొందుతున్నారు. తాము పొందిన వేతనాలతో కుటుంబాలను సజావుగా నడపడం లేదు. ప్రాధాన్యాలు మరిచిపోతున్నారు. విలాసాలు కూడా కనీస అవసరాలు అనుకుంటున్నారు. డబ్బు చేతిలో ఉన్నపుడు చేతులకు ఎముకలు లేవన్నట్లు అనాలోచితంగా ఖర్చు చేస్తున్నారు. ధనం ఉన్నపుడు ఎగిరి పడడంతో పాటు లేనప్పుడు అప్పులు చేయడానికి కూడా వెనకాడడం లేదు. విలాసాలకు, కనీస అవసరాలకు వ్యత్యాసాలు మరిచి పోతున్నారు. ఎంత సంపాదించిన నెలలోని తొలి వారంలోనే ఖర్చు పెడుతున్నారు. రేపటి అనుకోని ఆపదలను తట్టుకోవడానికి పొదుపు ధనం వినియోగపడుతుందనే కనీస అవగాహన కోల్పోతున్నారు. నేటి విద్యాలయాలు మార్కులు, ర్యాంకుల పాఠాలు నేర్పుతున్నారు. ఉద్యోగాలు పొందడానికి అవసర విద్యను బోధిస్తున్నారు. సంపాదించిన ధనాన్ని పొదుపుగా వాడుకోవడాన్ని నేర్పేవిద్య కరువైయ్యింది. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకోవడం నేర్పాలి.దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవడంబోధించాలి. ప్రమాదాలు చెప్పి రావని,అనారోగ్యాలు అడిగి రావని తెలుసుకోవాలి. అనుకోని విపత్తుల్లో ఆదా చేసిన డబ్బు ఆదుకుంటుందనే ఇంగితం మరిచాం. చిన్నతనం నుంచే పాకెట మనీని దాచుకోవడం నేర్పించాలి.పిల్లలతో పాటు యువతకు డబ్బు ప్రాధాన్యాన్ని, ఖర్చు చేసే పద్ధతులను, పొదుపు చేయవలసిన అవసరాన్ని బోధించాలి. తమ బ్యాంక్‌లో పొదుపు ధనాన్ని దాచుకోవడం బోధించాలి. ప్రతి నెల వేతనంలో కొంత శాతాన్ని విధిగా పొదుపు చేయడం నేర్చుకోవాలి. మన అలవాట్లకు, వ్యయానికి సమీప సంబంధం ఉందని తెలపాలి. నేటి పొదుపు రేపటి భరోసా కావాలి. నేటి బాలలే రేపటి పౌరులు. నేటి ఆదాయమే రేపటి ప్రమాదాలకు చికిత్స. నేటి పొదుపు చేసిన ధనమే రేపటి కుటుంబ సంతోషాలకు పునాది. ●

# నిరుద్యోగులకు ఏదీ ఉపాధి గ్యారంటీ?

ఆర్.భాస్కర్ రెడ్డి

ఎన్నో దశబ్దాలుగా ఈ ప్రాంత నిరుద్యోగుల ఆశలు అడియాశలు అయ్యాయి. చేసిన బలిదానాలకు అర్థం లేకుండా పోయింది. ప్రారంభించిన ఉద్యమాలు, ఆత్మర్పనాలు అన్ని వృథా ప్రయాసే అనే నిరాశలో,నిరుత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో వున్న నిరుద్యోగులు ఒక రకమైన మానసిక సంఘర్షణ చేస్తున్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో దశాబ్దాలుగా ఉద్యోగాలకోసం ఈ ప్రాంత నిరుద్యోగులు తమకు జరుగుతున్న అన్యాయాలను ఎలిగెత్తి చాటారు. ఇక విసుగు చెంది స్వరాష్ట్రంలోనే తమ ఆకాంక్షలు నెరవేరుతాయని 1969లో తొలి తెలంగాణ ఉద్యమం నడిపి విద్యార్థులు అమరులు అయ్యారు. ఆ తర్వాత కూడా ఈ ప్రాంత విద్యార్థి, నిరుద్యోగులకు నష్టం జరగడాన్ని తట్టుకోలేక మలిదశ తెలంగాణ ఉద్యమంలో 1200మంది ఆత్మార్పణ చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను దేశానికి అర్థం అయ్యేలా చేశారు.ఇది చరిత్ర. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 అయ్యాక కూడా నిరుద్యోగుల, విద్యార్థుల ఆకాంక్షలు ఆవిరై ఒక తరం భవిష్యత్తు నాశనం అయింది. వేసిన ఉద్యోగ ప్రకటనలు అయితే కోర్టు మెట్లు ఎక్కడంతోనే మొదటి దఫా ప్రభుత్వం పనితనం అయింది. రెండో దఫా ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు లీకేజీలతో గడిచింది. దీనితో విసుగు చెందిన నిరుద్యోగ, విద్యార్థి యువకులు మొన్న జరిగిన ఎన్నికలలో నూతన ప్రభుత్వం కోసం గత ప్రభుత్వాన్ని తిరస్కరించారు. ఇప్పటి ప్రభుత్వం గతంలో జరిగిన పొరబాట్లు జరగకుండా మొదటగా టిఎస్‌పిఎస్‌సి బోర్డ్‌ను ప్రక్షాళన చేశారు. ఇంకా టిఎస్‌పిఎస్‌లో ఖాళీగా వున్న ఉద్యోగాలను మొదటగా భర్తీ చేసిన తర్వాతే ఉద్యోగ ప్రకటనలు జారీచేయాలని అనుకున్నారు. వేసే ఉద్యోగ ప్రకటనలు కోర్టు మెట్లు ఎక్కకుండా జాగ్రత్త తీసుకోవాలి అని, ఉద్యోగ క్యాలెండర్ మానిఫెస్టోలో చేర్చారు. నోటిఫికేషన్ వచ్చాక మాత్రం ఒక సంవత్సరంలో పూర్తి అయ్యేలా జవాబుదారీ తనంతో, పారదర్శకతతో చేస్తారని ఎదురుచూస్తున్నారు. వివిధ ఉద్యోగ ప్రకటనలకు అర్హత వున్న అందరూ ఎగ్జామ్ రాసేలా సమయాన్ని ఇచ్చేలా ప్రణాళికతో నిర్వహించాలి. కానీ జరిగింది, జరుతుంది చూస్తుంటే నిరుద్యోగులకు అన్యాయం ఇప్పటికీ జరుగుతుంది అని తెలుస్తుంది.ఎందుకంటే గ్రూప్ 2ఎగ్జామ్‌ను పోస్టులు పెంచకుండా పరీక్ష నిర్వహించి వేశారు. గ్రూప్ 3 పోస్టులను కూడా పెంచలేదు.గ్రూప్ 1పరీక్షపై అనేక నీలి నీడలు వున్నాయి. దాదాపు 20 రకాల కేసులు హై కోర్టులో పెండింగ్‌లో వున్నాయి. కానీ కోర్టుకి అఫిడవిట్ వేయడం టీజీపిఎస్‌కి రాలేదు. అసలు సమస్య జి.ఓ. నెంబర్ 55ను తీసి వేసి జి.ఒ.నంబర్ 29ను తీసుకొచ్చి రిజర్వేషన్ సూత్రానికి విరుద్ధంగా ప్రిలిమ్స్‌లో పాస్ అయిన అభ్యర్థుల



ను మెయిన్స్‌కి ఎంపిక చేశారు. ప్రిలిమ్స్ పరీక్షలో క్వశ్చన్‌లకు జవాబులు తప్పుగా ఇచ్చారని అభ్యర్థులు కమిషన్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కూడా పట్టించుకోకుండా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహరించింది. ఇలా చేసే అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్‌సి 2011లో ఇచ్చిన గ్రూప్ 1 రెండు సార్లు మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా మెయిన్స్ ఎగ్జామ్స్‌పై పలు రకాల కేసులు వేయడం వలన వాటిని విచారణ చేసిన గౌరవ హైకోర్టు తీర్పును వెలువరిస్తూ మెయిన్స్ మూల్యాంకనం మళ్లీచేయాలని అది సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్‌ను నిర్వహించాలని తీర్పులో తెలియజేసింది. గత ప్రభుత్వంలో రెండు సార్లు ప్రిలిమ్స్‌ను రద్దు చేశారు.ఇప్పుడు ప్రిలిమ్స్ నిర్వహించిన అనేక అపోహలు,అనుమానాలు,అపార్థాలు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు తీరని మానసిక వేదన,ఆవేదనతో ఇబ్బంది పడ్డారు. కేస్‌లో అన్ని కోర్టు పరిధిలో పరిష్కరించాకే మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలని తమ బాధను, మూగ వేదనను ఎవరికి చెప్పాలో తెలియక మానసిక క్షోభను అనుభవిస్తూ మెయిన్స్ఎగ్జామ్స్ రాశారు. ప్రభుత్వం ఒకరకంగా యుద్ధ ప్రాతిపదికన గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను పరీక్షలు నిర్వహించి, రిజల్ట్స్ ప్రకటించి అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చింది. కానీ గ్రూప్ 1 విషయంలో కూడా ఎగ్జామ్ నిర్వహించాలి అనుకుందే కానీ నిరుద్యోగుల అపోహలను గుర్తించలేకపోయింది. ప్రభుత్వ తప్పు ఇక్కడ లేకున్నా టీజిపిఎస్ ఏం చేస్తున్నట్టు?ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరు చైర్మన్‌లు మారిన కూడా ఈ అవకతవకలకు ముగింపు పలకలేరా?గత ప్రభుత్వం లాగే ప్రతిదీ కోర్టు మెట్లు ఎక్కితే జాబ్ క్యాలెండర్ వేసి ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారు.వీటి అని అన్నిటికీ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ బాధ్యత వహించాలి. అనుమానాలు,అపోహలను తొలగించాల్సిన బాధ్యత రాజ్యాంగ సంస్థ అయిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై వుంది. ప్రభుత్వం కూడా తగిన చొరవ తీసుకోవాలి. గత ప్రభుత్వ తప్పులను ఈ ప్రభుత్వం కూడా చేస్తే ఇక నిరుద్యోగుల ఆకాంక్షలు ఎవరు తీర్చాలి? ఇంకా ఎన్ని శతాబ్దాలు ఈ అన్యాయం చూస్తూ వుండాలి?ఇప్పటికే ఒక తరానికి అన్యాయం జరిగింది. ఇంకో తరానికి అదే జరుగుతుంది. నిరుద్యోగుల జీవితాలు గత 12 సంవత్సరాలలో తల కిందులు అయ్యాయి. నిరుద్యోగులు గ్రామ గ్రామం తిరిగి ప్రజలలో చైతన్యం కలిగించి ఈ ప్రభుత్వ ఏర్పాటులో తగు కృషి చేసిన ఈ రాష్ట్ర నిరుద్యోగులకు కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో కూడా తగిన న్యాయం ఇప్పటికీ జరగట్లేదు. ఇప్పటికి అయిన ప్రభుత్వం, మేధావులు మౌనం వీడి జరుగుతున్న పొరపాట్లను సరిచేయాల్సిన తక్షణఅవసరంవుంది. అవసరం అయితే నిరుద్యోగులతో మీటింగ్ ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇవి అన్నీ జరిగేలా నిరుద్యోగుల జీవితాలలో మార్పు వచ్చేలా చేస్తారు అని యావత్తు తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువకులు తెలియజేస్తున్నారు.ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారంటీల లో నిరుద్యోగ భృతి అమలు చేయకున్నా, ప్రభుత్వ ఉద్యోగాల గ్యారంటీ ఇస్తే చాలు. ●

# ప్రజావాక్కు



### బీసీలు మోసపోవద్దు

మన దేశ ప్రజాస్వామ్యంలో బీసీవర్గాల సంఖ్య గణనీయమైనది. ఈ వర్గం ఓటుశాతం రాజకీయ పార్టీల విజయానికి కీలకంగా మారింది. అందువల్ల ప్రతి ఎన్నికల సీజన్‌లో బీసీలకు హామీలు, పదవుల వాగ్దానాలు వెల్లువెత్తుతాయి. కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఆ హామీలు గాలిలో కలిసిపోతాయి. బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు, ఆర్థిక పథకాలు ప్రకటించినా, వాటి అమలు స్థాయిలో పెద్ద మార్పు కనపడడం లేదు.పార్టీలకు బీసీలు కేవలం ఓటు బ్యాంకులుగా మారి పోయారు. అసలు నాయకత్వ స్థాయిలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం చాలా అరుదు.కొద్దిమంది ప్రతీకాత్మక నాయకులను ముందుకు తెచ్చి మొత్తం వర్గాన్ని మోసం చేయడం జరుగుతోంది. ఈపరిస్థితుల్లో బీసీసమాజం రాజకీయ అవగాహన పెంచుకొని, నిజమైన అభివృద్ధి దిశగా ఆలోచించాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### అమలు కాని హామీలు

ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రావాలని ముందు వెనుక ఆలోచించకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా హామీల వర్షం కురిపేస్తుంటారు పార్టీలకు చెందిన నాయకులు. అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంటారు. అయితే ఒకరు మోసం చేసినా మరొకరు మంచి చేయకపోతారా అనే ఆశతో ప్రభుత్వాలను మారుస్తుంటారు. అలానే సంవత్సరం ముందు ఎపిలో ప్రభుత్వ మార్పిడి చేశారు. వై.యస్ ఆర్‌సిపిని తప్పించి తెలుగుదేశంకి పట్టంగట్టారు. అయితే వీరు ఒరగబెట్టిందేమీ లేదనిటాకి. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోలేదు. దాని ప్రస్తావనే లేదు.

- ఎమ్. రామారావు, హైదరాబాద్

### నిరుద్యోగులకు భృతి ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ప్రవేశ పెట్టనున్ననిరుద్యోగ భృతి పథకంలో అర్హులందరికీ నిరుద్యోగ భృతి పంపిణీ చేయాలి.ఉన్నత విద్య చదివిన అరవైఏళ్లలోపు నిరుద్యోగులు ఎందరో ఉన్నారు.కనీసం ఐదు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తే బాగుంటుంది. కాలయాపన చేయకుండా వెంటనే అందివ్వాలి.

- ఎన్. బాషా, నెల్లూరుజిల్లా

### కట్నం వేధింపులను ఆపలేమా?

కట్నం అనే బాధకరమైన సంస్కృతి భారత సమాజానికి ఇంకా సమాజానికి ఒకతీవ్రమైన జాడ్యంగా నిలవడం బాధాకరం. తెలంగాణ బాసరమండలంలోని దొండపూర్‌గ్రామంలో మాధవి ఆత్మహత్య సంఘటన యావత్ సభ సమాజానికి ఒక మరిచిపోలేని ఘటనగా నిలిచింది. వివాహానంతరం భర్త మద్యపు అలవాట్లు, అత్తింటి నిరంతర వేధింపులు ఆమె జీవితాన్ని నరక యాత్రలోకి నెట్టాయి. ఈ సంఘటన మహిళల భవిష్యత్తుకే కాదు, సమాజ మానవతాకే హెచ్చరిక. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కాపాడాల్సిన చట్టాలు అనేకం ఉన్నప్పటికీ, అవి అమలులో విఫలమవుతున్నవి. బాధితుల కోసం వేగవంతమైన, సమర్థవంతమైన రక్షణ అందడం లేదు. ప్రతి జిల్లా, మండలంలో ప్రత్యేక విచారణ కేంద్రాలు ఉండాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటికాలంలో చిన్నపిల్లల చేతుల్లోకూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి.చదువుకోడానికి, ఆటల కోసం అని మొద లైన ఈ అలవాటు క్రమంగాహానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడంవల్ల కంటిచూపు తగ్గిపోవడం, నిద్రసరిగా లేకపోవడం,శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్ మరియు వీడియోల తో సమయం వృథా అవ్వడంతో చదువుపై దృష్టి తగ్గి పోతోంది. స్నేహితులతో ఆడుకోవడం, మాట్లాడడం తగ్గి పిల్లలు ఒంటరిగా మారుతున్నారు.అందుకే తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వాడకాన్ని పరిమితం చేసి, పర్యవేక్షణలో ఉంచాలి. పిల్లలకు ఎప్పుడుపడితే అప్పుడు మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా కట్టుదిట్టం చేయాలి.

-పి. రాజేష్, నల్గొండ జిల్లా

### మద్యాన్ని నిషేధించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చేజనం ఆమార్గం గుండా వస్తారు. మద్యం సేవకులు మోతాదు ఎక్కువై ఇతరులతో ఘర్షణలకు దిగుతున్నారు. కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోయి అక్కడే పడుకుంటున్నారు. కుటుంబాల ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినా దుకాణ దార్లు ఏమి చేయలేకపోతున్నారు. ఇకపై కొత్త షాప్‌లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

-బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)





# నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి

## ఎంపి అపరాజితా సారంగి నేతృత్వంలో 31మందితో కమిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 13:** రాజకీయాల్లోకి నేర చరిత్ర కలిగిన వారికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళంకిత మంత్రుల తొలగింపు కోసం పార్లమెంటులో బిల్లును తీసుకువచ్చింది. దీని ప్రకారం ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఎవరైనా సరే తీవ్రమైన నేరపూరిత కేసుల్లో నెల రోజులు అనగా వరుసగా 30 రోజులు జైల్లో గడుపుతున్న వారిని తొలిగించేందుకు ఈ బిల్లును తీసుకు వచ్చింది. ఈక్రమంలో ఈ బిల్లును సమీక్షించేందుకు ఽతాను లోక్‌సభ సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని బుధవారం నాడు ఏర్పాటు చేసింది. దీనికి బీజేపీ మహిళా ఎంపి అపరాజితా సారంగి సారథ్యం వహిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో వెల్లడించింది. తీవ్రమైన నేరాల్లో జైల్లో ఉన్న వారిని పదవులు నుంచి తొలగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 130వ రాజ్యాంగ సవరణ బిల్లుకు కిందకు వస్తుంది. దీనితో పాటు కేంద్రం మరో రెండు బిల్లులను కూడా చేసింది. అవి జమ్మూ, కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ(సవరణ)బిల్లు-2025, కేంద్ర పాలిత ప్రభుత్వాల(సవరణ)బిల్లు- 2025లను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బిల్లులను సమీక్షించేందుకు గాను లోక్‌సభ జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసింది. దీనిలో మొత్తంగా 31 మంది సభ్యులు ఉన్నట్లు లోక్‌సభ బుధవారం ప్రకటించింది. అయితే ప్రతిపక్ష పార్టీలు ఈ కమిటీని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడమే కాక బహిష్కరించాయి కూడా. నలుగురు విపక్ష పార్టీల సభ్యులకు కమిటీలో చోటు కల్పించారు. ఈ మొత్తం 31 మంది సభ్యుల్లో ఒక నామినేట్ సభ్యుడు సహా కాషాయ పార్టీ నుంచి 15 మంది ఉన్నారు. అలానే ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీల నుంచి 11 మందికి అవకాశం ఇచ్చారు. మిగిలిన సభ్యులను ప్రతిపక్ష పార్టీల నుంచి తీసుకున్నారు. వీరిలో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, వైసీపీ నుంచి నిరంజన్ రెడ్డి, అకాలీదళ్ పార్టీ నుంచి హర్‌సిమ్రత్ బాదల్, ఎన్సీపీ-ఎస్పీ పార్టీ నాయకురాలు సుప్రియా సూలేలను కూడా సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ ప్యానెల్‌లో తాము చేరబోమని కాంగ్రెస్ పార్టీతో పాటు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బిజూ జనతాదళ్ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి.



# శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపోండి!

## వలస కార్మికులపై యుఎస్ ఆర్థిక సలహాదారు బెస్సెంట్ అక్కసు

**వాషింగ్టన్,నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్1బీ వీసాల విషయంలో యూటర్న్ తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన వలస కార్మికుల గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. అమెరికా పారిశ్రామిక సెక్టార్‌తో పాటు రక్షణ రంగంలో పురోగతి సాధించాలంటే నైపుణ్యం ఉన్న కార్మికులను విదేశాల నుంచి అమెరికాకు రప్పించాలని అయితే, అది పరిమిత స్థాయిలో ఉండాలని అన్నారు. కానీ వీటిపై తాజాగా ట్రంప్ ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ నీళ్లు చల్లారు. ట్రంప్ తీసుకు రాబోతున్న కొత్తి విధానం నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్ ప్రయత్నమేనని అభివర్ణించారు. దశాబ్దాల ఔట్‌సోర్సింగ్ తర్వాత అమెరికన్ తయారీ రంగాన్ని తిరిగి నిర్మించడం ఈ విధానం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యాలు కలిగిన విదేశీ కార్మికులను మూడు, ఐదు లేదా ఏడు సంవత్సరాల పాటు అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి దేశంలోకి తీసుకురావాలని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఆ తర్వాత వారు ఇంటికి వెళ్లిపోవచ్చు, అప్పుడు అమెరికన్ కార్మికులు ఆ స్థానాలను భర్తీ చేస్తారని బెస్సెంట్ పేర్కొన్నారు. విదేశీ కార్మికులు అమెరికన్ల ఉద్యోగాలను లాక్కుంటారనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు.

ఇకపై విదేశీ నిపుణులు వచ్చి అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపోతారని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగానే బెస్సెంట్ ట్రంప్ పరిపాలన ఆర్థిక ఎజెండాను కూడా ప్రస్తావించారు. సంవత్సరానికి 1,00,000 డాలర్ల కంటే తక్కువ సంపాదించే కుటుంబాలకు సుంకాల ద్వారా వచ్చే డబ్బుల్లోంచి 2,000 వేల డాలర్లు అందించబోతున్నట్లు వివరించారు. బలమైన వాణిజ్య విధానాల ప్రయోజనాలు మధ్యతరగతి కుటుంబాలకు కూడా అందేలా చూడటంలో ఇది భాగమని ఆయన స్పష్టం చేశారు.

# ఖైదీల రెమిషన్ విడుదలలో విఫలమైన రాష్ట్రాలు

## ఐదు రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఖైదీల ముందస్తు విడుదల (కమిషన్) విధానాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైన ఐదు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు చివరి అవకాశం ఇచ్చింది. అస్సాం, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు రెండు నెలల్లోగా ఈ విధానాలను సంపూర్ణంగా అమలు చేయాలని గురువారం గడువు విధించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం.. బెయిల్, రెమిషన్ విధానాలకు సంబంధించిన సమస్యలపై సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం స్ట్రాటజీ ఫర్ గ్రాంట్ ఆఫ్ బెయిల్ కేసులో ఈ ఆదేశాలు జారీ చేసింది. లిజ్ మాథ్యూ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈ ఐదు రాష్ట్రాలు తమ ముందస్తు విడుదల విధానాలను, నిబంధనలను ఇంకా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వాల తరఫున చేసిన విజ్ఞప్తిని అంగీకరిస్తూ, చివరి అవకాశంగా, ఈ ఐదు రాష్ట్రాలు పూర్తిస్థాయిలో నిబంధనలు పాటించేందుకు ఈ ఉత్తర్వుల తేదీ నుంచి రెండు నెలల సమయం ఇస్తున్నామని ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేరళ పాక్షికంగానే నిబంధనలు అమలు చేసిందని పేర్కొన్న కోర్టు, ముందస్తు విడుదల అభ్యర్థనలను తిరస్కరించినప్పుడు కారణాలను తప్పనిసరిగా వెల్లడించేలా చట్టపరమైన సవరణ చేసేందుకు నాలుగు నెలల గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలకమైన సూచన చేసింది. ఒక ఖైదీ ముందస్తు విడుదలకు అర్హత సాధించడానికి కనీసం ఆరు నెలల ముందే అతని కేసును రాష్ట్ర ప్రభుత్వాలు సమీక్షించాలని ఆదేశించింది. దీనివల్ల అర్హత పొందిన తర్వాత కూడా ఖైదీలు అనవసరంగా జైలులో గడపాల్సిన పరిస్థితిని నివారించవచ్చని అభిప్రాయపడింది. ఈ కేసులో మరో ముఖ్యమైన ఆదేశాన్ని సుప్రీంకోర్టు జారీ చేసింది. రెమిషన్ విధానాల అమలు పురోగతిని ఆయా రాష్ట్రాల హైకోర్టులు పర్యవేక్షించాలన్న లిజ్ మాథ్యూ సూచనను అంగీకరించింది. సంబంధిత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు సుమోటోగా రిట్ పిటిషన్ నమోదు చేసి, ఆ తర్వాత ఒక డివిజన్ బెంచ్‌ను ఏర్పాటు చేసి రెమిషన్, ముందస్తు విడుదల విధానాల అమలును పర్యవేక్షించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

## నేటి ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం - విజయోత్సవ ర్యాలీలపై ఇసి నిషేధం - 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 13:** బీహార్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 8గం.లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. సాయంత్రం 5గంటల కల్లా తుది ఫలితాలు వెలువడనున్నాయి. బీహార్‌లోని 243 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మైక్రో అబ్జర్వర్‌తో కూడిన 4,372 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు సిఇఓ వినోద్ సింగ్ గుంజియల్ తెలిపారు. కౌంటింగ్ కోసం దాదాపు 18వేల మందికి పైగా ఆయా అభ్యర్థులు తమ ఏజెంట్లును నియమించు కున్నారని వివరించారు. పోలీసులు, పారా మిలిటరీ బలగాలతో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు డిజిపి వినయ్ కుమార్ తెలిపారు. చెనారి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిపై ఫిర్యాదులు రావడంతో అతడిని కౌంటింగ్ ప్రక్రియతో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల నుంచి తప్పించినట్లు సిఇఓ వినోద్ సింగ్ తెలిపారు. బీహార్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67.13శాతం ఓటింగ్ నమోదు కావడంతో చరిత్ర సృష్టించింది. భారత ఎన్నికల సంఘం ప్రకారం, 1951 తర్వాత బీహార్‌లో ఇదే అత్యధికం. 62.98శాతం మంది పురుషులు, 71.78శాతం మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకుని మరో రికార్డు సృష్టించారు. రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఏ ఒక్క బూత్‌లోనూ రీపోలింగ్‌కు అవకాశం లేకుండా చాలా ప్రశాంతంగా ఈసారి ఎన్నికల ప్రక్రియ ముగియడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ఫలితాలపై అధికార ఎన్‌డిఏ, విపక్ష మహాఘట్ బంధన్ గెలుపు ధీమాతో ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ మాత్రమే అధికార ఎన్‌డిఏ వైపు మొగ్గు చూపాయి. అత్యంత ప్రాముఖ్యమున్న తొమ్మిది సంస్థల ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం 243 సభ్యుల అసెంబ్లీలో ఎన్‌డిఏ సరాసరి 147 స్థానాలు విజయం సాధించనుంది. ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఏ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నాయకులు తిరస్కరించారు. ఎగ్జిట్ పోల్స్‌ను నకిలీవిగా జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ అభివర్ణించారు. మరి బీహార్ ఓటరు తీర్పు ఎటు వైపు ఉంటుందో వేచిచూడాలి.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పాట్నాలో నవంబర్ 16 వరకు మోడల్ ప్రవర్తనా నియమావళి పొడిగించారు. విజయోత్సవ ర్యాలీల పై నిషేధం విధించారు. ఢిల్లీ పేలుడుతో అప్రమత్తమైన కేంద్ర ఎన్నికల సంఘం, బీహార్ అధికార యంత్రాంగం.. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**8 అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు కూడా:** ఆరు రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతంలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈనెల 11న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం 8 గం.లకు ప్రారంభం కానుంది. జమ్మూకాశ్మీర్‌లోని బుద్గామ్, నగ్రోటా, అంటా(రాజస్థాన్), నుపాడ(ఒడిశా), జూబ్లీహిల్స్ (తెలంగాణ),

డంపా(మిజోరం) ఘట్‌శీల్ (జార్ఖండ్), టర్న్‌టరన్(పంజాబ్) నియోజక వర్గాల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పు వెలువడనుంది.

అధికార పార్టీకి అనుకూలమా? ప్రతిపక్ష పార్టీకి అందలమా? అన్నది ఉదయం 10గంటలకల్లా తేలిపోనుంది.

# ఢిల్లీలో బస్సు పేలడంతో ఉద్రిక్తత



**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఢిల్లీలోని రాడిసన్ హోటల్ వద్ద గురువారం ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. దీంతో మరో పేలుడు జరిగిందని జనం వణికిపోయారు. ఓ మహిళ ఫోన్ చేయడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి. వాహనాల రాకపోకలను దారిమళ్లించి ఘటనా స్థలంలో క్షుణ్ణంగా పరిశోధించగా బస్ టైర్ పేలడం వల్లే భారీ శబ్దం వచ్చిందని తేలింది. దీంతో స్థానికులతో పాటు పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మీడియాకు ఓ స్టేట్ మెంట్ విడుదల చేశారు. గురువారం ఉదయం ఓ మహిళ ఎమర్జెన్సీ నెంబర్ కు కాల్ చేసింది. తాను గురుగ్రామ్ వెళుతుండగా మహిపాల్ పూర్ ఏరియాలోని రాడిసన్ హోటల్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించిందని తెలిపింది.

దీంతో తమ సిబ్బంది, ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, అక్కడ ఎలాంటి అనుమానాస్పద ఘటన జరిగినట్లు కనిపించలేదని చెప్పారు. స్థానికులను, వాహనదారులను ఆరా తీయగా ఓ గార్డు అసలు విషయం వెల్లడించాడని తెలిపారు.

# సంపన్నుల సరదా.. రూ. కోట్లు ఇచ్చి మనుషుల వేట!



**సరాయెవో, నవంబరు 13:** యుద్ధంతో అల్లాడుతోన్న ప్రజలపై కనికరం చూపాల్సింది పోయి.. కొందరు సంపన్నులు అరాచకానికి పాల్పడ్డారు. సరదా కోసం భారీగా సొమ్ములు వెచ్చించి మరీ అమాయక పౌరులను వేటాడి చంపారు. దాదాపు మూడు దశాబ్దాల కిందట బోస్నియాలో చోటుచేసుకున్న ఈ నరమేధం తాజాగా బయటపడింది. దీంతో ఆ సంపన్నులపై ఇటలీ దర్యాప్తు చేపట్టింది. 1992-95 మధ్య బోస్నియాలో జరిగిన యుద్ధం.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా చరిత్రలోనే అత్యంత హింసాత్మక సాయుధ ఘర్షణగా నిలిచింది. 1992 ఆరంభంలో బోస్నియా-హెర్జెగోవినాను గణతంత్ర ప్రాంతంగా అంతర్జాతీయ సమాజం గుర్తించింది. దీన్ని వ్యతిరేకించిన 'బోస్నియా సెర్బ్స్' తన దళాలతో కలిసి బోస్నియా రాజధాని సరాయెవో నగరాన్ని ఆక్రమించి తమ నియంత్రణలోకి తీసుకున్నాయి. దాదాపు మూడేళ్లకు పైగా జరిగిన ఈ యుద్ధంలో 11 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ యుద్ధం సమయంలో కొందరు ఇటలీ దేశస్థులు అత్యంత దారుణాలకు పాల్పడ్డారని తాజాగా పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. వీరు డబ్బులిచ్చి సరాజెవో వీధుల్లో పౌరులను కాల్చి చంపినట్లు పేర్కొన్నాయి. 'స్నైపర్ టూరిజం' పేరుతో జరిగిన ఈ అరాచకాన్ని బోస్నియా సెర్బ్స్ దళాలు వెనకుండి నడిపించాయని తెలిపాయి. ఇటలీకి చెందిన సంపన్నులను సరాజెవో చుట్టూ ఉన్న కొండల ప్రాంతాలకు ఈ దళాలే తరలించాయట. అక్కడ వీరు స్నైపర్ తుపాకులతో అమాయకులను వేటాడి చంపినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఆ సంపన్నులు లక్ష యూరోల వరకు (దాదాపు రూ. కోటి) వరకు చెల్లించారట. మనిషి బట్టి ఈ వేటకు నిర్ణయించారని, చిన్నారులైతే ఎక్కువ మొత్తం ఇచ్చే వారిని ఆ కథనాలు వెల్లడించాయి. వృద్ధులను ఉచితంగా వేటాడేందుకు దళాలు అనుమతించాయని తెలిపాయి. బోస్నియా యుద్ధం సమయంలో విదేశీయులు స్నైపర్ టూరిజానికి పాల్పడినట్లు గతంలోనే అనేకసార్లు కథనాలు వచ్చాయి. దీంతో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఎజియో గవాజెనీ కొన్నేళ్ల కిందట నివేదిక తయారుచేశారు. అయితే, అందుకు తగిన ఆధారాలు లేకపోవడంతో దాన్ని పక్కనబెట్టారు. ఈ క్రమంలోనే 2022లో స్లోవేనియా దర్శకుడు ఒకరు 'సరాయెవో సఫారీ' పేరుతో డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేశారు. దీన్ని చూసిన తర్వాత ఎజియో గవాజెనీ మళ్లీ తన పరిశోధనలు ప్రారంభించారు. బోస్నియా సెర్బ్ మిలిటరీ అధికారి సహా పలువురి నుంచి వాంగ్మూలాలను సేకరించి వాటి ఆధారాలతో నివేదిక రూపొందించారు. దాన్ని ఇటలీ దర్యాప్తు అధికారులకు సమర్పించారు. ఆయన పెట్టిన కేసు ఆధారంగా తాజాగా దీనిపై మిలాన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ కథనాలు ఇటలీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# సైన్యాధ్యక్షుడికే సర్వాధికారాలు

## పాక్‌లో సైనిక పెత్తనానికి చట్టబద్ధత

**ఇస్లామాబాద్, నవంబరు 13:** పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడికి అపరిమిత అధికారాలు కట్టబెడుతూ, అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు అధికారాలను పరిమితం చేస్తూ రూపొందించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు పాక్ పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం దేశంలో ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను "చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్" అనే నూతన పదవిలో నియమించనున్నారు. ఈ హోదాతో ఆయనకు ఆర్మీతో పాటు నౌకాదళం, వాయుసేనపై కూడా పూర్తిస్థాయి అధికారాలు లభిస్తాయి. త్రివిధ దళాలపై సైన్యాధిపతికి అధికారికంగా కమాండ్ ఇవ్వడం ఇదే తొలిసారి. అలాగే ఈ చట్టంలోని నిబంధనలు మరింత వివాదాస్పదంగా మారాయి. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా అసిమ్ మునీర్ తన ర్యాంకును కొనసాగిస్తారు. ఆయనకు జీవితకాలం పాటు చట్టపరమైన విచారణల నుంచి పూర్తిస్థాయి రక్షణ కల్పించనున్నారు.



# ప్రతి కాశ్మీరీ ఉగ్రవాదికాదు

**అందరినీ ఒకే కోణంలో చూడవద్దు**

**జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా**

**శ్రీనగర్, నవంబరు 13:** ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్ము కాశ్మీరలోని కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుందని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారని అన్నారు.

## సంక్షిప్తంగా..

### మాదక ద్రవ్యాల నుంచి కాశ్మీర్‌కు విముక్తి కలగాలి: శ్రీశ్రీరవిశంకర్



**న్యూఢిల్లీ, నవంబర్ 13:** మాదక ద్రవ్యాల నుంచి కశ్మీర్ విముక్తి పొందేలా అందరూ కృషి చేయాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హింస లేని సమాజం, వ్యాధి లేని శరీరం, గందరగోళం లేని మనస్సు, దుఃఖం లేని ఆత్మ తన కల అని చెప్పారు. ఇవి ప్రతి ఒక్కరి జన్మహక్కు అన్నారు. ఈ నెల 11న జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ బక్షి స్టేడియంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ఎడ్యూ యూత్ డ్రగ్ ఫ్రీ కశ్మీర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 కళాశాలలు, 4 విశ్వవిద్యాలయాల నుంచి సుమారు 20వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వారందరితో రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు.

### బంగ్లాదేశ్‌లో మళ్లీ చెలరేగిన హింస



**ఢాకా, నవంబరు 13:** బంగ్లాదేశ్‌లో మరోసారి హింస చెలరేగింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు గానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో ఈ నెల 17న తీర్పు వెలువడనుంది. ఈ తీర్పు రానున్న సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయి. గత పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం రాజధాని నగరం ఢాకాలో భద్రత పెంచింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) చుట్టూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు. హసీనా పార్టీ అవామీ లీగ్ ఢాకాలో లాక్‌డౌన్‌కు పిలుపునిచ్చింది. దాంతో గురువారం పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు. రాజధాని నగరంలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేస్తున్నారు.

### ఢిల్లీ పేలుళ్లకు మద్దతిస్తూ పోస్టులు! అసోంలో 15 మంది అరెస్టు



**గువాహతి, నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుళ్ల ఘటన దేశవ్యాప్తంగా విషాదం నింపగా, కొందరు మాత్రం దీనిపై పైశాచిక ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పేలుళ్లకు సంబంధించి సోషల్ మీడియాలో అనుచిత, అవమానకరమైన పోస్టులు పెట్టిన వారిపై అసోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రాష్ట్రవ్యాప్తంగా 15 మందిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్వయంగా వెల్లడించారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

ఈ విషాద ఘటనను కీర్తిస్తూ పోస్టులు పెట్టిన వారిపై అసోం పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఈ ఉదయం సీఎం హిమంత బిశ్వ శర్మ ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ పేలుళ్లపై అవమానకరమైన పోస్టులు పెట్టినందుకు అసోంలో ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేశాం. నిన్న రాత్రి ఆరుగురిని అరెస్టు చేయడంతో ఈ సంఖ్య 15కి చేరిందని ఆయన తెలిపారు.

### మాస్కులు కూడా సరిపోని తీవ్రస్థాయిలో ఢిల్లీ కాలుష్యం

**న్యూఢిల్లీ,నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉంది. ఇప్పటికే గ్రాప్ 3 స్థాయిని దాటిపోవడంతో పగటిపూట 11 గంటలు దాటుతున్నా మంచుతో రోడ్లన్నీ తడిసిపోతున్నాయి. వాహనాల రాకపోకలు కూడా కనిపించనిస్థాయిలో ఓపక్క మంచుకురుస్తుంటే వాహన కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ఈ నెల మొదటి వారంనుంచి కూడా రాజధాని నగరంలో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో పెరిగింది. పొరుగుననే ఉన్న హర్యానా, పంజాబ్‌సరిహద్దుల్లో రైతులు వరిదుబ్బులు కాల్చడంవల్లనే కాలుష్యం పెరుగుతోందని చెప్పినప్పటికీ వాహన కాలుష్యమే అధికంగా ఉందని తెలుస్తోంది. రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. కొన్ని రోజులుగా గాలి నాణ్యత సూచిక 400కిపైనే నమోదవుతోంది. దీంతో రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య పరిస్థితిని చాలా తీవ్రమైనదిగా అభివర్ణించింది. వాయు కాలుష్య తీవ్రతకు మాస్కులు కూడా సరిపోవని వ్యాఖ్యానించింది.

# 43రోజుల షట్‌డౌన్ ముగింపు!

## ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం



**వాషింగ్టన్, నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ముగిసింది. అమెరికా చరిత్రలోనే అత్యధికంగా 43 రోజుల పాటు కొనసాగిన ఈ షట్‌డౌన్‌కు ముగింపు పలుకుతూ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి కీలకమైన ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై సంతకం చేశారు. రిపబ్లికన్ల ఆధ్వర్యంలో ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు 222, 209 ఓట్ల తేడాతో ఆమోదం లభించిన కొద్ది గంటల్లోనే అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. దీనికి మూడు రోజుల ముందే సెనేట్ కూడా ఆమోదముద్ర వేసింది. సుదీర్ఘ ప్రభుత్వ ప్రతిష్టంభన ముగియడంతో ట్రంప్ వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో రిపబ్లికన్ల సమక్షంలో మాట్లాడుతూ మేము ఎన్నటికీ బలవంతపు వసూళ్లకు లొంగిపోమనే స్పష్టమైన సందేశాన్ని పంపిస్తున్నామని వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనతో అక్కడి రిపబ్లికన్ చట్టసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఫెడరల్ నిధులకు సంబంధించిన బిల్లుకు సెనేట్‌లో ఆమోదం దక్కకపోవడంతో సెప్టెంబర్ 30వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రభుత్వ షట్‌డౌన్ మొదలైంది. డెమొక్రాట్లు తమ వైఖరిని మార్చుకోకపోవడంతో రిపబ్లికన్లకు కంట్రోల్ ఉన్నా సెనేట్‌లో బిల్లును పాస్ చేయించుకోలేకపోయారు. దీంతో నిరవధికంగా ప్రభుత్వ షట్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు వైట్‌హౌస్ తెలియజేసింది. ఈ రికార్డుస్థాయి షట్‌డౌన్ కారణంగా లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. షట్‌డౌన్ సమయంలో జీతం లేకుండా పని చేసిన ఫెడరల్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. విమానయాన రంగంపై ప్రభావం తీవ్రంగా పడింది.

# నా మనవరాలిది హత్య అని చెప్పినా వినలేదు

## దీని వెనుక మాజీ మంత్రి హస్తం ఉంది - మృతురాలు నాగ హారిక అమ్మమ్మ పార్వతి ఆరోపణ

తణుకు, నవంబర్ 13 (ప్రభాత వార్త) :తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ముళ్ళపూడి నాగ హారిక హత్య చేశారని ఎంత మొత్తుకున్నా అప్పట్లో పోలీసులు కనీసం పట్టించుకోలేదని మృతురాలి అమ్మమ్మ గజ్జరపు పార్వతి అన్నారు కేవలం అప్పటి మంత్రి ఒత్తిడితోనే పోలీసులు కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. గురువారం తణుకులో ఎమ్మెల్యే రాధాకృష్ణతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. నేరచరిత్ర కలిగిన తన అల్లుడు ముళ్ళపూడి శ్రీను, రెండో భార్య ముళ్ళపూడి రూపా కలిసి తన మనవరాలిని అత్యంత క్రూరంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆస్తి కోసమే తన మనవరాలిని పొట్టన పెట్టుకున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. అంతకుముందు 2003లో సైతం నాగ హారిక తల్లి, తన కూతురు వసంతను సైతం భర్త ముళ్ళపూడి శ్రీను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని చెప్పారు. అయితే నాగ హారికకు వచ్చే ఆస్తిపై కన్నేసిన సవతి తల్లి ముళ్ళపూడి రూప, భర్త ముళ్ళపూడి శ్రీను కలిసి ఆమె తలపై కొట్టి ఆపై పెట్రోల్ పోసి తగలబెట్టారని గుర్తు చేశారు. ఇది హత్య అని చెబుతున్నప్పటికీ అప్పటి సీఐ ఆంజనేయులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారని అన్నారు. దీని వెనుక అప్పటి మంత్రి ఒత్తిడితో పోలీసులు కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫోరెన్సిక్ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టు కేవలం హత్య అని




నిర్ధారించడంతో పోలీసులు నిందితులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే మూడేళ్ల పాటు తమను మానసిక క్షోభకు గురిచేసిన అప్పటి సీఐ ఆంజనేయులు, మాజీ మంత్రి పై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# గీత దాటితే తప్పదు.. దండన

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

భీమవరం. ప్రభాతవార్త : గురువారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ, చేపట్టవలసిన చర్యలు, అక్రమణాల తొలగింపు, ఐరాడ్ వెబ్సైట్లో యాక్సిడెంట్ డెత్ కేసులు నమోదు, తదితర అంశాలపై పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్, రవాణా శాఖల అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. తొలుత భీమవరం పట్టణంలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, తీసుకోవలసిన చర్యలపై భీమవరం డిఎస్పి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ప్రధానంగా డిఎన్ఆర్ కాలేజ్ రోడ్డు, టౌన్ హాల్ రోడ్డు, ఆర్టీసీ డిపో వద్ద బైపాస్ రోడ్డు మూడు రోడ్లు నిర్మాణంలో ఉండటం కారణంగా పట్నంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉందని తెలిపారు. మొత్తం ట్రాఫిక్ అంతా భీమవరం ప్రధాన రహదారుల నుండే వెళ్లవలసి వస్తున్నదని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ఎంతో విలువైనవని, ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు చేపట్టవలసిన చర్యలలో ఎట్టి పరిస్థితిలో రాజీ పడవద్దని పోలీస్ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా చర్యల్లో లోటుపాట్లు కారణంగా ఎంతోమంది ప్రజలు, విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న మార్పులతో రహదారుల భద్రత పెంచవచ్చని సూచించారు. ప్రస్తుతం భీమవరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న మూడు రోడ్లను డిసెంబర్ 15 నాటికి కచ్చితంగా పూర్తిచేసి అందుబాటులో తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ లోపుగా ట్రాఫిక్ నియంత్రణకు అనువైన పద్ధతులను అమలు చేస్తూ, కళాశాలలు, పాఠశాలల బస్సు రూట్స్ లో కొంత మార్పు తీసుకురావాలని సూచించారు. రోడ్డుకు ఇరుపక్కల హాకర్స్ తోపుడుబండ్లకు భీమవరం పట్టణంలోని ఒక ప్రాంతాన్ని చూపించి అన్నీ ఒక చోట ఉండి వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రోడ్డు ఇరువైపులా మార్జిన్ లో టూ వీలర్స్ పార్కింగ్, షాపుల వారి వస్తువుల ప్రదర్శన పూర్తిగా నియంత్రించాలని, దీనికి సంబంధించి పర్యవేక్షణకు పోలీస్, మున్సిపల్ అధికారులు సిబ్బందితో టీం లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. భీమవరంలో నానాటికి పెరుగుతున్న రద్దీ, ఇరుకైన మార్గాల కారణంగా తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, వాహనదారులు కూడా ట్రాఫిక్ నియమ, నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. అడ్డదిడ్డంగా ప్రయాణించడం వలన మరింత రద్దీని మనమే సృష్టిస్తున్నామని ఇది సరైనది కాదని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, నో హెల్మెట్, ట్రక్కులు ఓవర్ స్పీడ్ కచ్చితంగా నియంత్రించడంతోపాటు, ఫైన్ లు కూడా వేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాలతో పాటు, హైవేలలో కూడా రోడ్డు మార్జిన్లలో వివిధ రకాల షాపులు ఎప్పటి వలన ట్రాఫిక్ అంతరాయం, రవాణా భద్రతకు విఘాతం కల్పిస్తున్నాయని వీటిని కూడా కచ్చితంగా తొలగించాల్సిందేనని ఆదేశించారు. భీమవరం పట్టణంలో టూ టౌన్, త్రి టౌన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వన్ టౌన్ లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రారంభించాల్సి ఉందన్నారు. ప్రతి పాఠశాల బస్సు, ట్రక్కు, ఆర్టీసీ బస్సులపై పెద్ద అక్షరాలతో "నా డ్రైవింగ్ లో లోపం ఉందా " అని రాయించడంతోపాటు, లోపం ఉంటే ఈ నెంబర్ కు కాల్ చేయండి అని కూడా వ్రాయించాలన్నారు. హైవేలపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం



చేయాలన్నారు. ట్రక్ డ్రైవర్లు రాష్ డ్రైవింగ్ తో కనిపిస్తే పోలీస్, రవాణా శాఖ అధికారులే జవాబుదారులన్నారు. రోడ్డు యాక్సిడెంట్లు కారణంగా మరణించిన వివరాలను ఎప్పటికప్పుడు ఐరాడ్ వెబ్సైట్లో అప్డేట్ చేయాలని, పెండింగ్ డేటాను వెంటనే అప్డేట్ చేసి నివేదిక సమర్పించాలన్నారు. నడింపల్లి లో డ్రైనేజీ అక్రమణాల కారణంగా నీరు గ్రామంలోనికి చొచ్చుకొస్తున్నదని ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారని, వెంటనే అక్రమ అక్రమణాలను తొలగించాలని ఆదేశించారు. పాలకొల్లు, తణుకు పట్టణాల్లో సంబంధిత ఎస్ హెచ్ ఓ లు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన అంశాలను ఆర్ అండ్ బి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అంతట ట్రాఫిక్ కు అంతరాయం లేనివిధంగా తీసుకుని చర్యలకు జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందని, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణాన్ని కల్పించే బాధ్యత మీరు తీసుకోవాలని రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులకు నొక్కి చెప్పారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి జిల్లాలో జనవరి నుండి నవంబర్ వరకు జరిగిన రోడ్డు యాక్సిడెంట్లు, తదితర వివరాలను సమావేశంలో వివరించారు. రోడ్డు భద్రతకు కట్టదుట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి టీం వర్క్ గా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భీమవరం డివిజన్ డిఎస్పీ ఆర్.జయసూర్య, తాడేపల్లిగూడెం డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి,బి ఆర్ అండ్ బి ఎస్.ఇ శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్ఎండి కృష్ణారావు, 216 నేషనల్ హైవే పిడి బి శ్రీనివాస్, ఆర్ అండ్ బి 165 హైవే డిఈ ఎన్.శ్రీనివాసరావు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ కళ్యాణ చక్రవర్తి, తహసిల్దార్ రావి రాంబాబు, జిల్లాలోని ఇతర ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చెన్నై నుంచి వంకాయలు...

### కేరళ నుంచి మామిడికాయలు
### ఏ కూరగాయలైన 100 పైనే
### ఉల్లి ఒక్కటే చవక

ప్రభాతవార్త నరసాపురం : కూరగాయలకు పెట్టింది పేరుగా ఉన్న డెల్టాలో ఇప్పుడు కాయగూరలు దొరకడం లేదు. కార్తీక మాసం కావడంతో చాలామంది శాఖాహారులుగా ఉంటారు. మరోవైపు వరదలు తుఫాను కారణంగా కాయగూరలు పండే ప్రాంతాలు ముంపు వారిని పడ్డాయి. ముఖ్యంగా లంకల్లో ఉద్యాన సాగు నాశనం అయిపోయింది. వంగనారు బీర దోస పాదులు బెండ దొండ మొత్తం కుళ్లిపోయాయి. దీంతో డెల్టా



లోనే కాయగూరలను దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వంకాయలు, చెన్నై నుంచి వస్తున్నాయి. మామిడికాయలు కేరళ నుంచి వస్తున్నాయి. బెండకాయలు చిక్కుడుకాయలు సుధూరు జిల్లాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. స్థానికంగా తోటకూర ములక్కాయ ఆనబ చింతకాయలు మాత్రమే దొరుకుతున్నాయి. యాపిల్ కమలాఫలాలు వలె కాయగూరలు కూడా ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించుకునే



పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతంలో పండే పెన్నాడ వంకాయకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. ప్రస్తుతానికి అక్కడ కూడా పంట లేదు. ఈ కారణంగా కాయగూరలను ఇతర రాష్ట్రాల నుంచి ఎదురు జిల్లాల నుంచి డెల్టా వాసులు దిగుమతి చేసుకుంటున్నారు. ఇక ధర అంటారా కిలో 100 పైనే మరి ప్రస్తుతం ఒక ఉల్లిపాయలు 20 రూపాయలకు దొరుకుతున్నాయి. వాస్తవానికి గతంలో ఉల్లిపాయలు ఈ సీజన్లో కిలో 100 నుండి 200 వరకు అమ్మిన రోజులు లేకపోలేదు. ప్రస్తుతానికి ఆ పరిస్థితి లేదు. టమాటా సైతం కిలో 80 రూపాయలు పలుకుతోంది.

# కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించాలి

## - రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపల్ - చలపతిరావు ఆదేశం

ఏలూరు, నవంబర్, 13 : ప్రభాతవార్త : కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపుల్ కన్జర్వేటర్ డా. పి . వి. చలపతిరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపుహాలులో రాష్ట్ర అటవీశాఖ అదనపు ప్రిన్సిపుల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అటవీ,




రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కొల్లేరు అభయారణ్యం, సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యం లో కొన్ని అంశాలపై నివేదికలు కోరిన అంశాలపై అధికారులతో డా. చలపతిరావు సమీక్షించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను అభయారణ్యం రూపొందించినప్పుడు ఉన్న రికార్డులతో ప్రస్తుతం ఆధునిక లిడార్ సర్వే టెక్నాలజీ ద్వారా గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో జిరాయితీ, డి.ఫారం పట్టా భూములు వివరాల తో పాటు , ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సుప్రీం కోర్ట్ నియమించిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యం పై కొన్ని అంశాలపై నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించిందని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిపై నివేదికలను వెంటనే సమర్పించాలని డా. చలపతి రావు అధికారులను ఆదేశించారు. , కొల్లేరు ప్రాంతంలో నీటి నిర్వహణకు బాధ్యత వహించే నీటిపారుదల శాఖ కొల్లేరు సరస్సు ప్రాంతం యొక్క వివరణాత్మక కాంటూర్ మ్యాప్లను అందించాలని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ ను డా. చలపతిరావు ఆదేశించారు. ఉప్పుటేరు సరిహద్దులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, దీనికరణంగా కొల్లేరుప్రాంతంలో వరదలను నియంత్రించేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి బి. విజయ, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ శేషుబాబు, ఎస్ఈ దేవప్రకాష్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్, డిపిఓ కె. అనురాధ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, అటవీ,రెవిన్యూ, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నాం

### - ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు ప్రభుత్వం అండ
### -బాధితులకు నిత్యావసరాలను అందజేసిన ఎమ్మెల్యే

తణుకు, నవంబర్ 13 ( ప్రభాత వార్త ): ఇటీవల వచ్చిన మొంథా తుఫాను ప్రభావాన్ని అధికారులు, కూటమి నాయకుల సమన్వయంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం తణుకు మండలం వేల్పూరు గ్రామంతో పాటు అత్తిలి మండలం శివపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుఫాను బాధితులకు నిత్యావసరాలను అందజేశారు. తణుకు నియోజకవర్గంలో మొత్తం 1250 కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి నిత్యావసరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. మొంథా తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేసిన నాటి నుంచి తణుకు నియోజకవర్గంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులతో పాటు కూటమి నాయకులను అప్రమత్తం చేసి ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేసి కూటమి ప్రభుత్వం ఒక సుపరిపాలన అందిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి పొరుగు దేశాలతో పాటు పురుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రం కావాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక్క వేల్పూరు గ్రామంలోనే సుమారు రూ. 100 కోట్లు మేర అభివృద్ధికి ఖర్చు చేశామని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో




మంత్రిగా ఉన్న కారుమూరి రైతులను దుర్భాషలాడిన ఘటనలు ఉన్నాయని చెప్పారు. అనంతరం తణుకు మండలంలోని 652 కుటుంబాలకు నిత్యవసరాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాట్రాయి మండలానికి కొత్త అంబులెన్స్

## - వార్తకు స్పందన

చాట్రాయి, నవంబరు 13, ప్రభాతవార్త : చాట్రాయి మండలానికి ఎట్టకేలకు కొత్త అంబులెన్స్ ను ప్రభుత్వం కేటాయించింది. చాట్రాయి మండలానికి అంబులెన్స్ లేక మూడు మాసాలు అంటూ ఇటీవల ప్రభాతవార్త ప్రచురించడంతో అధికారులు స్పందించారు. నిత్యం మర్మతులకు గురి అవుతూ ప్రజలకు ఆపద సమయంలో ఉపయోగపడటం లేదంటూ వెలుగులోకి తీసుకొచ్చిన విషయం విధితమే. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు చాట్రాయి మండలానికి నిత్యం మరమ్మతులు వచ్చే అంబులెన్స్ ను పక్కనపెట్టి కొత్త అంబులెన్స్ ను కేటాయించారు. అంబులెన్స్ లేని రోజుల్లో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. అంబులెన్సు కోసం ఫోన్ చేస్తే విస్సన్నపేట,చింతలపూడి మండలాల నుండి వచ్చేసరికి అత్యవసర పరిస్థితులు ప్రజలు




పడిన ఇబ్బందులు ఎన్నిన్నీ కావనే చెప్పాలి. ప్రజలు ఇబ్బందులను వెలుగులోకి తీసుకురావడంపై ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వార్తకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# సహకార సంఘాలు బలోపేతానికి అధికారులు కృషి చేయాలి...

భీమవరం నవంబర్ 13 ప్రభాతవార్త : 72వ అఖిలభారత సహకార వారోత్సవాలను జిల్లాలో నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న సందర్భంగా ప్రచార గోడపత్రికను గురువారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 72వ అఖిలభారత సహకార వారోత్సవాలను జిల్లాలో నవంబరు 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా సహకార రంగం యొక్క ప్రాముఖ్యతను, ప్రజాదరణను, కార్యకలాపాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు పాటు సహకార శాఖ ఆధ్వర్యంలో వివిధ వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సన్న, చిన్న కారు రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా కేంద్రం సహకార బ్యాంకు, సహకార సంఘాలు విస్తృత సేవలు అందించాలన్నారు. రైతులు, సభ్యులు అవసరాలను గుర్తించి సకాలంలో సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆత్మ నిర్భర్ భారత సాధకులుగా సహకార సంఘాలు




పనిచేయాలన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడ్డ సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్

## ఏసీబీ దాడులతో భయమ్ పట్టుకున్న సబ్ రిజిస్టర్లు

మొగల్తూరు నవంబర్ 13 (ప్రభాతవార్త) మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం లో ఇన్చార్జ్ సుబరిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బితీ శ్రీనివాసు ఢిల్లీ ఏసీబీ అధికారులు ముసుగులో మోస పోయారు. రాష్ట్రంలో ఇటీవల ఏసీబీ దాడులు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై పెరిగాయి. ఏకకాలంలో 12 కార్యాలయాలపై ఇటీవల దాడులు జరిపి కేసులు నమోదు చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. అటువంటి వారి వలలో చిక్కుకున్నారు మొగల్తూరు సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ ఏసీబీ అధికారులు మని మీ ఆఫీసు నందు మెరుపు దాడి చేయకుండా ఉండాలంటే, మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆందోళన చెందిన సబ్ రిజిస్టర్ శ్రీనివాస్, ఏసీబీ అధికారులు అంటూ చెప్పిన సైబర్ నేరగాళ్ల ఫోన్ నెంబర్ కు, ఫోన్ పే ద్వారా రెండు లక్షల రూపాయలు ఫోన్ పే చేశారు. అంతటితో ఆగని సైబర్ నెరగాళ్లు మరో లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన శ్రీనివాస్ ఏసీబీ అధికారులను సంప్రదించగా మేము కాదని తెలిపారు. మోసపోయానని తెలుసుకున్న సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ గురువారం మొగల్తూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మొగల్తూరు ఎస్సై నాగలక్ష్మి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.





# జీడి మామిడి. మొక్కలను అక్రమంగా నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## -వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలంమైసన్నగూడెం గ్రామంలోని సర్వే నెంబర్.120/2లో మామిడి మొక్కలను అక్రమంగా నరికారని తెలిసిన వెంటనే హుటా హుటీనా మైసన్నగూడెం ఆ భూమిలో పర్యటన చేశారు అక్రమంగా నరికేసిన 126 మొక్కలను జీడి మొక్కలను జామాయిల్ మొక్కలను చూసి వాపోయారు అనంతరం బాధితులతో కలిసి ఎంజీవరత్నం మాట్లాడుతూ గ్రామంలోని 120/2 సర్వే నంబర్లో నాలుగు ఎకరాల భూమిని గత పది సంవత్సరాలుగా పిల్లి పోతురాజు పిల్లి పోతురాజు పులపాకుల వీర్రాజు పిల్లి వెంకట జి సూర్య అను వీరు సాగు చేసుకుంటూ మామిడి జీడి మొక్కలను ఇటీవల వర్షాలకు జామాయిల్ మొక్కలను పెట్టుకుని. పెంచుతున్నారని ఆ భూమికి సంబంధించి గతం నుండి అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నారని భూమికి పట్టాలు ఇవ్వాలని న్యాయం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ అత్యంత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించగా సానుకూల తీర్పు వచ్చిందని రెవెన్యూ అధికారులు ఎంక్వయిరీ చేసి పట్టాలు ఇచ్చి పేద కుటుంబాలకు న్యాయం చెయ్యాలని కోర్టు సూచించిందని



అన్నారు గత రెండు సంవత్సరాల నుంచి గ్రామంలో ఉన్న జి అశోక్ కృష్ణ చీమల మురళి మరియు కొందరు వ్యక్తులు ఈ భూమిలో ఉన్న మొక్కలను తొలగించడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారని గతంలో ఒకసారి కొన్ని మొక్కలు నరికి వేయగా రెవిన్యూఅధికారులకు ఫిర్యాదులు చేశామని వారిపై చర్యలు తీసుకోలేదని మరల నిన్న అనగా నంబర్ 12వ తేదీ రాత్రి సమయంలో భూమిలో అక్రమంగా ప్రవేశించి ఆరు సంవత్సరాల నుంచి పెంచుకున్న మొక్కలను కత్తితో నరికారని తక్షణమే పోలీసు వారు కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకొని రెవెన్యూ చట్టం ప్రకారం నష్టపరిహారం 4 లక్షల రూపాయలు ఇప్పించాలని కోరారు గతంలో మా మొక్కలను నరికేస్తానని పిల్లి పోతురాజు పిల్లి సుబ్బారావు వద్ద బెదిరింపులకు పాల్పడ్డారని ఈరోజు సంబంధిత బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనుక తక్షణమే కోర్టు ఆర్డర్ 14979/2025 ఇచ్చియున్నది కనుక మేము పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి ఎంక్వయిరీ చేసి నరికిన మొక్కలకు నష్టపరిహారం సుమారు నాలుగు లక్షలకు ఉంటుందని పై తెలిపిన వ్యక్తులతో మరియు మరికొంతమంది పేర్లను ఎంక్వయిరీ చేసి కేసు నమోదు చేయాలని రానున్న కాలంలో మాకు మా భూమికి మేము భూమిలో వేసుకున్న మామిడి జీడి మామిడి జామాయిల్ మొక్కల. పంటకు.రక్షణ కల్పించాలని మా భూమిలో మేము వేసిన మొక్కలను నరికిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధితులకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం జరిగేంతవరకు పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని అధికారులు హెచ్చరించారు భూమి బాధితులు 1 పులపాకుల వీర్రాజు 2 పిల్లి పోతురాజు 3 గుద్దాటి సూర్య కిరణ్ 4 పిల్లి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక గృహప్రవేశాలు

చింతలపూడి.. ప్రభాత వార్త :చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమానికి చింతలపూడి మండలం మల్లాయగూడెంలో శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తయిన 3 లక్షల పేదల గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం కడప జిల్లా రాయచోటిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనం గా ప్రారంభించగా, బుధవారం శాసనసభ్యులు చింతలపూడి నియోజకవర్గంలో ప్రారంభించి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు మిఠాయిలు బహుకరించి ఆశీర్వదించారు, ప్రతి పేదవాడి సొంత ఇంటికల సాకారం చేయడమే తమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రోషన్ కుమార్ పేర్కొన్నారు. సొంత ఇంటి కల సాకారం అవ్వడం మరియు శాసన సభ్యుల వారి చేతుల మీదుల అందుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది



అని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## నరసాపురం సూర్యాలో మెగా జాబ్ మేళా







నరసాపురం, నవంబర్ 13: ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నరసాపురం సూర్య కాలేజీలో "మెగా జాబ్ మేళా – ఉద్యోగ దిక్సూచి" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారికి మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. యువత, ముఖ్యంగా మహిళా విద్యార్థులు తమ ప్రతిభను వినియోగించి స్వయం సమృద్ధికి దారితీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా విద్యార్థులు, యువకులు పాల్గొని వివిధ కంపెనీల ప్రతినిధులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో సూర్య కాలేజ్ కరస్పాండెంట్ బ్రహ్మాజీ, సూర్య కాలేజ్ ప్రిన్సిపాల్, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, నిప్పులేటి తారకరామారావు, దేవినేని గంగాధర్, వెన్న సతీష్, పట్టిప్రోలు సతీష్, కాలేజీ నిర్వాహకులు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టు నుండి పడి వ్యక్తి మృతి.

అత్తిలి -నవంబర్ 13( ప్రభాతవార్త ) అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో చింతపల్లి పెద్దులు అనే వ్యక్తి కొబ్బరి చెట్టు ఎక్కి కొబ్బరికాయలు కోస్తుండగా నడుమునకు కట్టిన పొత్తాడు తెగి కింద పడిపోవడంతో మృతి చెందినట్లు అత్తిలి ఎస్ఐ పి. ప్రేమ రాజు తెలిపారు. పాలకొడేరు మండలం కొండేపూడి కి చెందిన పెద్దింట్లు కొమ్మరకు చెందిన మంతెన వెంకట కృష్ణంరాజుకు చెందిన కొబ్బరి తోటలో కొబ్బరికాయలు కోస్తుండగా క్రింద పడటంతో కొను ఊపిరితో ఉన్న పెద్దింట్లును రోడ్డు మీదకు తీసుకొని రాగా మృతి చెందినట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు. పెద్దింట్ల కుమారుడు హనుమాన్ వెంకట సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు.

## నేటి నుంచి 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



భీమవరం నవంబర్ 13 ప్రభాతవార్త :భీమవరం పట్టణం, పాలకోడేరు మండలంలో ఈనెల 14 నుంచి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారోత్సవాల కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కార్యదర్శి అరసవల్లి సుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి భట్టిప్రోలు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం భీమవరం తటవర్తి పెదబాబు కాంప్లెక్స్ లో వారోత్సవాల నివేదిక ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ శుక్రవారం డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభిస్తామని, 15న కేజీఆర్ఎల్ కళాశాల, 16న కుముదవల్లి గ్రంథాలయం, 17న భీమవరం, పాలకోడేరు లో మహిళా సాధికారిత సదస్సు, ర్యాలీ, 18న భారతీయ విద్యభవన్స్ లో సదస్సు, జాతీయ అంతర్జాతీయ విజేతలకు అవార్డులతో సత్కారం, 19న జాతీయ సమైక్యత ర్యాలీ, యువజన దినోత్సవం, 20న ముగింపు కార్యక్రమాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి తటవర్తి సందీప్, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు, కొంద్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటేనే భవిష్యత్తు

**- అసిస్టెంట్ కమిషనర్ ఆశ**

చాట్రాయి, నవంబర్13, ప్రభాతవార్త : పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటే భవిష్యత్తు బాగుంటుంది అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆశ అన్నారు. గురువారం మండలంలోని పదో తరగతి పరీక్షలు ఆర్. సి.ఎం, జిల్లా పరిషత్ హై స్కూల్ లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పదో తరగతి ఉన్నత విద్యకు ఒక మైలురాయని అందువల్ల అత్యధిక మార్కులు తెచ్చుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ప్రభుత్వం 100 రోజుల్లో ప్రణాళిక పదో తరగతి విద్యార్థులకు సిద్ధం చేసిందని ప్రతి ఒక్కరూ దానిని పూర్తి చేసి మంచి మార్కులు సాధించాలని ఆమె కోరారు. పాఠ్యాంశాలలో ఏమైనా సందేహాలు వస్తే వెంటనే ఆయా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అప్పుడే మెరుగైన మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఉప విద్యాశాఖ అధికారి సుధాకర్, చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి 1 మాసగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన హీల్ విద్యార్థులు



ఆగిరిపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త : కానూరు సిద్ధార్థ స్కూల్ ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి గోల్డెన్ జూబ్లీ ఫెస్ట్ అంతర్ జిల్లా ఛాంపియన్షిప్ పోటీల్లో మండలంలోని తోటపల్లి లో గల హీల్ పారడైజ్ స్కూల్ కి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ యలమంచిలి లతా చౌదరి తెలిపారు. వాలీబాల్ అండర్ 17 విభాగంలో ప్రథమ స్థానం సాధించడం ద్వారా 11 మంది విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోనేరు సత్య ప్రసాద్, సీఈవో కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్, కోచ్ జైట్లీ, పి.ఈ.టి నాగరాజు, ఎ.శ్రీనివాసరెడ్డి, గోపి తదితరులు జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఉత్సాహంగా దేశం కమిటీల ప్రమాణస్వీకారం

## షరీఫ్ రామరాజులకు ఘన సత్కారం - బండారు వర్గం ఎప్పటిలా దూరం



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణంలోని తెలగ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నరసాపురం నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ కమిటీలు మరియు క్లస్టర్ , యూనిట్, బూత్, వాటి అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా గురువారం జరిపారు. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో.నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన మండలి చైర్మన్, రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎమ్.ఎ. షరీఫ్ పాల్గొన్నారు రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ అధ్యక్షులు -మార్కెట్ యార్డ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ – మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నరసాపురం పట్టణ అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు, పగో. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా శిరిగినీడి రాజ్యలక్ష్మి, సీనియర్ నాయకులు శంకు భాస్కర్ నాయుడు (తుమ్మా) ,



మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భూపతి నరేష్, నరసాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పాడి ఉమా మహేశ్వరరావు (నరేష్) నరసాపురం మండల ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ,



మొగల్తూరు మండల ప్రధాన కార్యదర్శి సత్తినేని ఉదయ్ కుమార్, మరియు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
తులత షరీఫ్ మాట్లాడుతూ కూటమి అనతి కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు కూడా కృషి చేస్తుందన్నారు. అమరావతి పోలవరం నిర్మాణంతో పాటు విశాఖను ఐటి హబ్ గా మారుస్తున్నారని డీఎస్సీ నియామకంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. జగన్ సర్కారులో జరిగిన అవినీతి అక్రమాలను బట్టబయలు చేయడంలో సర్కార్ తీసుకున్న నిర్ణయాలతో జగన్ వందిమాగదుల్లో చెమటలు పడుతున్నాయన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

## పేకాట ఆడుతున్న ఎనిమిది మంది అరెస్ట్.

అత్తిలి– నవంబర్ 15 (ప్రభాతవార్త ):అత్తిలి మండలం ఉనికిలి శివారు పేకాట ఆడుతున్న వై.దుర్గాప్రసాద్ మరో ఏడుగురిని అరెస్టు చేసినట్లు అత్తిలి ఎస్సై పి. ప్రేమ రాజు తెలిపారు. నిందితుల నుండి 8950 నగదు మొక్కలను ఆదరణ జేసి ఉన్నట్టుని తెలిపారు.

# లక్కవరం హవుస్ రాబరీ దొంగలు అరెస్ట్

## ఏఎస్పీ సుస్మిత రామనాధన్

ప్రభాత వార్త జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలో సెప్టెంబర్ 22 రాత్రి జరిగిన హవుస్ రాబరీ సంచలనం రేకెత్తించిన విషయం పాఠకులకు విదితమే ఆ కేసు విషయమై నిందుతుల అరెస్ట్ పోయిన నగలు రికవరిపై గురువారం జంగారెడ్డిగూడెం పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఏఎస్పీ మీడియా సమావేశం ఏర్పాటుచేసారు 22 సెప్టెంబర్ రాత్రి ఫిర్యాదుదారులైన వందనపు లక్ష్మీ కుమారి నివాసంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి ు దంపతులపై దాడి చేసి, బంగారం వెండి ఆభరణాలు దోచుకుని పారిపోయారు. ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపిఎస్ పర్యవేక్షణలో ు జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మితా రమణాధన్, ఐపిఎస్ మార్గదర్శకత్వంలో, సిఐ ఎం.వి. సుభాష్, ఎస్ఐ షేక్ జబీర్, ఎఎస్ఐ సంపత్ మరియు వారి బృందం ప్రత్యేకంగా దర్యాప్తు చేసి నిందితుల మనుగడను ఛేదించారు. 12 నవంబర్ 2025న ు కావేటి చిన్నా ప్రసాద్ ఏ రమేష్ ఏ రాము, వయసు 40, స్టూవర్టుపురం గ్రామానికి చెందిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఇతనికి రాష్ట్రవ్యాప్తంగా 6 పాత కేసులు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఇతన్ని ఈ రోజు పోలీసులు కోర్టులో హాజరపరుస్తునట్లు ఏఎస్పీ తెలిపారు ఈ నిందితుడి వద్ద నుండి బంగారు ఆభరణాలు 70.860 గ్రాములు, వెండి వస్తువులు 1.704 కిలోలు, మొత్తం విలువ రూ. 12 లక్షలు రికవరీ చేశారు. అంతేకాక, కామవరపుకోట గ్రామంలో వృద్ధురాలిపై దాడి చేసి బంగారు గొలుసు దోచుకున్న మరో కేసులో కూడా



అతని పాత్రను పోలీసులు నిర్ధారించారు.
ఇంతకుముందు అరెస్ట్ అయినవారు:
A–1 అంగడి విల్సన్ బాబు,
A–2 గజ్జెల వాసు,
A–4 దేవర శ్రీరామమూర్తి,
A–5 షేక్ బాజీ ు వీరందరి వద్ద నుండి 246 గ్రాముల బంగారం, విలువ రూ.30 లక్షలు రికవరీ చేశారు.
మొత్తం కేసులో రికవరీ అయిన ఆస్తి విలువ రూ.42 లక్షలని ఏఎస్పీ వెల్లడించారు ఈ సందర్భంగా ఈ కేసు ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపిఎస్, మరియు ఏఎస్పీ సుస్మితా రమణాధన్, ఐపిఎస్, ప్రత్యేకంగా అభినందించారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్, ఎస్ఐ షేక్ జబీర్, ఎఎస్ఐ ఎన్.వి. సంపత్ కుమార్, పిసి షేక్ షాన్ బాబు, పిసి ఎన్. రమేష్ ు వీరి నిస్వార్థ కృషితో కేసు విజయవంతంగా ఛేదించబడింది.

# మహిళల గౌరవం కాపాడడమే మా ధ్యేయం

## మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



పెనుగొండ, నవంబర్ 13 (ప్రభాతవార్త): మహిళల గౌరవానికి విరుద్ధంగా ప్రవర్తించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు. మహిళలను మాటలతోనైనా కించపరచడం ఒక విధమైన హింసేనని ఆమె హెచ్చరించారు. గురువారం ఆమె పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్థానిక మహిళా భక్తులతో సమావేశమై వారి సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ, ఆలయంలో కొంతకాలంగా మహిళా భక్తులకు అవమానం కలిగించే సంఘటనలు జరుగుతున్నాయని, దేవస్థానం పరిధిలో ఉన్న కొంతమంది వ్యక్తులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆలయ సీనియర్ ఉద్యోగి బంధువైన గణేష్ అనే వ్యక్తి అనధికారికంగా పౌరోహిత్యం చేస్తూ, మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, భక్తులను తిట్టి దుర్భాషలాడుతున్నాడని వారు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపారు, "ఈ అంశంపై మేము ఇప్పటికే దేవాదాయ శాఖ కమిషనర్కి ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన రాలేదు. ప్రతిసారీ భక్తుల మనోభావాలను దెబ్బతీసే ప్రవర్తన జరుగుతోంది," అని. మహిళా కమిషన్ చైర్పర్సన్ వద్ద వినతిపత్రం అందజేసి న్యాయం కావాలని కోరారు. ఈ విషయమై డాక్టర్ శైలజ వెంటనే స్పందించారు. ఆలయ చైర్మన్ సత్తిబాబు, ఈవో, తహసీల్దారు సమక్షంలో మాట్లాడుతూ పవిత్ర స్థలాలు భక్తి, భవనాల నిలయాలు. అక్కడ మహిళా భక్తుల భద్రతను నిర్లక్ష్యం చేయడం అనేది సహించరాని విషయం. దేవాదాయ శాఖ అధికారులు ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి," అని ఆదేశించారు. "మహిళలను అవమానించే మాటలైనా, చర్యలైనా హింసకిందికే వస్తాయి. మహిళల గౌరవాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. మహిళా కమిషన్ అటువంటి అంశాల్లో రాజీ పడదు."తదుపరి ఆమె మహిళా కమిషన్ తరపున దేవాదాయ శాఖ అధికారులకు లేఖ రాసి వెంటనే విచారణ ప్రారంభించి, సంబంధిత వ్యక్తిని ఆలయ కార్యక్రమాల నుంచి తప్పించాలనే సూచనలు పంపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు డాక్టర్ రాయపాటి శైలజకు కృతజ్ఞతలు తెలిపారు. వారి పట్ల చూపిన స్పందనతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంగణంలో మహిళల భద్రత, భక్తి వాతావరణం పునరుద్ధరణపై ఆమె చూపిన దృష్టి పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ పెనుగొండలో తన పర్యటనలో భాగంగా పలు మహిళా సంఘాల ప్రతినిధులతో కూడా భేటీ అయ్యారు. సమాజంలో మహిళలపై హింస, అవమానం, అసమానత వంటి సమస్యలను నిర్మూలించడానికి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. "మహిళా కమిషన్ ప్రజల పక్షాన నిలబడి న్యాయం చేస్తుంది. ఎవరి ప్రభావం వచ్చినా భయపడమని మహిళలకు ధైర్యం చెబుతున్నాం. బాధితులు తమ సమస్యలను నిర్భయంగా కమిషన్కి తెలియజేయాలి," అని అన్నారు.

# శిధిలావస్థలో నాటి వ్యవసాయ అధికారి కార్యాలయం

**- పట్టించుకోని పాలకులు,అధికారులు**
**- నిరుపయోగంగా 10 లక్షల స్థలం**
**- మంత్రిగారు దృష్టిపెట్టండి**

ప్రభాతవార్త చాట్రాయి : సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం వ్యవసాయ అధికారి కార్యాలయం లేకపోవడంతో ఒక రైతు విలువైన స్థలాన్ని వ్యవసాయ శాఖకు విరాళంగా అప్పగించగా నాడు వ్యవసాయ అధికారి కార్యాలయం నిర్మాణం చేశారు. ఈ కార్యాలయంలో వ్యవసాయ అధికారి వ్యవసాయ సిబ్బందితోపాటు ప్రభుత్వం సబ్సిడీపై అందించే వ్యవసాయ పరికరాలు, ఎరువులు మొదలగునవి ఈ కార్యాలయం నుండి అధికారులు పంపిణీ చేసేవారు. ఈ విధంగా ఈ కార్యాలయం సుమారు దశాబ్ద కాలం పాటు అధికారులు రైతులతో కళకళలాడుతూ ఉండేది. కానీ ఆ తరువాత భవనం శిథిలావస్థకు రావడం కురుస్తుండటంతో కార్యాలయాన్ని మూసివేశారు. వ్యవసాయ కార్యాలయం కోసం రైతు లక్షలాది రూపాయలు విలువచేసే స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారింది. భవనం శిథిలావస్థకు వస్తే భవనాన్ని కూల్చి ఆ స్థలంలో తిరిగి మరొక భవనాన్ని నిర్మిస్తే భేషుగ్గా ఉండేదని స్థలదాతతో పాటు రైతులు కూడా ఎన్నో మార్లు అధికారులకు పాలకులకు విన్నపాలు చేసినప్పటికీ స్పందించిన దాఖలాలు లేవు. దీంతో సుమారు 10 లక్షలు విలువ చేసే స్థలదాత విరాళంగా అందజేసిన భూమి ప్రస్తుతం అడవి భూమిగా తయారైంది. చాట్రాయి నుండి బూరుగు గూడెం వెళ్లే రోడ్డులో రోడ్డు పక్కనే ఈ శిథిలావస్థలో ఉన్న భవనం అధికారులకు పాలకులకు దర్శనమిస్తున్నప్పటికీ దీని గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారి కార్యాలయం కాకపోతే రైతులకు ఉపయోగపడే విధంగా గోడౌన్లు కానీ మరి ఏ ఇతర భవనాలను గాని నిర్మాణం చేస్తే ఉపయోగంలోకి వస్తుందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి శిధిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చి ప్రభుత్వ పూర్వంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా మరొక భవనాన్ని నిర్మించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## జిల్లాలో ప్రజల భద్రతే ధ్యేయంగా ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

భీమవరం నవంబర్ 13ప్రభాతవార్త :జిల్లాలో ప్రజల భద్రతే ధ్యేయంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఏ విధమైన లోటుపాట్లకు ఎట్టి పరిస్థితుల్లో తావీరాదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను హెచ్చరించారు.
గురువారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ, చేపట్టవలసిన చర్యలు, అక్రమణాల తొలగింపు, ఐరాడ్ వెబ్సైట్లో యాక్సిడెంట్ డెత్ కేసులు నమోదు, తదితర అంశాలపై పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్, రవాణా శాఖల అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. తొలుత భీమవరం పట్టణంలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, తీసుకోవలసిన చర్యలపై భీమవరం డిఎస్పి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ప్రధానంగా డిఎన్ఆర్ కాలేజ్ రోడ్డు, టౌన్ హాల్ రోడ్డు, ఆర్టీసీ డిపో వద్ద బైపాస్ రోడ్డు మూడు రోడ్లు నిర్మాణంలో ఉండటం కారణంగా పట్నంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉందని తెలిపారు. మొత్తం ట్రాఫిక్ అంతా భీమవరం ప్రధాన రహదారుల నుండే వెళ్లవలసి వస్తున్నదని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ఎంతో విలువైనవని, ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు చేపట్టవలసిన చర్యలలో ఎట్టి పరిస్థితిలో రాజీ పడవద్దని పోలీస్ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా చర్యల్లో లోటుపాట్లు కారణంగా ఎంతోమంది ప్రజలు, విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న మార్పులతో రహదారుల భద్రత పెంచవచ్చని సూచించారు.

# నాడు కళకళలాడిన కార్యాలయం నేడు వెలవెలబోతోంది

## -ఎండిఓ కార్యాలయాన్ని పట్టిపీడిస్తున్న సిబ్బంది కొరత

ప్రభాతవార్త చాట్రాయి : మండల పరిషత్ కార్యాలయం అంటే నిత్యం ప్రజలు మండలంలో ఉన్న సమస్యలను తిరిగి చెప్పుకునేందుకు వస్తూ ఉంటారు. కానీ ఆ కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో మండలంలో కార్యాలయం ఉందనే విషయాన్ని ప్రజలు మర్చిపోయే పరిస్థితి ఏర్పడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ పోస్టు ఎప్పటినుండో ఖాళీగా ఉండగా నెల రోజులు క్రితం ఎండిఓ రాజును నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఆయన వెంటనే సెలవుపై వెళ్లారు. ఇటీవల పది రోజుల క్రితం ముసునూరు మండలంలో డిప్యూటీ ఎండిఓగా పనిచేస్తున్న బి సత్యనారాయణ ను చాట్రాయి ఎండిఓ గా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించగా అయన విధులలో జాయిన్ అయ్యారు. ఇదిఇలా ఉండగా సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న రాంబాబు మూడు మాసాల క్రితం బదిలీపై వెళ్లగా ఆ పోస్టును భర్తీ చేయలేదు. అదేవిధంగా ఏవో కూడా బదిలీ అయిదు మాసాలు పూర్తవుతున్నప్పటికీ నేటికీ ఎవరిని నియమించలేదు. దీంతో మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ తోనే కాలక్షేపం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 11 గంటల తర్వాత కూడా ఉద్యోగులు ఎవరు రాకపోవడంతో కార్యాలయానికి వచ్చిన వారంతా వెన్ను తిరిగి వెళ్ళిపోతున్నారు. కనీసం సమాధానం చెప్పేందుకు జూనియర్ అసిస్టెంట్ కూడా ఉంటటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి అటెండర్ కీలకపాత్ర వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. మండలంలో వివిధ గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ప్రజలు విన్నవించుకునేందుకు అధికారులు లేకపోవడం పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పార్థసారథి




మండల పరిషత్ పై దృష్టి సారించి మండలాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు సిబ్బందిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

## మెంథా తుఫాను ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదుర్కొంది.



అత్తిలి –నవంబర్ 13( ప్రభాతవార్త ):ఇటీవల వచ్చిన మెంథా తుఫానును రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదుర్కొని బాధితులను అన్ని విధాల ఆదుకున్నట్లు తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మొంథా తుఫాను వల్ల నష్టపోయిన అత్తిలి మండలం తిరుపతిపురంకు చెందిన కుటుంబాలను తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి పరామర్శించారు.గ్రామ శివారు శివపురం లో 138 చేనేత కుటుంబాలకు బియ్యంతో పాటు నిత్యావసర సరకులను ఎమ్మెల్యే రాధాకృష్ణ పంపిణీ చేశారు. తుపాను కారణంగా అక్కడక్కడ కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించారని అన్నారు. అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యరావు, జడ్పిటిసి అడ్డాల జానకి, మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు, టిడిపి అధ్యక్షుడు కొరిపల్లి ప్రసాద్, పంపన గోపాలరావు,బొబ్బ చంటి,గుడిమెట్ల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 16 న ఉయ్యాలవాడ విగ్రహ ఆవిష్కరణ,

పెనుమంట్ర, నవంబర్–13, ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య సమర యోధుడు రెడ్డి జాతికి గర్వకారణమైన వీరశిఖామణి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణకు మండలంలోని మార్టేరు సెంటర్ సర్వాంగ సుందరంగా అలంకరించబడుతోందని ద్వారంపూడి వేణుగోపాల్ రెడ్డి, తాడి భీమారెడ్డి, తమనంపూడి వెంకటరెడ్డి, మేడపాటి చిరంజీవి రెడ్డి తెలిపారు. మండలంలోని మార్టేరు మార్టేరు రెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్– 16వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు, రాష్ట్ర రోడ్లు%–%భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన రెడ్డి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరగనుందని తెలిపారు. పెనుగొండ వాసవి మాత ఆలయం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి నగర్ క్రీడా ప్రాంగణంలో పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో 25వ కార్తీక మాస వనభోజన మహోత్సవం ఘనంగా జరుగుతుంది. ఈ రెండు కార్యక్రమాలకు జిల్లా, పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం నాయకులు రెడ్డి సోదరులు కుటుంబ సమేతంగా తరలివచ్చి పాల్గొని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ,




అనపర్తి ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఎస్.ఆర్. గోపీనాథ్ రెడ్డి, కర్రి వీరవెంకట సత్యనారాయణ రెడ్డి, కాయల వెంకటరెడ్డి, గొలుగూరి శ్రీరామ్ రెడ్డి, ద్వారంపూడి వేణుగోపాల కృష్ణారెడ్డి, పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరి అచ్చిరెడ్డి, కె.కె.ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, అల్లం భాస్కర్ రెడ్డి, కర్రి చంద్ రెడ్డి, చింత ధర్మ వీర నారాయణ రెడ్డి, తమనంపూడి ఈశ్వర్ రెడ్డి, మేడపాటి విజయ రెడ్డి, చిర్ల సత్యనారాయణ రెడ్డి తదితర రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి రెడ్డి సోదరులు పాల్గొననున్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డి వై ఈ ఓ.



అత్తిలి/ పెంటపాడు –నవంబర్ 13 ( ప్రభాతవార్త): పెంటపాడు మండలం రావిపాడు గ్రామం మోడల్ ప్రైమరీ స్కూల్ ను డి వై.ఈ.ఓ కే.వి.ఎస్. రామాంజనేయులు సందర్శించారు. ఆకస్మిక తనిఖీ లో భాగంగా విద్యార్థుల అసెస్మెంట్ బుక్స్, పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల సామర్థ్యాలను పెంచడానికి, పాఠశాల ఎన్రోల్మెంట్ పెంచేందుకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కాశీ విశ్వనాథం, ఉపాధ్యాయులు వి వి వి పరదేశి, డి. జ్యోతి, కే. నాగసౌజన్య,ఎస్ ఏ మంగతాయారు పాల్గొన్నారు.

## ఏసీబీ అంటూ వచ్చే ఫోన్ కాల్స్ నమ్మవద్దు

ఏలూరు, నవంబర్, 13 : చాట్రాయి మండలంలో "ఏసీబీ అధికారుల పేరిట కొంతమంది నకిలీలు ఉద్యోగులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ వి. సుబ్బరాజు స్పందించారు . ఇటువంటి నకిలీల ఫోన్ కాల్స్ నమ్మవద్దని, ఏ సీబీ అధికారులు ఆ విధంగా ఎప్పుడూ ఫోన్ చేయరన్నారు. ఏసీబీ అధికారులమంటూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే అటువంటి సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ (1064) లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలనీ సుబ్బరాజు చెప్పారు.



# 17 నెలలు... 20 లక్షల కోట్లు

## గ్లోబల్ డెస్టినేషన్‌గా విశాఖ ఎకనమిక్ రీజియన్

**● పోర్ట్ ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ● వీఈఆర్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పన ● సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**● విశాఖ ఎకనమిక్ రీజియన్ డాక్యుమెంట్ విడుదల చేసిన సిఎం, నీతి ఆయోగ సీఈఓ సుబ్రమణ్యం**

విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు... పెట్టుబడులను తెచ్చేలా పూర్తి స్థాయిలో దృష్టి సారించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడ్డ 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నామని సీఎం చెప్పారు. పెట్టుబడుల సదస్సుకు ముందు రోజైన గురువారం నిర్వహించిన విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సుకు సిఎం హాజరయ్యారు. గ్లోబల్ ఎకనమిక్ హబ్‌గా విశాఖ రీజియన్ అభివృద్ధి చేసేలా రూపొందిస్తున్న ప్రణాళికపై చర్చించారు. అలాగే విశాఖ ఎకనామిక్ రీజియన్ 2040 మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై దృష్టి సారించాలని చెప్పారు. ఈ సదస్సు వేదికగా విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి, నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "విశాఖను మోస్ట్ లివబుల్ సిటిగా తీర్చిదిద్దుతున్నాం. ప్రధాని మోడీ ఏపి అభివృద్ధికి సహకరిస్తున్నారు. 2038కి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. 2047కు భారత దేశం అగ్రస్థానంలోకి రావటాన్ని ఎవరూ ఆపలేరు. రాష్ట్ర అభివృద్ధి కోసమే ఓ విజన్ తయారు చేసుకుని అమలు చేస్తున్నాం. దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించింది. ముంబై, వారణాసి, సూరత్, విశాఖ వంటి నగరాల అభివృద్ధికి విజన్ రూపొందించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు ప్రస్తుతం రూపొందించుకున్న ఈ విజన్ అమలు చేయాలని నిర్ణయించింది. అక్షర క్రమంలో, అభివృద్ధి పోటీలో ఏపినే ఎప్పుడూ ముందుంటుంది. సాగర తీరాన ఉన్న విశాఖ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన ప్రాంతం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

### వాళ్లు పాడు చేశారు... మేం బాగు చేస్తున్నాం

"గత పాలకులు రాష్ట్రాన్ని, దాని అభివృద్ధిని సర్వనాశనం చేశారు. అందుకే కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నాం. రూ.3.65 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కంటే ముందే కుదుర్చుకున్నాం. రెండు రోజుల సదస్సులో మరిన్ని పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకోబోతున్నాం. 17 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చే పరిస్థితికి ప్రస్తుతానికి ఏపీ చేరింది. గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వస్తోంది. అనకాపల్లిలో దాదాపు రూ.1 లక్ష కోట్లతో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోంది. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా ఏపీని నిర్దేశించే ఓ మోడల్. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ మాస్టర్ ప్లాన్-2040కు రూపకల్పన చేశాం. తూర్పుతీరంలో వీఈఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్ వే. అన్ని వనరులు ఉన్న 9 జిల్లాలతో విశాఖ ఎకనామిక్ రీజియన్ ఏర్పాటైంది. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి ఛైర్మన్ హోదాలో నేనే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తాను. అలాగే ఈ రీజియన్‌కు పరిశ్రమల శాఖ కార్యదర్శి సీఈఓగా వ్యవహరిస్తారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో ఏరో సిటీని అభివృద్ధి చేస్తాం. ఇదే ప్రాంతంలో ఆక్వా సహా ఇతర రంగాలకు చెందిన పరిశ్రమలనూ ఆకర్షిస్తాం. పర్యాటకంతో పాటు హెల్త్ కేర్ రంగంలోనూ విశాఖ ఓ కేంద్రంగా మార్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. పోర్టులు, పారిశ్రామిక కారిడార్‌లు, లాజిస్టిక్స్, నౌకా, రక్షణ పరిశ్రమలు, టూరిజం రంగాలను సమన్వయం చేస్తాం." అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### పోర్టులే... ఏపీ అభివృద్ధికి హార్ట్

"రాష్ట్రాన్ని పోర్ట్ ఆధారితంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. విశాఖ, గంగవరం, కాకినాడ, రామాయపట్నం పోర్టులను అనుసంధానం చేస్తున్నాం. తూర్పు తీర సముద్ర వాణిజ్యానికి విశాఖను ప్రధాన నోడల్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తాం. విశాఖ- శ్రీకాకుళం కారిడార్‌ను నౌకా నిర్మాణ హబ్‌గా తీర్చి దిద్దుతాం. సముద్ర ఆధారిత పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రోత్సహి స్తున్నాం. తీర ప్రాంత ఆర్థిక కార్యకలాపాల ద్వారా సుస్థిర జీవనోపాధి అవకాశాలు సృష్టించడం మా ప్రభుత్వ విధానం. స్మార్ట్ లాజిస్టిక్స్, కనెక్టివిటీపై ప్రధానంగా దృష్టి పెట్టాం. విశాఖ-కాకినాడ-రాజమండ్రి హైవే, రైల్వే లైన్లను మెరుగుపరుస్తాం. ఎయిర్ కార్గో, ఇండస్ట్రియల్ పార్కులు, ఎక్స్‌పోర్ట్ హబ్‌లను ఒకే ఎకోసిస్టమ్ కిందకు తీసుకువస్తాం. స్కిల్ విశాఖ ఇనిషియేటివ్ ద్వారా 1 లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. మారిటైమ్, నావల్ సిస్టమ్ క్లస్టర్ రూపకల్పనలో కేంద్ర ప్రభుత్వ, నౌకాదళ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నాం." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సీఎస్ విజయానంద్ సహా పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.



సహస్ర దీపాలంకరణలో అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

### దుర్గమ్మ ఆలయంలో నేటి నుంచి మూడ్రోజులు

## రు.500 టికెట్టు దర్శనం రద్దు

ఇంద్రకీలాద్రి, నవంబరు 13, ప్రభాతవార్త: దుర్గమ్మవారిని కార్తీకమాసం చివరిరోజుల్లో భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశముందని, ఈ నేపథ్యంలో నవంబర్ 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2.30 వరకు రు.500 టికెట్ నిలిపివేస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అందరికి బంగారు వాకిలి నుండి మాత్రమే దర్శనం వుంటుందన్నారు. భవానీ దీక్షల విరమణలకు వచ్చే భక్తులకు అందించాల్సిన ఏర్పాట్లకోసం ఇఓ, ఛైర్మన్‌లు క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. పలు అభివృద్ధి పనులు, నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ రాధాకృష్ణలకు డిప్యూటి ఇంజనీర్ అశోక్ కుమార్ పనుల పురోగతి వివరించారు. మహామండపంలో అధికారులనుద్దేశించి సమావేశంలో ప్రసంగిస్తూ ఇరుముడుల పాయింట్లు, టాయిలెట్లు, కేశఖండనశాల, ప్రసాదాల కౌంటర్లు, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాలు, ఎగ్జిట్‌పాయింట్లు, క్యూలైన్ల ఏర్పాట్లపై పలు సూచనలు చేసిన అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి సూచనలందించారు.



### వేదోక్తంగా కార్తీకమాస పూజలు



దుర్గమ్మవారి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, ఛైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ ఛైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

## అసైన్డ్ చట్టానికి సవరణలు

**● రైతులు తమ భూములు లీజుకు ఇచ్చుకునే అవకాశం ● పునరుత్పాదక ఇంధన వనరుల కంపెనీలకు**

**26.43 లక్షల ఎకరాలు ఇవ్వాలని నిర్ణయం**

విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: అసైన్డ్ రైతులు ఇక నుంచి తమ భూములను పునరుత్పాదక ఇంధన వనరుల కంపెనీలకు లీజుకు ఇచ్చుకోవచ్చు. ఇందుకు వారికి ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు కౌలు లభిస్తుంది. ఈ మేరకు ఎసైన్డ్ భూముల చట్టానికి చేసిన సవరణ లకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పునరు త్పాదక ఇంధన వనరుల కంపెనీలకు ఇక నుంచి అసైన్డ్ భూములు కేటాయించనున్నారు. ఆయా కంపెనీలు రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చూపుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం సౌర, పవన, సీఎన్‌జీ, పంప్డ్ స్టోరేజ్ కేంద్రాలు పెట్టడానికే వీటిని కేటాయించనున్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయవచ్చో ఇప్పటికే గుర్తిం చారు. వీటికి లీజుకు ఇచ్చేందుకు 26,43,500 ఎకరాలను గుర్తించారు. నెడ్‌క్యాప్ లేదా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేసే రూరల్ బోర్డు ద్వారా లీజు ప్రక్రియ జరుగనుంది. ఇప్పటికే పరిశ్రమ నెలకొల్పిన వారు.. విస్తరణ అవసరాలకు భూముల్ని తీసుకోవచ్చు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లోనూ కంపెనీలు ఏర్పాటు చేయవచ్చు. ఆయా కంపెనీలు ప్రైవేటు భూముల్ని లీజుకు తీసుకుంటే... రైతులు, భూయజమానులకు ప్రయోజనం కలిగేలా విధివిధానాలు రూపొందించారు. ప్రైవేటు భూములను లీజుకు తీసుకుంటే ఆ రైతుకు సంబంధిత కంపెనీ ఏడాదికి రూ.30 వేల నుంచి రూ.40వేల వరకు కౌలు చెల్లించాలి. రెండేళ్ళకోసారి 5శాతం కౌలు పెరుగుతుంది. కౌలుకు ఇచ్చిన యజమాని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అసైన్డ్ రైతులకు సైతం ఇవే నిబంధనలు వర్తిస్తాయి. తద్వారా రైతులకు నికర ఆదాయం లభిస్తుంది. ఇక ప్రణాళిక శాఖ పరిధిలోని స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ పేరును స్వర్ణాంధ్ర పీ4గా ప్రభుత్వం మార్చింది. ఏపీ 2018 బిజినెస్ రూల్స్ (రెండో షెడ్యూల్)లో సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## రాజధానిలో భారీగా భూ కేటాయింపులు

**- కొత్తగా 11 సంస్థలకు 49.50 ఎకరాలు - ఎనిమిది ప్రభుత్వ సంస్థలకు 12.66 ఎకరాలు**

విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతి పరిధిలో కొత్తగా 11 సంస్థలకు భూములు కేటాయించారు. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. వీటిల్లో బాసిల్ ఉడ్ ఇంటర్నేషన్ స్కూల్‌కు నాలుగు ఎకరాలు ఎకరా రూ.50 లక్షల చొప్పున ఫ్రీ హోల్డ్ పద్ధతిలో కేటాయించారు. శాంక్టా మారియా ఇంటర్నేషనల్ స్కూల్‌కు 7.97 ఎకరాలు ఎకరా రూ.50 లక్షల చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇచ్చారు. సిఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌కు 15 ఎకరాలు 60 సంవత్సరాల లీజుకు ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయిస్తూ కేటాయింపులు జరిపారు. కాగ్‌కు 12 ఎకరాల భూమిని ఎకరా రూ.4.1 కోట్లకు కేటాయించారు. ఎన్‌టిపిసికి 1.50 ఎకరాలు ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయించారు. జ్యుడీషియల్ అకాడమీకి 5 ఎకరాలు 60 ఏళ్లకు ఎకరానికి రూపాయి అద్దె చొప్పున లీజుకు ఇవ్వనున్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు 40 సెంట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకుకు 40 సెంట్లు, నేషనల్ కనస్ట్రక్షన్ అకాడమీకి ఐదు ఎకరాలు, ఐబిఐడికి 40 సెంట్లు, ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె నిర్ణయించారు. మొత్తం 49.50 ఎకరాలు కొత్తగా కేటాయింపులు జరిపారు. అలాగే ఆరు సంస్థలకు గతంలో కేటాయించిన 42.30 ఎకరాలకు స్వల్ప మార్పులు చేశారు. వీటిల్లో ఇండస్ ఇంటర్నేషనల్ అకాడమీకి 8 ఎకరాలు ఎకరం రూ.50 లక్షలు చొప్పున ఫ్రీహోల్డ్ పద్ధతిలో కేటాయించారు. అలాగే బిపిసిఎల్‌కు గతంలో 40 సెంట్లు కేటాయించగా దాన్ని 1.34 సెంట్లకు పెంచారు. నామినల్ అద్దెకు 60 ఏళ్లకు ఇచ్చారు. ఐఆర్‌సిటిసికి గతంలో ఎకరం కేటాయించగా దాన్ని రెండు ఎకరాలు పెంచారు. ఎపిహెచ్‌ఆర్‌డిఐకి గతంలో 24.94 ఎకరాలు ఇవ్వగా ప్రస్తుతం 10 ఎకరాలకు తగ్గించారు. గ్జేవియర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు గతంలో 50 ఎకరాలు కేటాయించారు. ప్రస్తుతం మరో 11.79 ఎకరాలు అదనంగా కేటాయించి ఎకరం రూ.50 లక్షలు చొప్పున ఫ్రీహోల్డ్ కింద ఇచ్చారు. హడ్కోకు గతంలో ఎనిమిది ఎకరాలు ఇచ్చి ప్రస్తుతం మరో 1.17 ఎకరాలు కలిపారు. ఎకరం నాలుగు కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇవ్వాలని నిర్ణయించారు. పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఇళ్ల స్థలాల కోసం 12.66 ఎకరాల కేటాయింపుల్లో మార్పులు చేర్పులు జరిపారు. గతంలో ప్యాబ్‌కు 2.60 ఎకరాలు కేటాయించగా దాన్ని 2.20 ఎకరాలకు తగ్గించారు. ఎస్‌బిఐకి గతంలో 50 సెంట్లు ఇచ్చారు. దాన్ని 2.05 ఎకరాలు పెంచారు. ఆర్‌బిఐకి గతంలో ఆరు ఎకరాలు ఇచ్చి ఇప్పుడు మరో 4.04 ఎకరాలు పెంచారు. బ్యాంక్ ఆఫ్ బరోడాకు 1.15 ఎకరాలు, కెనరా బ్యాంకుకు గతంలో 1.50 ఎకరాలు ఇచ్చి దాన్ని 80 సెంట్లకు కుదించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాకు గతంలో రెండు ఎకరాలు ఇచ్చారు, దాన్ని 80 సెంట్లకు తగ్గించారు. బిపిసిఎల్‌కు 1.10 ఎకరాలు(గతంలో 2ఎకరాలు), ఎన్‌ఐఎసిఎల్‌కు గతంలో ఏడు ఎకరాలు ఇచ్చి ఇప్పుడు 50 సెంట్లకు కుదించారు. ఈ భూములన్నీ కూడా ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయించారు.



### పలు సంస్థలకు స్థలాలు మార్పు

అమరావతిలో 201419 మధ్య భూములు కేటాయించిన పలు సంస్థలకు మార్పులు చేశారు. గతంతో డిఏవి స్కూల్‌కు అబ్బురాజుపాలెంలో మూడు ఎకరాలు ఎకరం రూ.50 లక్షల చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇచ్చారుజ. దాన్ని నెక్కల్లుకు మార్చారు. ఎఫ్‌సిఐకి అనంతవరంలో 50సెంట్లు, వెలగపూడిలో 60 సెంట్లు ఇచ్చారు. వాటిని నేలపాడు, ఐవనవోలుకు మార్చారు. ఎకరం నాలుగు కోట్లు చొప్పున ఇవ్వనున్నారు. కాంధారి హోటల్స్‌కు తుళ్లూరులో ఎకరం భూమిని(సర్వే 185) రూ.1.50 కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్‌లో కేటాయించారు. కినారా(గతంలో స్వాగత హోటల్స్)కు మందడంలో 1.50 ఎకరాల భూమిని ఎకరం రూ.1.50 కోట్లకు ఫ్రీహోల్డ్ పద్ధతిలో ఇచ్చారు. పబ్లిక్ లైబ్రరీ డిపార్టుమెంటుకు గతంలో ఎకరం ఇచ్చి దాన్ని 6.19 ఎకరాలకు పెంచారు. జిఐఐ స్కూల్‌కు ఎకరం 50 లక్షల చొప్పున నాలుగు ఎకరాలు ఇచ్చారు. ఇదే సంస్థలకు గతంలో మొత్తంగా 13.1 ఎకరాలు కేటాయించగా కొత్తగా మార్పుల్లో అది 16.19 ఎకరాలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ ఆధారిత ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కంపెనీలు,సంస్థలకు అవసరమైన భూములు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.5331 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం ద్వారా 15,961 ఉద్యోగాలను కల్పించగలమని ఆయా సంస్థలు ప్రతిపాదించాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(ఎస్ఐపీబీ) ఆమోదించిన ప్రాజెక్టులకు మంత్రిమండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇలా మంత్రిమండలి ఆమోదించిన ప్రాజెక్టులకు భూకేటాయింపులు చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 1500 మందికి ఉద్యోగాలు కల్పించేలా రూ.1,079 కోట్ల పెట్టుబడితో శ్రీ సిటీలో ఐటీ ఎన్క్లోజర్స్ పీసీబీ బేర్ బోర్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం క్రియోన్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ ప్రతిపాదనకు ఆమోదం తెలియచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ(4.0) 2025-30 కింద అర్హమైన ప్రోత్సాహకాలు అందించేందుకు అనుమతించింది.



## ఏఐ చాట్‌బాట్ ద్వారా క్షణాల్లో టిటిడి సకల సమాచారం



తిరుమల, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: అధు నాతన సాంకేతిక పరిజ్ఞానం కృత్రిమ మేధస్సు(ఏఐ) విని యోగించి చాట్‌బాట్ ద్వారా భక్తులకు శ్రీవారి దర్శనం, వసతి, గదుల లభ్యత విరాళాలు ఇతర సేవలకు సంబం ధించిన సమాచారాన్ని క్షణాల్లో పొందే వెసలుబాటు టిటిడి అందుబాటులోకి తీసుకువస్తోంది. అమెజాన్ వెబ్‌సర్వీస్‌తో కలసి ఏర్పాటు కానున్న ఈ సాంకేతికతతో ఏకంగా 13 భాషల్లో సేవలు అందుబాటులోకి రానున్నాయి. దర్శనం, వసతి, విరాళాల వంటి వివరాలు క్షణాల్లో భక్తులు తెలుసుకునే సదుపాయం రానుంది. ప్రముఖ టెక్ సంస్థ అమెజాన్ వెబ్‌సర్వీసెస్ భాగస్వామ్యంతో త్వరలోనే ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లను అందుబాటులోకి తీసుకురా నున్నట్లు టిటిడి ప్రకటించింది. భక్తులు తమ ఫిర్యాదులు, సూచనలను సలహాలు కూడా చాట్‌బాట్ ద్వారా టిటిడి దృష్టికి తీసుకెళ్ళే వెసలుబాటు కలగనుంది. ఈ చాట్‌బాట్‌లో స్పీచ్ టు టెక్స్ట్(మాట్లాడితే పదాలుగా), టెక్స్ట్ టు స్పీచ్ ఆధునిక సదుపాయాలు ఉండనున్నాయి. దీనివల్ల భక్తులు వాయిస్ కమాండ్ల ద్వారా సమాచారాన్ని పొంద గలరు. ఈ అత్యాధునిక చాట్‌బాట్‌కు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను ఐటి దిగ్గజం టిసిఎస్ అభివృద్ధి చేస్తోంది. టిటిడి పాలనలో పారదర్శకత పెంపొందించడంతోబాటు ఎస్వీబిసి ప్రసారాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోనున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనానికి నిరీక్షణ లేకుండా సకాలంలో వీలైనంత త్వరగా భక్తులకు దేవుని వీక్షణభాగ్యం కలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తు చేస్తున్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజ గోపాల్ నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి కృత్రిమమేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహకారం టిసిఎస్‌తో ఒప్పందం కుదుర్చుకుని అమలుచేయనున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సిఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే. దర్శన విధివిధానాలు, వస్త్రధా రణ, స్థానికంగా అనుసరించాల్సిన నియమాల గురించి ఏఐ సాయంతో యాత్రికులు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.



## నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి - అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలి - రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు**

నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులను హెచ్చరించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరుకు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు నగరంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్, ఇందిరా గాంధీ నగర్‌లోని రేషన్ షాపు, దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి 1/2 కేజీ చక్కెర ప్యాకెట్లలో గ్రాముల్లో చక్కెర తక్కువగా ఉండడాన్ని గుర్తించారు. హమాలీలతో జీతాల విషయమై మాట్లాడారు. చక్కెర తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

ఇందిరా గాంధీ నగర్‌లోని రేషన్ షాప్‌ను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్‌లో సాంకేతిక లోపాలను గుర్తించారు. కార్డుదారులందరికి ప్రభుత్వ నిబంధనల మేరకు బియ్యం, చక్కెర అందించా లని సూచించారు. దర్గామిట్ట లోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తనిఖీ చేశారు. గడువు ముగిసిన సాల్ట్ ప్యాకెట్లను గుర్తించి హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. మరుగుదొడ్లకు తలుపులు లేవని, శుభ్రంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఫుడ్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. కోడిగుడ్ల బరువు కూడా తక్కువగా ఉందని ఆయన గుర్తించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అశ్రద్ధగా ఉన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రుచిగా, శుచిగా పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్స్‌కు సరఫరా అయ్యే వస్తువులను ముందుగా సరిచూసుకోవాలని, నిర్దిష్ట ప్రమాణాల మేరకు తూకం, వస్తువు గడువు తేదీ పరిశీలించుకోవాలని సూచించారు. రేషన్ షాపుల్లో గుర్తించిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పౌర సరఫరాల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. తొలుత ఆర్అండ్‌బి అతిథి గృహంలో అధికారులతో ఫుడ్ కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఫుడ్ కమిషన్ సభ్యులు వెంట డీఎస్ఓ లీలారాణి, డిఎం అర్జున్ రావు, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, ఐ సిడిఎస్ పిడి హేనాసుజన్, సమన్వయ అధికారి సైమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ని క్రీములా..



బర్న్‌వుట్...
ఉద్యోగినులకు ఈ పదం పరిచయమే! క్లుప్తంగా ఒత్తిడికి చిత్తవ్వడం. దీన్నుంచి బయటపడటానికే 'సెల్ఫ్ కేర్' మీద దృష్టిపెడుతున్నాం. కానీ అదీ భారంగా మారితే? దానికీ ఓ పేరుంది. అదే బ్యూటీ బర్న్‌వుట్! సీటీఎం... అంటే క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజింగ్ మహా అయితే అదనంగా సన్‌స్క్రీన్ రాసేవాళ్లం. ఇంతటితో చర్మ సంరక్షణ ప్రక్రియ పూర్తయ్యేది. **మరి ఇప్పుడు?** రెండు భిన్న క్లెన్సర్లు యవ్వనంగా కనిపించాలంటే ఒక సీరం, సమాన ఛాయకు మరొకటి... ఇలా చెబుతూ పోతే జాబితా చాంతాడవుతోంది. అంటే ఒక స్కిన్కేర్ రొటీన్కి 810 ఉత్పత్తులను వాడాల్సి వస్తోందట. నిజానికి మనకోసం మనం తీసుకునే జాగ్రత్త మనలో ఆనందాన్ని నింపాలి. ఇదే పెద్ద ఓ పనిలా అనిపిస్తోంటే ఇక ఆనందం ఎక్కడి నుంచి వస్తుంది? అలాగని రాయకపోతే చర్మం పాడవుతుందేమో! వృద్ధాప్యం పలకరిస్తుందేమో అని భయం... దీంతో ఇది భారంలా తోస్తోందట. పొరపాటున ఏదైనా మిస్ చేస్తే గిల్టీ ఫీలింగ్. వెరసి బ్యూటీ బర్న్‌వుట్కి దారితీస్తోంది. ఇది కేవలం స్కిన్కేర్కే వర్తించదు. ఇష్టమున్నా లేకపోయినా రోజూ మేకప్ వేయాల్సి రావడం, పర్ఫెక్ట్గా కనిపించడానికి తరచూ టచప్ చేస్తుండటం వంటివీ ఒత్తిడిని పెంచేస్తున్నాయట. దీనికోసం పెట్టే ఖర్చు అలసిపోయేలా చేసేదే. మరి దీన్నుంచి బయటపడాలంటే... ఎక్కువ ఉత్పత్తులు రాయాలన్న భ్రమలోంచి బయటకు రండి. సోషల్మీడియా బ్యూటీ ట్రెండ్లను అసలే అనుసరించొద్దు. బేసిక్ సీటీఎం స్కిన్ కేర్ని పాటించండి. ముఖ్యంగా వీటికీ ఓ బడ్జెట్ పెట్టుకుని, అది దాటకుండా చూసుకోండి. అప్పుడు అందం రక్షణ భారమవదు... సరేనా? ◻

# జామపండుతో వ్యాధులు నివారణ



విటమిన్ 'సి' అనేక వ్యాధులను నివారిస్తుందన్న విషయం తెలిసిందే. ఆశ్చర్యకర మైన విషయం... చాలామంది అనుకునేదానికి భిన్నంగా నారింజ వంటి పండ్లతో తాజా జామపండులో ఉండే విటమిన్‌మోరాదులు ఇంకా ఎక్కువ. అందుకే జామ అనేక వ్యాధులను సమర్థంగా నివారిస్తుంది. టొమాటోలో ఉన్నట్లుగానే జామపండులోనూ లైకోపిన్ మోరాదు లు చాలా ఎక్కువ అనేది యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ మాట. ఈ 'లైకోపిన్' **అనే పోషకం...** ప్రోస్టేట్ క్యాన్సర్ల పాటు చాలా రకాల క్యాన్సర్లను నివారిస్తుంది. ఉదాహరణకు ఉపోఫెరియల్ క్యాన్సర్, పెద్దపేడు కేన్సర్లను జామపండు సమర్థంగా నివారిస్తుంది. పచ్చికాయ కంటే కాస్తంత ముగ్గిన జామపండులో పీచు (ఫైబర్) మోతాదు చాలా ఎక్కువ. దాంతో అది మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొద్దున్న సాఫీగా మల విసర్జన జరగడం నుంచి కానిటరీ హ్యాబిట్‌లో చాలా రకాల జబ్బులు నివారితమవుతున్నాయని తెలుస్తుంది. అంతేకాదు జామలో పొటాషియం కూడా ఎక్కువ కావడం వల్ల అది హైబీపీ నివారణకూ తోడ్పడుతుంది. దాదాపు 100 గ్రాముల జామపండులో 300 మి.గ్రా. మేరకు కండర నిర్మాణ సామర్థం ఉండటం వల్ల కండరాలు పెరుగుతూ ఎదిగే వయసు పిల్లలకు ఎంతో మేలు చేస్తుంది. ఇలా ఏ రకంగా చూసినా జామపండు అరోగ్యాన్ని నిధి, ఎన్నో వ్యాధుల నావారణకు పనిచేసే పెన్నిది. ◻

# వినాయకుడికి విద్యలు నేర్పాడు !

పరశుతో దుష్ట సంహారం చేసేవాడు. అందుకే ఆయన పరశు రాముడయ్యాడు. శివకేశవుల శక్తి సంపత్తులు కలసి అవతరించిన రూపమే పరశురాముడు. భృగు వంశంలో పుట్టడం వల్ల భార్గవ రాముడు అని కూడా పేరు. రేణుకా జమదగ్నుల పుత్రుడాయన. పరశు నుడు ప్రసాదించిన పరమశివుడే ఒకసారి ఆయనను పిలిచి 'దేవతలకు, రాక్షసులకు యుద్ధం జరుగుతోంది. నువ్వెళ్లి దేవతలకు సాయం చెయ్యి అన్నాడు. స్వామీ! నీవిచ్చిన గండ్రగొడ్డలి తప్ప మరే ఆయుధం లేదు. నేనెలా యుద్ధం చేయగలను?' అన్నాడు పరశురాముడు. బదులుగా శంకరుడు నేను నిన్ను ఆవహించి.. నీలో ఉండి యుద్ధం చేస్తాను అని వివరించాడు. అలా శివుడి అంశ పరశు రాముడిలోకి ప్రవేశించింది. కనుకనే పరశు రాముడిది ఆవేశావతారం అని చెబుతారు. శ్రీమహావిష్ణువు దశావతారాల్లో పరశురామ అవతారం ఆరోది. రామాయణంలో పరశురాముడు తొలిసారి సీతాస్వయంవరంలో కనిపిస్తాడు. శివ ధనుస్సు విరచినందుకు పరశురాముడు కోపించి, శ్రీరాముడిపై యుద్ధానికి సిద్ధపడ్డాడు. తుదకు తన మరో అవతారమే ఆ రామచంద్రుడని తెలుసుకొని మహేంద్రగిరిపై తపస్సుకు వెళ్లిపోయాడు. పురాణాల ప్రకారం పరశురాముడు విఘ్నేశ్వరుడికి, కుమారస్వామికి పలు విద్యలు నేర్పాడు. తండ్రి జమదగ్ని మహర్షిని అవమానించినందుకు కార్తవీర్యుడి అంతుచూశాడు పరశురాముడు. పితృ వాక్యపరిపాలనలో రాముణ్ణి తలపిస్తాడు. సాక్షాత్తూ శ్రీకృష్ణభగవానుడు ధర్మరాజుకు పరశురాముడి సాహసాల్ని గుర్తుచేశాడు. గంగాదేవి అభ్యర్థన మేరకు భార్గవ రాముడు భీష్మునికి అస్త్రవిద్యలు బోధించాడు. కర్ణుడు కూడా శిష్యునిగా చేరాడు. ◻

# మహిళల్ని వ్యాపారవేత్తల్ని చేయాలి..



**వ్యాపారం చేయాలన్నది ఎంతోమంది మహిళల కల. కానీ దాన్నెలా ప్రారంభించాలి? ఎలా మార్కెటింగ్ చేసుకోవాలి? వ్యాపారాభివృద్ధి కోసం ఏమేం చేయాలి? అన్న సందేహాలతోనే చాలామంది ఆగిపోతుంటారు. మహిళలను వ్యాపారంలో ప్రోత్సహించడమే లక్ష్యంగా ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించిన రచన రంగరాజన్ తన ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ప్రస్తుతం తన ఆన్‌లైన్ ద్వారా, ఆన్‌లైన్ వేదికలుగా వివిధ సంస్థలు నిర్వహిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు నగరాల దాకా... ఇప్పటివరకు వేలాది మంది మహిళలకు ఆసక్తి ఉన్న వ్యాపారాల్లో ప్రోత్సహించిన రచన స్ఫూర్తి తెలుసుకుందాం..**

రచనది ముంబయి. బ్యాకింగ్ రంగంలో స్థిరపడాలని చిన్న వయసులోనే నిర్ణయించుకున్న ఆమె.. చండీగఢ్లోని ఓ కాలేజీలో బీకామ్‌చదివింది. ఆపై హైదరాబాద్‌లోని 'ICFAI స్కూల్ ఆఫ్ ఫైనాన్షియల్ స్టడీస్'లో పీజీ చేసింది. ఎంఎస్ ఫైనాన్స్‌లో బంగారు పతకం కూడా అందుకుంది.

**అలా వచ్చింది ఆలోచ! ...** చదువు పూర్తయ్యాక ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా కెరీర్ ప్రారంభించింది. ఈ ఆశావహులు, ఈ క్విటీ వ్యాపార సంస్థలు, పెట్టుబడిదారులతో కలిసి పనిచేసింది. దాదాపు పదేళ్ల పాటు ఈ కెరీర్‌లో కొనసాగిన ఆమె.. మహిళా వ్యాపారవేత్తలు ఈ రంగంలో ఎదుర్కొన్న పలు సమస్యలను దగ్గర్నుంచి గమనించారు. నా పదేళ్ల బ్యాంకింగ్ కెరీర్‌లో నేను ఎన్నో బోర్డ్‌రూమ్ సమావేశాలకు హాజరయ్యా.. ఎన్నో డీల్స్‌లో పాలుపంచుకున్నా. అయితే వ్యాపారాభివృద్ధి కోసం ఆయా సంస్థలకు రుణాల రూపంలో డబ్బు అందించడమే కాదు.. వాటిని సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాన్ని అభివృద్ధి పరిచారు. తీసుకోవడం, సకాలంలో రుణాలను తిరిగి చెల్లించడం కీలకమని తెలుసుకున్నా. ఈ కొన్ని ప్రతికూల అంశాలున్నప్పటికీ మైక్రోఫైనాన్స్ రంగం నన్ను ప్రభావితం చేసింది. ఎందుకంటే ఈ రంగంలో మహిళా రుణగ్రహీతలే ఎక్కువ. డబ్బు నిర్వహణ కాదు.. బాధతాయుతంగా వాడుకోవడం, తిరిగి చెల్లించడం, కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం చిరు వ్యాపారాన్ని అభివృద్ధి చేయడంలోనూ వారు సిద్ధహస్తులు. మరి తమ దిగువ స్థాయి మహిళలకే సూక్ష్మ రుణాలతోఓ వ్యాపారాలను నిర్మించుకొనే, అభివృద్ధి చేసుకొనే సామర్థనయం ఉంటే పెద్ద వ్యాపార లక్ష్యాలతో సంస్థలను ఏర్పాటు చేస్తున్న మహిళల ఆలోచనలు ఇంకెంత ఉన్నతంగా ఉండాలి? అన్న ప్రశ్న నా మనసులో మొదలైంది. ఇదే గ్రామీణ ప్రాంతాలు, నగరాలు అన్న తేడా ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్ని ప్రోత్సహించాలన్న ఆసక్తిని నాలో రేకెత్తించింది. అంటోంది రచన.

**ఆ గ్యాప్ పూడ్చాలని.. !** నిజానికి మహిళా వ్యాపారవేత్తల్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఎన్నో ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ పథకాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. కానీ అవి అందరికీ చేరువవుతున్నాయా? వాటి వల్ల మహిళలందరూ ప్రయోజనం పొందుతున్నారా? అంటే.. లేదనే చెప్పాలి. ఈ గ్యాప్‌ని పూడ్చి మహిళా వ్యాపారవేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని నిర్ణయించుకుంది రచన. మహిళల్ని వ్యాపార రంగంలో ప్రోత్సహించాలన్న ముఖ్యోద్దేశంతో 2019లో బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేశా. మహిళలు తమ వ్యాపారాల్ని అభివృద్ధి చేసుకోవడానికి ఎన్నో అవకాశాలున్నాయి. కానీ అవన్నీ వారు అందిపుచ్చుకోలేకపోతున్నారు. కారణం.. వాటిపై అవగాహన లేకపోవడమే! ఉదాహరణకు.. వ్యాపార ఆలోచన తమ వద్ద ఉన్నా అందుకు కావాల్సి రుణాలు ఎక్కడ పొందాలి? వాటి కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? తమ ఉత్పత్తుల్ని ఎలా మార్కెటింగ్ చేసుకోవాలి? వంటివి చాలామందికి తెలియట్లేదు. ముఖ్యంగా నగరాలతో పోల్చితే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు ఈ విషయాల్లో వెనకబడ్డారని చెప్పచ్చు. అందుకే ఈ పరిస్థితిని మార్చాలనే 2020లో '46 ఎక్స్ఎక్స్' పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించా..' అని చెబుతోంది మాజీ బ్యాంకర్. వ్యాపారం, మార్కెటింగ్, నెట్‌వర్కింగ్. ఇలా మహిళా వ్యాపారవేత్తలకు అన్ని అంశాల్లో అవగాహన కల్పిస్తూ వారిని ప్రోత్సహించడమే ఈ ఎన్జీవో ముఖ్యోద్దేశం. ఇందులో భాగంగానే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికలుగా వివిధ కార్యక్రమాలు నిర్వహింస్తోంది రచన. ◻

# మొక్కల సంరక్షణ ఇలా !



గృహిణులే కాదు ప్రస్తుతం అమ్మాయిలూ మొక్కల పెంపకంపై ఆసక్తి చూపిస్తున్నారు. బాల్కనీ, టెర్రేస్, మిద్దె తోటలు అంటూ ఎక్కడ చిన్న స్థలం కనిపించినా మొక్కల్ని పెంచేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆసక్తి సరే వాటి సంరక్షణ మాటేంటి? కాలాన్నిబట్టి మొక్కల సంరక్షణలోనూ మార్పులు చేయాలి. అసలే రాబోయేది చలికాలం దానికి "అనుగుణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే.. ఎండిపోయిన కొమ్మల్ని, పండిన ఆకుల్ని ఏరిపారేయాలి. మొక్కల మొదళ్లలో ఉండే మట్టిని వదులు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల వేర్లకు గాలి తగిలి బాగా పెరుగుతాయి. పూర్తిగా మట్టిని సారవంతం చేసుకుంటూ ఉండాలి. దీనికోసం వర్మి కంపోస్ట్, కోకోపీట్ కలిపి కుండీలో మొక్క మొదళ్లను గుల్ల చేసి వేయాలి. దీనితో పోషకాలు బాగా అందుతాయి మొక్కలు త్వరగా పెరుగుతాయి. చలికాలంలో విత్తనాలు సరిగ్గా మొలకెత్తవు. మొక్కలు వేస్తే త్వరగా పెరగవు. అందుకే నేరుగా మట్టిలో కాకుండా సీడ్ బాక్స్‌ల్లో వేసి కాస్త వెచ్చగా ఉండే ప్రదేశంలో ఉంచాలి. మొలకెత్తిన తర్వాత వాటిని కుండీలు లేదా మట్టిలో నాటుకుంటే సరి. అన్ని మొక్కలకీ ఒకే రకమైన నేల అనువుగా ఉండక పోవచ్చు. కొన్ని కుండీల్లో పెరిగితే నేలలో పెరుగుతాయి. మొక్కల్ని బట్టి మట్టినీ, పెంచే స్థలన్నీ ఎంచుకోవాలి. అప్పుడే మొక్కలు ఆరోగ్యంగానూ త్వరగా పెరుగుతాయి. ◻

# చాయ్ చటుక్కున తాగేస్తున్నారా?



ఓ టీ కొడితే కానీ రోజు మొదలవ్వదు మనకు. కానీ మనలో కొందరు సరదాగా కాకుండా అదేదో ఉద్యమంలా తాగేస్తుంటారు. అసలు ఎవరు, ఎంత మోతాదులో తీసుకోవచ్చో తెలుసా!

✦ టీ తాగడం వల్ల కలిగే హాయి మానసికంగా మాత్రమే. శారీరకంగా మేలు చేస్తున్నట్లు ఆధారాలు లేవు.
✦ పగలంతా ఎక్కువసార్లు టీ తాగేస్తే రాత్రిళ్లు నిద్రపట్టక అటూఇటూ దొర్లడం తప్పదు.
✦ ఆహారం తీసుకున్న వెంటనే టీ తాగకూడదు. కనీసం గంట గ్యాప్ ఉండాలి.
✦ గర్భిణులు అసలుతాగకపోవడం మంచిది.
✦ పిసిఓడి, పిసిఓఎస్ సమస్యలు ఉన్నవారు అసలే తాగకూడదు.
✦. గ్రీన్ టీ, హెర్బల్ టీలు మంచివి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. శరీరానికి రోగ నిరోధకశక్తిని ఇస్తాయి.
✦ ఉదయాన్నే ఖాళీ కడుపుతో టీ తాగేస్తుంటాం. కానీ ఇది జీర్ణవ్యవస్థను బలహీనం చేస్తుందని సైంటిస్టులు చెబుతున్నారు. ఏదో ఒకటి పొట్టలో వేశాకే టీ తాగడం బెస్ట్. మొత్తంగా రోజుకు రెండు గ్లాసులు మించి తాగకూడదు. ◻

# 'సంతాన ప్రాప్తిరస్తు' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది:

**- విక్రాంత్**



మా స్వస్థలం విజయవాడ. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం ఉండేది. పెద్దవాళ్లు ఎవరైనా సినిమాకు వెళ్తుంటే వాళ్లతో పాటు వెళ్లేవాడిని. చదువుకుని సాఫ్ట్ వేర్ కెరీర్ లోకి వచ్చాను. యూఎస్ వెళ్లి జాబ్ చేశా. అమెరికాలో ఇక్కడి కంటే ఎక్కువ సినిమాలు చూసేవాడిని. కోవిడ్ టైమ్ లో ఇక ఇలాగే వెయిట్ చేస్తుంటే లైఫ్ చూస్తుండగానే గడిచిపోతుంది ఆ తర్వాత ఒకరోజు శ్రీధర్ గారిని కలిసే అవకాశం వచ్చింది. ఆ తర్వాత ఆయన సంతాన ప్రాప్తిరస్తు స్క్రిప్ట్ పంపించారు. స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండే హీరో కథ ఇది. మన తెలుగు ఆడియెన్స్‌కు నచ్చుతుందా అనే సందేహం ఉండేది. దర్శకుడు సంజీవ్ గారు 2017 నుంచి సిద్ధం చేసుకున్న స్టోరీ ఇది. ఎక్కడా ఒక్క సీన్ కూడా కదల్చనంత పక్కాగా స్క్రిప్ట్ చేశారు. ఈ మూవీలో చైతన్య అనే సాఫ్ట్ వేర్ ఎంప్లాయ్ రోల్ చేశాను. మంచి మూవీస్ చేసి పేరు తెచ్చుకున్న చాందినీ మా చిత్రానికి ఆకర్షణగా నిలుస్తుంది. చాందినీ, నేను కొన్ని సీన్స్ వర్క్ షాప్ చేసి సెట్ మీదకు వెళ్లాం. నా క్యారెక్టర్ తర్వాత చాందినీ, వెన్నెల కిషోర్ క్యారెక్టర్స్ సినిమాలో కీలకంగా ఉంటాయి. మా మూవీ షూటింగ్ త్వరగా పూర్తయినా, పోస్ట్ ప్రొడక్షన్ కు టైమ్ పట్టింది. సునీల్ కశ్యప్ గారు ఇతర ప్రాజెక్ట్స్ లో బిజీగా ఉండటం వల్ల బీజీఎం అజయ్ అరసాడ చేశారు. ఆయన చాలా మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. దాంతో పాటు తెలుసా నీ కోసమే సాంగ్ కూడా కంపోజ్ చేశారు. మా సినిమాలో పాటలు మంచి ఆదరణ పొందుతున్నాయి. మా సినిమాకు ఓటీటీ రిలీజ్ కోసం మంచి ఆఫర్స్ వచ్చాయి. సినిమా బాగుండటంతోనే ఓటీటీలు తీసుకు నేందుకు ముందుకొచ్చాయి. సినిమాలో సాంగ్స్, ఫన్ అన్నీ ఆర్గానిక్ గా కుదిరాయి. ఏదీ కావాలని తీసుకొచ్చి ఇరికించినట్లు ఉండదు. సెన్సార్ నుంచి కూడా మాకు ప్రశంసలు వచ్చాయి. యుఎ సర్టిఫికేషన్ ఇచ్చారు. ఈ సినిమా తర్వాత శ్రీధర్ గారి బ్యానర్ లోనే దర్శకుడు సంజీవ్ రెడ్డితో సర్పంచ్ అనే మూవీ చేయబోతున్నా. గ్రామీణ నేపథ్యంగా సాగే చిత్రమిది.

## తెర

# 'ది గర్ల్ ఫ్రెండ్' చూస్తూ కన్నీళ్లు ఆపుకోలేకపోయా

**- విజయ్ దేవరకొండ..**



నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటించిన "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించారుమ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ విహారి మాట్లాడుతూ రాహుల్ రవీంద్రన్ లాంటి దర్శకులు తెలుగు ఇండస్ట్రీలో ఉండటం మన అదృష్టంగా భావిస్తున్నా. ఆయన దర్శకత్వం వహించిన చి.ల.సౌ సినిమాకు సంగీతాన్ని అందించాను. కాస్ట్యూమ్ డిజైనర్ శ్రావ్య వర్మ మాట్లాడుతూ డైరెక్టర్ రాహుల్ గారు మహిళల గురించి ఎంత బాగా ఆలోచిస్తారో తెలుసు కాబట్టి ఈ సినిమా చూస్తున్నప్పుడు ఆయన ఆలోచనలే రిఫ్లెక్ట్ అయ్యాయని అనిపించింది. అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి సినిమాను ఇప్పుడున్న ప్రపంచానికి చూపించాల్సిన అవసరం ఉంది. సినిమా చేసినందుకు రశ్మికకు ఒక స్పెషల్ గుర్తింపు దక్కింది అన్నారు.హీరో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా చూసిన వాళ్లు నన్ను ఐ హేట్ యూ అంటున్నారు. ప్రొడ్యూసర్ విద్య కొప్పినీడి మాట్లాడుతూ "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నిర్మిస్తున్న టైమ్ లోమేమొక పవర్ ఫుల్ మూవీ చేస్తున్నామని తెలుసు. ఇందాక మా టీమ్ మెంబర్స్ చెప్పినట్లు రాహుల్ ను చూసిన మాకు ఆయన ఇలాంటి మూవీ చేయడంలో ఆశ్చర్యం లేదనిపించింది. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'నా ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసి చూశాను. "ది గర్ల్ ఫ్రెండ్" టీమ్ అందరికీ నా కంగ్రాట్స్ చెబుతున్నా. అన్నారు.డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ ఫ్యామిలీ మెంబర్స్ గర్వపడుతున్నారు. అన్నారు.హీరోయిన్ రశ్మిక మందన్న మాట్లాడుతూ "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా సక్సెస్ విషయంలో ముందుగా మీడియా మిత్రులకు థ్యాంక్స్ చెప్పాలి. ఈ సినిమా ప్రివ్యూ వేసినప్పటి నుంచి మంచి ప్రచారం కల్పించారు. తమ బాధ్యతగా భావించి ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లారు.హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ఈ రోజు చూశాను. సినిమా చూస్తున్నంత సేపు భావోద్వేగా నికి గురయ్యా. కొన్నిసార్లు కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. ఈ మూవీ రిలీజ్ అయ్యాక వస్తున్న రెస్పాన్స్ నాకు రశ్మిక, రాహుల్ పంపిస్తుండేవారు. సొసైటీలో ఇలాంటి ప్రాబ్లమ్స్ వుమెన్ ఎదుర్కోవడం బాధ పడాల్సిన విషయం. రిలేషన్ షిప్స్ అంటే ఒకనొకరు గౌరవించుకోవాలి,

# ఎన్టీఆర్ లాంచ్ చేసిన 'మోగ్లీ 2025'



ఎన్టీఆర్ లాంచ్ చేసిన 'మోగ్లీ 2025' బబుల్గమ్ తో సక్సెస్ ఫుల్ డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. హాయిగా సంతోషంగా జీవితాన్ని గడపాలనుకునే యువకుడు మోగ్లీ. ఓ అందమైన అమ్మాయిని ప్రేమించిన తర్వాత అతని ప్రపంచం ఒక మలుపు తిరుగుతుంది. దర్శకుడు సందీప్‌రాజ్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. రామ-సీత లాగా హీరో-హీరోయిన్లను, రావణుడిలా విలన్‌ను చూపుతూ ఆధునిక రామాయణలా ప్రజెంట్ చేశారు. రోషన్ కనకాలఅద్భుతంగా కనిపించాడు. తన పాత్ర కోసం ఆయన ప్రత్యేకంగా ట్రైనింగ్ తీసుకుని, కొత్త లుక్‌తో, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. సినిమాటోగ్రాఫర్ రామ మారుతి ఎం అద్భుతమైన విజువల్స్ అందించారు. స్ట్రాంగ్ కాన్సెప్ట్, అద్భుతమైన విజువల్స్‌తో వచ్చిన 'మోగ్లీ 2025' టీజర్ సినిమా పై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.

# తెలుగులో 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్'



వరల్డ్ వైడ్ గా సిల్వర్ స్క్రీన్ పై సెన్సేషనల్ క్రియేట్ చేసి, 2024 ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయిన 'ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్' (The Face of the Faceless) మూవీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఒకప్పటి హీరో రాజా మాట్లాడుతూ.. ఒకప్పుడు నటుడుగా ఈ ఫిలిమ్ ఛాంబర్ కు వచ్చాను. ఇప్పుడు ఒక పాస్టర్‌గా వచ్చాను. క్షమాపణ అనేది అందరి వల్ల అయ్యేది కాదు. క్షమాపణ అనేది గొప్పది అని అన్నారు. దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ సీఈఓ డాక్టర్ ఐ. లూర్దు రాజ్ మాట్లాడుతూ.. క్షమాపణ అనేది గొప్పది. ఒకరిని క్షమిస్తేనే శాంతి ఉంటుంది. తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ..గొంతుక లేని వారికి గొంతుక అందించే సినిమా ఇది. మన సమాజంలో ప్రేమ గురించి, శాంతి గురించి క్షమాపణ విలువను ఈ సినిమా తెలుపుతుంది. అని అన్నారు. బిషప్ విల్సన్ మాట్లాడుతూ.. 'ప్రేమించడానికి ధైర్యం కావాలి. క్షమించడానికి ధైర్యం కావాలి. డైరెక్టర్ వంశీకృష్ణ మాట్లాడతూ.. "హరి హారన్, చిత్ర వంటి దిగ్గజులు ఈ సినిమాలో పాడారు. ఇలాంటి మానవత్వం కలిగిన ప్రపంచ స్థాయి సినిమాలను ప్రతీ ఒక్కరూ సపోర్ట్ చేద్దాం. నటుడు జక్కుల కృష్ణ మోహన్ మాట్లాడుతూ... "ఈ సినిమాలో గుస్ బమ్స్ వచ్చే సీన్లు ఉన్నాయి. ప్రతీ ఒక్కరిని కదిలిస్తుంది. నవంబర్ 21న తెలుగు వెర్షన్ ను కూడా భారీ స్థాయిలో హిట్ చేద్దాం" అని అన్నారు

# కాంబో క్రేజీ మూవీ "చెన్నై లవ్ స్టోరీ"



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, "కలర్ ఫోటో", "బేబి" మేకర్స్ కాంబో క్రేజీ మూవీ "చెన్నై లవ్ స్టోరీ" నుంచి హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ బర్త్ డే పోస్టర్ రిలీజ్ సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "చెన్నై లవ్ స్టోరీ". ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు విశెస్ తెలియజేస్తూ "చెన్నై లవ్ స్టోరీ" సినిమా నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో బ్యూటిఫుల్ లవ్ పెయిర్‌గా కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ ఆకట్టుకుంటున్నారు.

# గోపి గాళ్ళ గోవా ప్రీ రిలీజ్



తెలుగు ప్రేక్షకులు డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలు చూడటానికి ఇష్టపడుతుంటారు. అలానే ఒరిజినాలిటీకి దగ్గరగా ఉన్న సినిమాలకి ఎప్పుడూ బ్రహ్మారథం పడుతుంటారు. అలా వచ్చిన ఎన్నో సినిమాలను ప్రేక్షకులు ఆదరించారు. ఇక తెలుగులో ఇండిపెండెంట్ ఫిలిం మేకర్స్ రోహిత్ మరియు క్యాంప్ శశి గురించి ప్రత్యేకించి పరిచయాలు చేయాల్సిన అవసరం లేదు.ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.పుష్ప ఫేమ్ జగదీష్ (కేశవ) మాట్లాడుతూ...జగదీష్ కు మంచి గుర్తింపు తీసుకొచ్చింది తను నటించిన నిరుద్యోగ నటులు వెబ్ సిరీస్. దానికి రోహిత్ మరియు శశి దర్శకత్వం వహించారు. ఆ తర్వాత పుష్ప సినిమా విపరీతమైన గుర్తింపు సాధించింది. మ్యూజిక్ డైరెక్టర్ రవి నిడిమర్తి. ప్రొడ్యూసర్ మరియు నటుడు సాయికుమార్, రాజు శివరాత్రి, అజిత్ మోహన్, సాయి కుమార్, పవన్ రమేష్ ఈ ఈవెంట్లో మాట్లాడుతూ సినిమా చాలా బాగా వచ్చింది. మా సినిమాను ఎంకరేజ్ చేయాలి అని ఆడియన్స్‌ను కోరారు. 'గోపి గాళ్ల గోవా ట్రిప్' సినిమాను రాస్తా ఫిల్మ్స్, ఔరాఉలిస్ ఆర్ట్స్, అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్, అవంతి సినిమా సంయుక్తంగా నిర్మించారు.

## కుమామోటో మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు లక్ష్య




**న్యూఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ 2025లో లక్ష్య సేన్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రత్యర్థిని చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన జాసన్ టెహ్‌ను వరుస గేమ్‌లలో ఓడించాడు. పాన్‌లోని కుమామోటో నగరంలో గురువారం జరిగిన కుమామోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. అతను సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాస్న్ టెహ్‌ను కేవలం 39 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-11 తేడాతో ఓడించి, బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో వరుసగా రెండో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఆట మధ్యలో విరామం రాకముందే స్కోర్లు 10-10తో సమంగా ఉండటంతో మ్యాచ్ చాలా దగ్గరగా ప్రారంభమైంది, కానీ తర్వాత లక్ష్య తదుపరి 14 పాయింట్లలో 11 పాయింట్లను గెలుచుకుని ఆటను తన ఖాతాలో వేసుకున్నాడు. రెండవ గేమ్‌లో భారత షట్లర్ ప్రారంభం నుండే తన దూకుడు ఆటతో ర్యాలీలపై ఆధిపత్యం చెలాయించడం ప్రారంభించాడు. మరియు హాఫ్ టైం ముగిసే సమయానికి 11-4తో భారీ ఆధిక్యాన్ని సాధించాడు. ఈ నెల 14న జరిగే చివరి 8వ రౌండ్‌లో అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూతో తలపడతాడు.




## న్యూజిలాండ్‌దే టి20 సిరీస్

### వెస్టిండీస్ 3-1 తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** ఐదు టి20 సిరీస్‌లో వెస్టిండీస్ పై న్యూజిలాండ్ పై చేయి సాధించింది. డునెడిన్ వేదికగా చివరి ఐదో టి20 మ్యాచ్ గురువారం జరిగింది. ఇందులో 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీతో 1-3 తేడాతో న్యూజిలాండ్ సిరీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 18.4 ఓవర్లలో 140 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అద్భుతంగా రాణించిన న్యూజిలాండ్ దుమ్ము లేపింది. కేవలం 15.4 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే నష్టపోయి 141 పరుగులకు ఆలౌట్ అయింది. జేకబ్ డఫీ 4 వికెట్లు తీసి విండీస్‌ను దెబ్బకొట్టాడు. మరో పేసర్ జిమ్మి నీషమ్ 2, జేమిసన్, బ్రేస్‌వెల్, సోధి, సాంట్నర్ తలో వికెట్ తీశారు. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివర్లో రొమారియో షెపర్డ్ (36) బ్యాట్ ఝుళిపించలేకపోయి ఉంటే విండీస్ ఈ మాత్రం స్కోర్ కూడా చేయలేకపోయేది. వీరితో పాటు జేసన్ హోల్డర్ (20), రోవ్‌మన్ పావెల్ (11), షాయ్ హోప్ (11) మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఆడుతూపాడుతూ విజయతీరాలకు చేరింది. ఓపెనర్లు టిమ్ రాబిన్సన్ (45), డెవాన్ కాన్వే (47 నాటౌట్) రాణించడంతో 15.4 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. కివిస్ గెలుపులో రచిన్ రవీంద్ర (2), చాప్‌మన్ 21 నాటౌట్) కూడా తలో చేయి వేశారు. షెపర్డ్, స్ప్రింగర్‌కు తలో వికెట్ దక్కింది. ఈ సిరీస్‌లో విండిత్ తొలి మ్యాచ్‌లో గెలవగా, న్యూజిలాండ్ 2, 3, 5 టీ20లు గెలిచింది. వర్షం కారణంగా నాలుగో టీ20 రద్దయింది.

ఆట






# దక్షిణాఫ్రికాతో నేడే కీలక సమరం

### అమీ తుమీకి సిద్ధం.. రూట్ మార్చిన టీమిండియా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. కోల్‌కతా వేదికగా ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు సన్నద్ధమవుతున్నాయి. ఈ సిరీస్‌లో గెలిచిన జట్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగవనున్నాయి. అయితే తొలి మ్యాచ్‌కు ర్యాంక్ టర్నర్ వద్దని టీమిండియా మేనేజ్‌మెంట్ కోరినట్లు తెలుస్తోంది. గతేడాది సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్‌అయ్యింది. భారత టెస్ట్‌క్రికెట్ చరిత్రలోనే సొంత గడ్డపై క్లీన్‌స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈమూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా ర్యాంక్ టర్నర్ పిచ్‌లపై ఆడలేకమూల్యం చెల్లించుకుంది. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌చేరే అవకాశాలను దెబ్బతిన్నాయి. గతంలో స్పిన్‌తోనే టీమిండియా విజయాలు సాధించేది. కానీ గత రెండేళ్లుగా భారతబ్యాటర్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోలేకపోతున్నారు. న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయం నేపథ్యంలో టీమిండియా రూటు మార్చింది. పేస్‌తో పాటు కాస్త స్పిన్, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్లపై ఆడాలనుకుంటుంది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్‌కుసమతూకమైన పిచ్‌ను సిద్ధంచేశారు. సాధారణంగా ఈడెన్ గార్డెన్స్‌లో ఆరంభంలో పిచ్ పేసర్లకు సహకరిస్తోంది. ఆ తర్వాత బ్యాటర్లకు అనుకూలంగా మారుతుంది. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ స్పిన్నర్లు ప్రభావం చూపిస్తారు. స్పిన్‌పిచ్‌లు సిద్ధం చేసినా తమకే అడ్వాంటేజ్‌గా మారుతుందని సౌతాఫ్రికా భావిస్తోంది. ఇటీవలే పాకిస్థాన్ పర్యటనలో ఆజట్టు 1-1తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను సమం చేసుకుంది. ఆ జట్టు స్పిన్ విభాగం బలంగా ఉంది. ఈ క్రమంలోనే సమతూకమైన పిచ్‌లను సిద్ధం చేసింది. ఇక భారత్ జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయిసుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాశ్ దీప్ ఉండే ఛాన్స్ ఉంది.

## చైనా ఓపెన్‌లో.. అనహత్ ఓటమి




**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ స్క్వాష్, పిఎస్ఎ గోల్డ్ ఈవెంట్‌లో మహిళల జాతీయ ఛాంపియన్ భారత్ యువ క్రీడాకారిణి అనాహత్ సింగ్ ఓటమిపాలైంది. ఈజిప్టు ఎనిమిదో సీడ్, ప్రపంచ 15వ ర్యాంకర్ సనా ఇబ్రహీం చేతిలో 11-5, 6-11, 4-11, 7-11 తేడాతో పరాజయం చెంది. సిడ్నీలో గురువారం జరిగిన బోండి ఓపెన్ పిఎస్ఎ ఛాలెంజర్ ఈవెంట్‌లో, టాప్ సీడ్ రతికా సుతంథిర సీలన్ మొదటి రౌండ్‌లో ఆరాధన కస్తూరిరాజును 11-8, 11-3, 11-5తో, క్వార్టర్ ఫైనల్స్‌లో అనంతనా ప్రసెర్ట్రాటనకుల్ (థాయిలాండ్)ను 11-7, 11-3, 11-3తో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు జరిగిన ఈవెంట్‌లో అనాహత్ విజయంతో శుభారంభం చేయగా, స్వదేశీయులైన వేలవన్ సెంథిల్‌కుమార్, అభయ్ సింగ్ పురుషుల ప్రారంభ రౌండ్‌లో ఓడిపోయారు. ప్రపంచ ర్యాంక్‌లో 38వ స్థానంలో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, పిఎస్ఎ గోల్డ్ ఈవెంట్ రౌండ్ ఆఫ్32లో ఈజిప్ట్‌కు చెందిన మెన్నా హామీద్‌ను 11-6, 11-8, 11-3 తేడాతో ఓడించింది. అభయ్ ఫ్రెంచ్ ప్రపంచ 17వ ర్యాంక్ బాప్టిస్ట్ మసోట్టి చేతిలో 11-8, 11-7, 11-4 తేడాతో ఓడిపోగా, సెంథిల్‌కుమార్ ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ఈజిప్షియన్ మొహమ్మద్ అబౌల్‌ఘర్ చేతిలో 8-11, 12-14, 6-11 తేడాతో ఓడిపోయాడు. అంతకుముందు, అనహత్ కెనడియన్ ఓపెన్‌లో బాగా రాణించి, ఈ ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.

### ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో

## ఛాంపియన్‌గా సురేఖ

### మూడు టైటిళ్లతో తొలి ఆర్చర్‌గా రికార్డు

### దీపి-అభిషేక్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణం






**న్యూఢిల్లీ:** భారత్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే దీపిశిఖ-అభిషేక్ వర్మ ద్వయం మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణంతో కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఇక జ్యోతి ఈ ఈవెంట్‌లో మూడు వ్యక్తిగత టైటిళ్లను గెలుచుకున్న మొదటి ఆర్చర్‌గా ఆమె నిలిచింది. ఇప్పటికే 2015, 2021లో రెండుసార్లు టైటిళ్లను దక్కించుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో గురువారం జరిగిన భారత మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఫైనల్లో జ్యోతి ప్రితికా ప్రదీప్‌ను 147-145 తేడాతో ఓడించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది 2015 మరియు 2021లో విజయాల తర్వాత ఆసియా ఛాంపియన్‌షిప్‌లో జ్యోతికి ఇది మూడవ వ్యక్తిగత స్వర్ణం. అంతకుముందు ఆమె చైనీస్ తైపీకి చెందిన సియు చెన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.నఇక ఉదయం సెషన్‌లో, భారత కాంపౌండ్ ఆర్చర్లు కూడా తమ మహిళల, మిక్స్‌డ్ టీమ్ టైటిళ్లను నిలబెట్టుకున్నారు. దీపిశిఖ, ప్రితికా ప్రదీప్, జ్యోతి త్రయం మహిళల జట్టు బంగారు పతకంతో రోజును ప్రారంభించి, దక్షిణ కొరియాను 236-234 తేడాతో ఓడించి తమ 2023 కిరీటాన్ని నిలుపుకుంది. ఆ తర్వాత దీపిశిఖ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. దీపి అభిషేక్ వర్మతో కలిసి బంగ్లాదేశ్‌పై 153-150 తేడాతో విజయం సాధించి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణాన్ని సాధించింది. అయితే పురుషుల జట్టు ఫైనల్‌లో కజకిస్తాన్ చేతిలో 229-230 తేడాతో ఓడిపోయి, ఒక్క పాయింట్ తేడాతో స్వర్ణ పతకం సాధించకపోవడంతో భారతదేశం హ్యాట్రిక్ పూర్తి చేయలేకపోయింది.

# ఒక్కరోజులోనే రూ.2290 పెరిగిన బంగారం!





## కిలో వెండి రూ.1.73 లక్షలు!

**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికాలో షట్‌డౌన్‌కు తెరపడటం, ఫండ్‌రేట్లు తగ్గుతున్న క్రమంలో డాలరుతో రూపాయి క్షీణత వంటివి బంగారం రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. గురువారం బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల 24 కేరట్ల బంగారం 1,27,800కు చేరింది. 2290 రూపాయలు పెరిగినట్లు కనిపిస్తోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం 2100 పెరిగి 1,17,150కి చేరుకుంటే 18 క్యారెట్ల బంగారం 1720 రూపాయలు పెరిగి 95,850కి చేరింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లలో అయితే ఔన్స్ బంగారం ధరలు 4200 నుంచి 4210కి చేరింది. రానున్న కాలంలో 4800కి సైతం పెరిగే అవకాశం ఉందని బులియన్ ట్రేడర్లు చెపుతున్నారు. బంగారం తరహాలోనే వెండి ధరలు కూడా రికార్డుస్థాయికి చేరాయి. గురువారం వెండిధరలు కిలో ఒక్కొంటికి పదివేలు పెరిగి 1.72 లక్షలకు చేరుకుంది. పదిగ్రాముల వెండిధరలు వెయ్యిరూపాయలు పెరిగి 17,200కి చేరింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.73 లక్షలుగా కొనసాగింది. ఇప్పటికే బంగారం ఔన్స్ ఒక్కొంటికి 4150 డాలర్లుక్రాస్ అయిందని, అలాగే వెండి కూడా ఔన్స్ ఒక్కొంటికి 52 డాలర్లను క్రాస్‌చేసినట్లు నిపుణులు చెపుతున్నారు. గడచిన మూడురోజులుగా వెండి మార్కెట్‌లో ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దక్షిణాదిమార్కెట్‌లోనే 1.73 లక్షలకు చేరింది.

# డాలర్ వర్సెస్ రూపాయి 88.68

**న్యూఢిల్లీ,నవంబరు 13:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరు పైసలు క్షీణించి రూ.88.68గా నిలిచాయి. ఫండ్ మార్కెట్లనుంచి ఎక్కువ విత్‌డ్రాచేసుకోవడం వల్ల క్షీణత మరింతపెరిగిందని నిపుణుల అంచనా. అలాగే స్థానిక దిగుమతిదారులు, చమురు కంపెనీలు, ఎగుమతి దారులకు ఎక్కువ డాలర్లు అవసరం పడటం చెల్లింపులు డాలర్లలోనే చేయడంతో అమెరికా కరెన్సీ శక్తివంతం అయింది. విదేశీ ట్రేడర్లు అంచనాలప్రకారం ముడిచమురుధరలు తగ్గడంతో దిగుమతులు పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయాల్సి వచ్చిందని చెపుతున్నారు. అలాగే భారత్ అమెరికాలమధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు కూడా రూపాయి క్షీణతపై ప్రభావం చూపిస్తున్నాయి. ఇంటర్‌బ్యాంకు విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజి కౌంటర్లలో రూపాయి డాలరుకు 88.66గా నడిచింది. ఇంట్రాడేలో 88.63వరకూ వెళ్లి ఒకదశలో 88.73 రూపాయలకు పడిపోయింది. చివరకు ట్రేడింగ్ ముగిసేనాటికి 88.68 రూపాయలుగా కనిపించింది. ముందు రోజు రూపాయి 12 పౌసలు క్షీణించి 88.62గా కొనసాగినసంగతి తెలిసిందే. రానున్న కాలంలో రూపాయి 88.40 నుంచి 89వరకూ కొనసాగవచ్చని షేర్‌ఖాన్ మిరాయ్ అసెట్ పరిశోధకులు అనూజ్‌చైదరి తెలిపారు. ఇక బ్రెంట్ ముడిచమురు కూడా 0.29శాతం క్షీణించి 99.20 రూపాయలుగా ఉంది. 43 రోజుల షట్‌డౌన్‌కు తెరపడటంతో కొంతమేర ముడిచమురుధరలు పెరిగాయి. అదే ఫ్యూచర్‌ట్రేడింగ్‌లో బ్యారెల్‌కు 62.58 డాలర్లుగా నమోదయింది.




## ఎంట్రీ లెవెల్‌ప్లాన్‌ను నిలిపివేసిన ఎయిర్‌టెల్!

**ముంబయి, నవంబరు 13:** దేశీయంగా రెండో అతిపెద్ద టెల్కో ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ టారిఫ్ ప్లాన్లలో మార్పులు చేసింది. సంస్థ రూ.189ప్లాను పూర్తిగా నిలిపివేసి షాక్ ఇచ్చింది. ఈప్లాన్ స్థానంలో రూ.199 విలువైన కొత్త ప్లాన్‌ని ఎంట్రీ లెవల్ ఆఫర్‌గా ప్రకటించింది. ఈ ప్యాక్‌లో వినియోగదారులకు అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యంతో పాటు ఎస్ఎంఎస్ బెనిఫిట్స్ కూడా లభిస్తాయి. మునుపటి రూ.189 ప్లాన్ 21 రోజుల వ్యాలిడిటీతో అందించేంది. అందులో వన్ జీబీ మొబైల్‌డేటా, 300 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ కాల్స్ సౌకర్యం ఉండేది. ఇక కొత్త రూ.199 ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది.ఈ ప్లాన్ ప్రధానంగా తక్కువగా ఇంటర్‌నెట్ ఉపయోగించే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించింది.

ఇందులో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత కాలింగ్ సౌకర్యం, మొత్తం 2 జీబీ మొబైల్ డేటా అందివ్వనున్నది. డేటా లిమిట్ పూర్తయిన తర్వాత ప్రతీ ఎంబీకి రూ.0.5 చొప్పున అదనంగా ఛార్జ్‌వర్తిస్తుంది. ఆతర్వాత అందుబాటులో ఉన్న ప్లాన్ ధర రూ.219. ఇటీవలి కాలంలో టెలికాం రంగంలో ధరల పెరుగుదల నేపథ్యంలో ఎయిర్‌టెల్ ఈ మార్పులను తీసుకువచ్చింది.

# లాభాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్లు!

### మెటల్, రియాల్టీ, ఫార్మాల షేర్ల ర్యాలీ



**ముంబయి, నవంబరు 13:** దేశీయ ఈక్విటీ సూచీలు గురువారం సానుకూల ధోరణుల్లోనే ముగిసాయి. వరుసగా నాలుగో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతానికి దిగిరావడం ట్రేడర్లకు కలిసొచ్చింది. అమెరికా భారత్‌ల మధ్య ట్రేడ్‌డీల్ కొలిక్కి వచ్చేస్తోందన్న వార్తలు ఇందుకు దోహదం చేసాయి. అలాగే బీహార్‌పై ఎన్డీయే ఎగ్జిట్‌పోల్స్ కూడా కొంతమార్కెట్లకు ఊతం ఇచ్చాయి. నిఫ్టీ 25,850 మార్కువద్ద సెటిల్ అయింది. మెటల్ రియాల్టీ,ఫార్మా షేర్లు మద్దతిస్తే పిఎస్‌యు బ్యాంకు, మీడియా, ఐటిరంగాలషేర్లు క్షీణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 12.16పాయింట్లుపెరిగి 84,478.67 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50సూచీ 3.35 పాయింట్లు పెరిగి 25,870.15 పాయింట్లవద్ద స్థిరపడినట్లు గణాంకాలు చెపుతున్నాయి. నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1.51 శాతం,నిఫ్టీ 1.151 శాతం చొప్పున పెరిగామి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.34 శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.30శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1844 కంపెనీల షేర్లు లాభాల్లో ర్యాలీతీస్తే 2382 షేర్లు క్షీణించాయి. 154 కంపెనీల షేర్లుస్థిరంగాఉన్నాయి. నిఫ్టీలో మెటల్‌సూచీ లాభపడింది. హిందూస్థాన్ జింక్ 2.8శాతం, హిందాల్కో 2.26శాం, వేదాంత 1.77శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 1.61 శాతం, వెల్‌స్పన్ కార్ప్ 1,.6శాతం, జిందాల్ స్టీల్ 0.79శాతం, నేషనల్ అల్యూమినియం కంపెనీ 0.67శాతం సెయిల్ 0.56శాతం, జెఎస్‌డబ్ల్యూస్టీల్ 0.3శాతం, ఎన్ఎండిసి 0.3శాతం చొప్పున పెరిగాయి. ఇక పోగా ల్లాయిడ్స్ మెటల్స్ అండ్ ఎనర్జీ 3.37శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.7శాతం, టాటా స్టీల్ 0.97శాతం దిగువన ముగిసాయి. యూరోపియన్ స్టాక్స్ లాభాల్లోనే ముగిసాయి. ఆసియా మార్కెట్లు కూడా ప్రభుత్వ షట్‌డౌన్ ముగియడంతో భారీ లాభాలతో కదలాడాయి. వాల్‌స్ట్రీట్‌లో డౌజోన్స్ పారిశ్రామిక సగటు రికార్డుస్థాయికి చేరింది. ఎస్అండ్‌పి 500 కూడా నిలకడగా ముగిస్తే నాస్‌డాక్ కాంపోజిట్ 0.26శాతం క్షీణించింది.

## ఎగుమతిదారుల కోసం 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజి!

**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికా సుంకాల భారం పడుతున్న ఎగుమతి దారులను ఆదుకునేందుకుగాను భారత్ 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజిని కేటాయించింది. ప్రస్తుతం నడుస్తున్న వాణిజ్య ఆంక్షలు, ఒప్పందం కొలిక్కి రాకపోవడం వంటి వాటితో అమెరికా ఎగుమతులపై ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఎలాంటి సెక్యూరిటీ లేని రుణాలను 2.3 బిలియన్ డాలర్లవరకూ కేటాయించాల నినిర్ణయించింది. అదనంగా మరో మూడు బిలియన్ డాలర్లు ఆరేళ్ల పాటు ఎగుమతిదారులకు అందిస్తుంది. వారికి ఆర్థికసాయం, ఎగుమతులు క్రమబద్దీకరించడం, లాజిస్టిక్ నెట్‌వర్క్ పటిష్ఠం చేయడానికి ఈ నిధులు ఉపయోగించుకుంటాయి.

భారత్ ఎగుమతులు లక్షకోట్ల డాలర్ల లక్ష్యానికి అనుగుణంగానే ఎగుమ తులను మరింతగా ప్రోత్సహించేందుకు ఈచర్యలు చేపట్టింది. సుంకాలు విధించిన తర్వాత భారత్‌నుంచి అమెరికాకు ఎగుమ తులు 12శాతం తగ్గిపోయాయి. టెక్స్ టైల్స్, తోళ్ళు,పాదరక్షలు, జెమ్స్ జ్యూయె లరీ వంటివి మరింతగా ఒత్తిడికి లోనయ్యాయి. ఈ దశాబ్దం చివరినాటికి లక్ష కోట్ల డాలర్ల ఎగుమతులుచేయాలన్న లక్ష్యం భారత్ వాణిజ్యశాఖపై ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.